# 6

# “పరిపక్వత దిశగా పరుగెత్తుము”

## (6:1-20)

### అంతకంతకు పరిపక్వము కావలెనని ఇయ్యబడిన హెచ్చరిక మరియు మందలింపు (5:11–6:20) (కొనసాగింపు)

పరిపక్వత దిశగా పరుగెత్తడమనేది క్రీస్తును గూర్చిన ఉపదేశం, లేదా సిద్ధాంతంలోగల ఒక ప్రధాన లక్ష్యమై యుండవలెను. పౌలు యొక్క ప్రాథమిక అందోళన ఇదే అయియుండింది. మరియు మన లక్ష్యము కూడ ఇదే అయియుండాలి (ఫిలిప్పీయులకు 3:12–14). మనము క్రీస్తునందు సంపూర్ణ పురుషుల మగుటకు వెంబడించినట్లయితే, మన జీవితంలో గల దేవుని చిత్తమును సాధించుటకు సమీపించుచున్న వారమవుదుము. హెబ్రీ పత్రిక రచయిత పరిపక్వత దిశగా ముందడుగు వేయుట గూర్చిన ఈ తలంపును హెబ్రీ పత్రిక 6వ అధ్యాయం ఆరంభంలో నొక్కివక్కాణిస్తున్నాడు.

### స్వధర్మ భ్రష్టత గూర్చిన హెచ్చరిక (6:1–8)

**6:1–3**

**[1]కాబట్టి నిర్జీవక్రియలను విడిచి, మారుమనస్సు పొందుటయు, [2]దేవునియందలి విశ్వాసమును బాప్తిస్మములను గూర్చిన బోధయు, హస్తనిక్షేపణమును, మృతుల పునరుత్థానమును, నిత్యమైనతీర్పును అను పునాది మరల వేయక, క్రీస్తునుగూర్చిన మూలోపదేశము మాని, సంపూర్ణులమగుటకు సాగిపోదము. [3]దేవుడు సెలవిచ్చినయెడల మనమాలాగు చేయుదము.**

**వచనము 1.** ఈ పేరాగ్రాఫ్ **కాబట్టి** అనే పదంతో మొదలవుతూ, దీనికి ముందు చెప్పబడిన విషయంతో దానిని జోడిస్తుంది. ఒకడు పరిపక్వత దిశగా పరిగెత్తాల్సిన విధానాన్ని రచయిత వివరించనై యుండెను. ఎదుగవలసిన అవసరత మరియు ఎదుగుదలతో గల స్వాభావికత్వమును చూపించిన మీదట, దానిని ఎలా సాధించాలో పాఠకులకు తెలియజెప్పాడు.

రచయిత **సాగిపోదము**, చేయుదము అనే మాటలు వాడుచున్నంత మాత్రాన, తాను ప్రస్తావించుచుండినవారిలో అనగా, బాల్యదశలోనున్న క్రైస్తవులలో ఒకనిగా ఆయన తనను తాను పరిగణించుకుంటున్నాడని అర్థమియ్యడం లేదు. ఈ ప్రయోగము, ఈ పత్రిక రచయిత పౌలు అయియుండడని స్వాధికారంతో చెప్పడానికి తరచుగా ఉదాహరించి పేర్కొనబడుచు 2:3–4లో ప్రయోగింపబడిన దాని వంటిదే. గ్రంథకర్త నిజముగా 6:1లోని “మనము సాగిపోదము, మనము చేయుదము” అని అర్థమిచ్చు “మనము”లో లేనందువలన, 2:3–4లోని “మనము”లో కూడ ఆయన లెక్కింపబడి యుండకపోవచ్చు. హెబ్రీ పత్రిక

రచయిత పౌలే అయియుండు సాధ్యతను ఈ వాక్యభాగము తొలగించడం లేదు.

**మూలోపదేశము** అంటే, *అది క్రీస్తును గూర్చిన ఉపదేశమా లేక క్రీస్తు చేత బోధింపబడిన ప్రాథమిక ఉపదేశములా?* KJVలో "క్రీస్తు సిద్ధాంతము గూర్చిన సూత్రములు" అని అర్థమిచ్చు మాటలు వ్రాయబడియున్నవి. అయితే "క్రీస్తు పలికిన మాట యొక్క ఆరంభము" అనేది గ్రీకు భాషలో నున్న పదజాలము యొక్క అక్షరార్థమై యున్నది. ప్రభువు చేత ప్రారంభంలో పలుకబడిన పదము, ఈ పదజాలము *క్రీస్తు చేత చేయబడిన ప్రాథమిక ఉపదేశములను* సూచిస్తుందని ప్రస్తావించు రక్షణకు సంబంధించినదై యున్నది (2:3–4). ఈ గ్రంథ పాఠములో ఇయ్యబడిన మౌలికమైన ఉపదేశముల జాబితాలో కేవలము *క్రీస్తును గూర్చిన ఉపదేశములను* మించినవి ఉన్నవి. పేర్కొనబడిన ఆరు అంశములు యూదు మతమునకు, లేక పాత నిబంధనకు సంబంధించిన ఉపదేశములని వాదింపబడుతుంది. ఏది ఏమైనా, ఆది కాలములు మొదలైనప్పటి నుంచి కూడ, ఇవి "విశేషంగా క్రైస్తవ సిద్ధాంతములై యుండినవని"[1] సంఘము అర్థంచేసుకున్నదనే వాస్తవమునుబట్టి ఈ అభిప్రాయము ప్రతివాదము చేత పడగొట్టబడింది.

మాటలు ప్రాథమికంగా క్రైస్తవ బోధల గూర్చినవై యున్నవి గనుక ప్రాచీన యూదు బోధల గూర్చినవి కావని చెప్పడం ఈ అభిప్రాయమును అభివ్యక్తము చేయుటకు ఒక విధానమై యుండగా, "వారు క్రీస్తు నొద్దకు నడిపింపబడినప్పుడు పాఠకులు పూర్వ యూదులైయుండి నేర్చుకున్న విషయాలను అవి సూచిస్తున్నాయి."[2] ధర్మశాస్త్రములోని ప్రతి విషయం క్రైస్తవ్య సందర్భములో ఒక నూతన ప్రాధాన్యాతను సంతరించుకున్నది.[3]

హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక ప్రకారం, పరిపక్వతకు మొదటి మెట్టు, నిరంతరము కొనసాగుచునుండు ఒక మెట్టై యున్నది: సాగిపోవుటకైన నిబద్ధత. సంపూర్ణత/పరిపక్వత (*teleiotēs*) అనే పదం, "నిండుగా ఎదిగిన" లేక "పరిపూర్ణమైన" అని కూడ అనువదింపబడింది. పరిపూర్ణము లేదా సంపూర్ణము గావించు విషయాన్ని అది వర్ణిస్తుంది. క్రైస్తవుడు వెనుదిరుగ వద్దు లేదా మానివేయ కూడదు; దేవుని గూర్చిన లోతైన సత్యముల ఆధ్యాత్మికతను మరియు విశ్వసనీయమైన గ్రహింపును వాడు వెంటాడుచునే యుండవలెను.

క్రీస్తును గూర్చిన లోతైన సత్యములను "సంపూర్ణులై" యున్నవారు గాక మరెవరైనను స్వీకరించలేరు మరియు అర్థం చేసుకొనలేరు గనుక, ఈ క్రైస్తవులు సంపూర్ణులగుటకు సాగిపోవుట వారికి అత్యవసరమై యుండింది. మూలపాఠములనే నేర్చుకొనవలసి యుండిన విషయంలో వారిని గద్దించిన మీదట (5:12), గ్రంథకర్త తన పాఠకులకు అవే విషయాలను మరొక పర్యాయం బోధించవలసినదని కోరబడి యుండవచ్చు. దానికి బదులుగా, క్రీస్తు యొక్క ప్రధాన యాజకత్వము గూర్చి విడమర్చి చెప్పుట ద్వారా ఆయన వారి గ్రహింపును సవిస్తరం గావించాడు.

"సంపూర్ణులమగువరకు సాగిపోదము" అనే పదజాలము, ఆత్మసంబంధమైన పరిపక్వత కొరకు ప్రయాసపడుట అనే అర్థమిస్తుంది. ఈ అనుసరణ పాపరహితమైన పరిపూర్ణతను సూచించుట లేదు. ఆదర్శప్రాయమైన మన లక్ష్యము కూడా ఇదే అయియుండవలెను (ఫిలిప్పీయులకు 3:12–15), కాని ఒకడు తన జీవితంలో పాపమును సంపూర్ణంగా జయించగలడా? ఈ ప్రశ్న, "ఒకడు ఎంత యెత్తు వరకు దూకగలడు?" అని అడుగుచున్నట్టుండవచ్చు. సంబంధిత రికార్డు సంవత్సరం ఎక్కువవుతున్నట్టు

అగుపిస్తుంది, కాని దానికొక పరిమితి ఉండవలెనను విషయం మనకు తెలిసిందే. ఇచ్చట *సంపూర్ణము* అని యోచింపబడుచున్నది, "ఆమె ఒక సంపూర్ణమైన శిశువై యున్నది!" అని చెప్పుట వంటిదై యున్నది. ఇలా చెప్పునప్పుడు, శిశువు వాని శరీరంలోని అవయవ భాగములన్నిటిని మరియు వాటి వాటి పని తీరులను పరిపూర్ణుడైన మరియు మామూలు బిడ్డవలె కలిగియున్నాడని మనము భావిస్తుంటాము.

అది ఎటువంటిదైనను ఒక భవంతి యొక్క బలమునకు **పునాది** అగత్యమై యున్నది, కాని ఒకడు తన సమయమంతటిని సంబంధిత పునాది వేయుటలోనే గడుపుట అంత వివేకయుక్తం కాదు. దేవుని వాక్యములో గల ఉన్నతమైన సూత్రములను కోల్పోవునంత ఎక్కువగా చర్చించడం ద్వారా కొందరు సువార్త ప్రాథమికాంశాలపై తమ దృష్టిని లగ్నం చేసారు (మత్తయి 23:23). సువార్త యొక్క ప్రాథమికాంశాలు క్రమ ప్రకారంగా బోధింపబడకూడదని చెప్పడానికి కాదిది. సత్యములో వారి పునాది బహు గట్టిగా వేయబడక పోయినట్లయితే కొట్టుకొనిపోయే అపాయమును ప్రతి నూతన తరములోని క్రైస్తవులు ఎదుర్కొనుచున్నారు.

ఒక వ్యతిరేకార్థక దిశలో కదలివెళ్తూ, తన పాఠకులు "మూలోపదేశమును" **మానివేయుచున్నారని** గ్రంథకర్త వారిపై నేరము మోపుతున్నాడు. "పునాది" మరియు "మూలోపదేశము" అనే పేర్లు ఒకటే అయియుండవలెను, కాని అవి ఏమైయున్నవి? అవి జంటలుగా నమోదు చేయబడిన ఆరు విషయాలై ఉన్నాయని ఈ గ్రంథ పాఠంలో నివేదింపబడింది. మొదటి "రెండు జంటలు తొలి అనుభవములై యున్నవి, తరువాతి రెండు సాంకేతిక వ్యక్తీకరణములై యున్నవి, ఇక చివరి రెండు, భవిష్యత్తులో సంభవింపనైయున్న సంఘటనలై యున్నవి."[4]

ఈ జాబితా సజీవ క్రైస్తవ సాక్ష్యము గూర్చిన రెండు ప్రాథమికాంశాలతో మొదలవుతుంది: **క్రియలను విడిచిపెట్టి మారుమనస్సు నొందుట** మరియు **దేవుని యందలి విశ్వాసము.**[5]

మనము క్రైస్తవ నడకను పాపము లేనిదానిగా చేసికొనవలెనని తీర్మానము చేసికొనిన మొదట్లోనే మారుమనస్సు (*metanoia*; "మనస్సులో ఒక మార్పు") నొందవలెను. కాబట్టి, క్రైస్తవ జీవితానికి మారుమనస్సే పునాదియై, మొదటి పొరయైయున్నది. దేవుని రాజ్యము యొక్క రాకడకు సిద్ధపాటుగా ఇది యూదు నేపథ్యంగలవారికి బోధింపబడిన తొలి అంశాల్లో ఒకటై యుండింది (మార్కు 1:4, 14, 15; అపొస్తలుల కార్యములు 2:38; 3:19; 5:31).

జరిగిన దానికి "విచారించుట" (*metamelomai*). ఇదే విధమైన పదమై యున్నది. ఇస్కరియోతు యూదా విషయంలో, మత్తయి 27:3లో ప్రయోగింపబడిన పదం, "పశ్చాత్తాపపడి" (KJV) అనేది ఇదే. NASB లోని మాటలు "తీవ్ర పరితాపమునొందెను" అని అర్థమిచ్చుచున్నవి, ఇదొక ఎక్కువ ఖచ్చితమైన అనువాదమై యున్నది. పౌలు ఈ రెండు పదములను 2 కొరింథీయులకు 7:7-10లో ప్రయోగించాడు, సంబంధిత విశేషత ఇటీవలి అనువాదములలో ఇచ్చట సులభంగా చూడనగును. యథార్థమైన మారుమనస్సులో, మనము మార్పునొందనట్లయితే నిత్యము శిక్షవిధింపబడినవారమగుదుమనే ఎరుకతోపాటు, మనము చేసిన పాపము దేవుని మనస్సును గాయపర్చినదనే వాస్తవము గూర్చి శోకించుట కనబడుతుంది (లూకా 13:3; అపొస్తలుల కార్యములు 17:30, 31). మారుమనస్సును

గూర్చిన మరి ఎక్కువ సంపూర్ణముగా నున్న వర్ణన ఇలా వుంటుంది: ఒకని మనస్సు మరియు వైఖరి మారుటయే, వాడు పాపమును పరిత్యజించి ఆయన మనస్సును నొప్పించినందుకు దుఃఖిస్తూ దేవుని వైపు తిరిగిన జీవితం జీవించాలని తీర్మానించుకొనడమే మారుమనస్సై యున్నది. ఒకడు తన పాపమును విడిచిపెట్టి ప్రభువు మాత్రమే వాని రక్షకుడై యుండుటకు సాధ్యమగువాడై యున్నాడంటూ ఆయన మీద ఆధారపడుట ద్వారా నూతన జీవిత మార్గములోనికి ప్రవేశించుట మారుమనస్సులో కలిసియున్నది. ఇదే విషయాన్ని Gareth L. Reese ఇంకొంచెం ఎక్కువ సామాన్యమైన మాటల్లో ఇలా నిర్వచిస్తున్నాడు, "మారుమనస్సనేది మనస్సులోను మరియు చర్యలోను కలుగు మార్పైయున్నది."[6]

పాపులైనవారు "మారుమనస్సు నొంది తిరుగవలెనని" (లేక "తిరుగవలెనని"; NIV) అపొస్తలుల కార్యములు 3:19లో చెప్పబడుతుంది. దీనిని అపొస్తలుల కార్యములు 2:38తో పోల్చినప్పుడు, తిరుగుట యనే చర్య మారుమనస్సు నొందిన తరువాత చేపట్టబడుతుంది. ఇది ఇలా వుండగా, మారుమనస్సు అనేది మనస్సులో కలిగిన మార్పై యుండాలి లేదా ఒకని చిత్తములో కలుగు మార్పై యుండాలి; ఇటువంటి మార్పును అనుసరిస్తూ, ఒకడు వాని పాపముల నుంచి తిరుగును. అలాగైతే, ఈ "తిరుగుట," బాప్తిస్మము పొందుటకు సమానాంతరమైనదైయున్నది.

"నిర్జీవ క్రియలు" అనే మాటలు 9:14లోను మరియు ఇచ్చట మాత్రమే అగుపిస్తాయి.[7] "నిర్జీవము" అనే పదము మామూలుగా విశ్వాసమునకు (యాకోబు 2:17), శరీరమునకు (రోమీయులకు 8:10), మరియు ఒకని ఆత్మసంబంధమైన స్థితికి (రోమీయులకు 6:11; ఎఫెసీయులకు 2:1, 5; కొలొస్సయులకు 2:13–15) అన్వయింపబడుతుంది. "నిర్జీవ క్రియలలో" కొనసాగుట మరణమునకు దారితీస్తుంది (రోమీయులకు 6:21–23).

నిర్జీవము, "మన మనస్సాక్షులను గతంలో చేసిన పాపములన్నిటితో పాటు, మరణమునకు దారితీయు చర్యల నుంచి నిర్మలము చేసుకొనుటను సూచిస్తుందని" Simon J. Kistemaker నమ్మాడు.[8] "నిర్జీవ క్రియలను" ధర్మశాస్త్రము కోరికల మేరకు చేయబడిన చర్యలకు మాత్రమే పరిమితము చేయుట, ఆంపూర్వకమైనదై యున్నట్టు అగుపిస్తుంది. సత్క్రియలు మాత్రమే రణను సమకూర్చకపోగా, పాపిష్ఠి పనులు ఆత్మసంబంధమైన మరణమునకు దారితీయును. పాపియైనవారు క్రీస్తునంగీకరించినప్పుడు వాడు ఇటువంటి పనుల నుంచి మళ్ళుకొనవలెను.

"దేవుని యందలి విశ్వాసము" ఈ జాబితాలోని రెండవ విషయమై యున్నది. ఈ విశ్వాసము దేవునిపై అనగా, పాత నిబంధనలో కనుగొనబడు క్రీస్తుకు సంబంధించిన సత్యములను బయలుపర్చినవానిపై కేంద్రీకరింపబడినదై యున్నది. యూదులకు చేయబడిన బోధల్లో మారుమనస్సు మరియు విశ్వాసము ప్రాణాధారమైనంతటి భాగములై యుండినవి, కాని మారుమనస్సు సర్వసాధారణంగా మొదట పేర్కొనబడింది (మార్కు 1:14, 15; అపొస్తలుల కార్యములు 20:20–21). హెబ్రీయులు అదివరకే దేవునియందు విశ్వసించి యుండిరి, కాని వారు ఆయన యెడల మారుమనస్సు నొంది ఆ మీదట యేసునందు నమ్మకముంచాల్సిన అవసరముండింది. విశ్వాసము, నమ్మకము మరియు విధేయతను ఉద్ఘాటించుచున్న విస్ఫోటకమైన శక్తియై యున్నదని ఈ పత్రిక నివేదిస్తుంది. కార్యశీలకమైన

ఈ విశ్వాసము యొక్క లక్షణము 11వ అధ్యాయం, మరియు 4:2; 6:11–12; 10:22, 38, 39; 12:2; 13:7లో కూడ వెల్లడింపబడి యున్నది.

**వచనము 2.** జాబితాలోని తరువాతి రెండు విషయాలు ప్రతీకాత్మకమైన వ్యక్తీకరణములై యున్నవి: **బాప్తిస్మములు మరియు హస్తనిక్షేపణములు.**

క్రీస్తు బోధలలో నుంచి నేర్చుకొనవలసిన తొలి విషయాల్లో బాప్తిస్మము కూడ ఉండింది. ఏది ఏమైనా, ఇచ్చట ప్రయోగింపబడిన బహువచనమును (బాప్తిస్మములు) సూచిస్తున్న పదము (*baptismos* అనే మూలాధారమైన పదము నుంచి ఉత్పన్నమైనది), క్రొత్త నిబంధనలో చెప్పబడుతున్న "బాప్తిస్మము" (*baptisma*). సందర్భంలో సామాన్యంగా వాడబడు పదము కాదు. ఈ పదము యూదుల ఆచార ప్రకారమైన స్నానములను, లేక యూదు అన్యమతావలంబికుల బాప్తిస్మమును సహితము సూచిస్తుందని అనేక మంది యూదులు నమ్ముటకు ఈ వాస్తవము హేతువగుచున్నది.[9] *Baptismos* సూచిస్తున్న రూపములు క్రొత్త నిబంధనలో నాలుగు పర్యాయములు వాడబడినవి (మార్కు 7:4, 5; హెబ్రీయులకు 6:2; 9:10). మార్కు సువార్తలోని రెండు వచనములు దీనిని సామాన్యముగా పాత నిబంధన స్నానములకు (ప్రక్షాళనములకు) అన్వయించుచున్నవి. అవి "పవిత్ర స్నానములై" లేక ఆచార సంబంధమైన స్నానములై యున్నవని F. F. Bruce భావిస్తున్నాడు (RSV అనువాదమును చూడుము).[10] సగటు యూదు కుటుంబము ఒక *miqva'ot*, అనగా, ఆచార కర్మకాండల సందర్భములో కడుగుకొనుటకు ప్రయోజనపడు ఒక కొలను కలిగియుండిందనే విషయాన్ని పురావస్తూ శాస్త్రము బయటపెట్టింది. నీళ్ళు పై నుంచి క్రిందపడి కొలను లోనికి ప్రవహిస్తూ ఆ మీదట బయటకు ప్రవహించుచుండును, తద్వారా ప్రక్షాళనము నిమిత్తము "ప్రవహించుచుండు" నిర్మలమైన నీళ్లను సమకూర్చినది. ఒక వేళ ఒక అన్యజనుని అంటుకొనినా లేక తాకినా లేదా ఇతరత్రా మలినపడినా, బయటికి వెళ్ళి ఇంటికి తిరిగి వచ్చిన పరిసయ్యుడు అందులో "స్నానము" చేయును.

దీనికి అదనంగా, "బాప్తిస్మములు" (కడుగుకొనుటను మినహాయించి) యోహాను రాకడకు మునుపు యూదులకు ఆజ్ఞాపింపబడిన అంశాలై యున్నవని మనలను ఒప్పించగల నిదర్శనము లేదు. బాప్తిస్మములు సర్వసామాన్యమై యుండినట్లయితే, యోహాను "బాప్తిస్మమిచ్చు" లేక "నీటిలో ముంచువాడు" అని యోహాను ఎందుకు పిలువబడును? ఇతరులను, ప్రత్యేకించి యూదులను, నీటిలో ముంచుటను యోహానే మొదట ప్రారంభించాడని ఆయనకు గుర్తింపునిస్తున్న విషయం తెలియజెప్తుతుంది. యోహాను ఆజ్ఞాపించినటువంటి బాప్తిస్మము, యూదులకు క్రొత్త విషయమై యుండింది. అన్యమతావలంబికుల విషయంలో ఆచరింపబడుచుండిన బాప్తిస్మములో, క్రీస్తు నంగీకరించిన అన్యజనుడు తనను తాను నీట ముంచుకొనుచుండెను; యోహాను లేదా యేసు ఇచ్చిన బాప్తిస్మముల సందర్భములో ఇది నిజం కాదు.

మహా ఆదేశమునకు సంబంధించిన బాప్తిస్మము, ఒకడు పాపము పట్ల చచ్చిపోవు ప్రక్రియ (మత్తయి 28:19; మార్కు 16:16), యేసు చనిపోవుట, పాతిపెట్టబడుట, మరియు పునఃరుత్థానుడగుటను చిత్రీకరించుచున్నది (రోమీయులకు 6:3–5). "బాప్తిస్మములు" అని బహువచనంలో నున్న పదములో యోహాను బాప్తిస్మము, యూదు అన్యమతావలంబికుల బాప్తిస్మము, మరియు పాత నిబంధన ప్రకారమైన ప్రక్షాళనములు చేరియున్నట్లయితే,

ఇది "క్రైస్తవ సిద్ధాంతము" లేక "క్రీస్తును గూర్చిన బోధ" అని ఎలా ఎంచబడుతుంది (వచనము 1)? ఇటువంటి ప్రక్షాళనములు కేవలము క్రైస్తవ్య బోధల కొరకు సిద్ధపరచడానికి ప్రయోజనపడు పనులై యుండినవి. అలాగైతే, ఆచార క్రతులై యుండిన యూదు ప్రక్షాళనములన్నియును "క్రైస్తవ సిద్ధాంతమై" యుండినవని ఒకడు దీని ఆధారంగా చెప్పవచ్చు, కాని విషయం అదైయుండజాలదు.

మరొక ప్రక్క, యోహాను ఇచ్చిన బాప్తిస్మము సందర్భములో జోసీఫస్ ఇదే పదమును, *baptismos*, ఉపయోగించాడు.[11] ఆయన దీనిని బాప్తిస్మమను పేరుతో పిలువడంలో ఇదొక పొరపాటై యుండవచ్చు, కాని యోహాను ఇచ్చిన బాప్తిస్మము ఒక సాధారణ యూదు ప్రక్షాళనము కాదనే విషయం మాత్రం ఆయనకు కచ్చితంగా తెలిసియుండింది. *Baptismos* అనే పదమును ఉపయోగించుటలో జోసీఫస్ సరైనవాడైనట్లయితే, యూదు ప్రక్షాళనములు మరియు బాప్తిస్మమునకు మధ్య ఆరోపింపబడుతున్న ఆధిక్యత ఎల్లప్పుడు ప్రబలి యుండలేదని మనము అభిప్రాయపడవలసి యుంటుంది. *Baptismos* వలె చర్యను మాత్రమే కలిగియుండుటకు బదులుగా *baptisma* అనేది "ఫలితంతో కూడిన చర్య"గల "యూదు-క్రైస్తవ పదమై" యున్నదనే అభిప్రాయాన్ని Kistemaker సూచించాడు.[12] *Baptismos* అనే పదం యూదు ప్రక్షాళనములను మాత్రమే సూచించినట్లయితే (హెబ్రీయులకు 9:10; మార్కు 7:4, 5), హెబ్రీయులకు 6:2లోని అర్థమును పరిమితం చేయవలసి వస్తుంది. "*Baptismos* అనే పదం సర్వసాధారణంగా క్రైస్తవ బాప్తిస్మమును సూచింపకపోయినప్పటికిని, ఇతరమైన స్నానములు మాత్రమేగాక బాప్తిస్మము కూడ దృష్టిలో ఉన్నందువలన ఇచ్చట అది సముచితమైన పదమై యున్నది."[13] ప్రాథమిక క్రైస్తవ బోధలకు సంబంధించిన విషయాల్లో బాప్తిస్మము కూడ కలుపబడి యున్నదనే వాస్తవము ఇట్టి చర్య యొక్క ప్రాముఖ్యతను బయలుపర్చుచున్నది (1 పేతురు 3:21 చూడుము).

"బాప్తిస్మము ఒక్కటే" అని పౌలు ఎఫెసీయులకు 4:5లో చెప్పుచున్నప్పటికిని, బాప్తిస్మముల బహూత్వము క్రొత్త నిబంధనలో చూడనగును.[14] ఒకే ఒక్క బాప్తిస్మము అమలుచేయబడుచున్నదనియు, ఎఫెసీయులకు తన పత్రికను వ్రాయుచుండిన సమయంలో విశ్వాసులందరి ఐక్యతకు అది ఆవశ్యకమై యున్నదనియు పౌలు భావించియుండవచ్చు. అందరు తమ విధేయతను ప్రదర్శింపవలెనని మహా ఆదేశంలో ఆజ్ఞాపింపబడిన బాప్తిస్మము ఇదే. క్రైస్తవ యుగములో కేవలము ఒకే ఒక్క బాప్తిస్మమున్నదనే పౌలు ధ్రువీకరణము (అపొస్తలుల కార్యములు 19:1-6లో విదితంగా ఉన్నట్టు) యోహాను ఇచ్చిన బాప్తిస్మము స్థానంలో క్రీస్తు ఇచ్చిన బాప్తిస్మము చోటుచేసుకున్నదనే ధ్వనింపునిచ్చుచున్నది. ఇతర బాప్తిస్మములు, దేవుని కటాక్షములో, క్రీస్తు బోధల కొరకైన సిద్ధపాటై యుండవచ్చు. సువార్త బోధింపబడినప్పుడు, ఇవన్నియు విడిచిపెట్టబడవలసినవై యుండినవి.

"హస్తనిక్షేపణము," జాబితాలోని తరువాతి అంశమై యున్నది. పాత నిబంధనలో సర్వసామాన్యమైన ఈ అభ్యాసం, ప్రత్యేక అధికారములేని ఒకరి చేత (అపొస్తలుల కార్యములు 13:3). లేదా యేసుక్రీస్తు లేక ఒక అపొస్తలుని వలె, దైవికముగా అధికారమియ్యబడిన వాని చేత ఒక ఆశీర్వాదము ఇవ్వబడినప్పుడు, క్రొత్త నిబంధన యుగంలో కొనసాగినది. ఒక వ్యక్తి కొరకు, ఒక బల్యర్పణ గావింపబడినప్పుడు, మరియు ఒకరు ఒక అధికారములో లేదా ఒక కార్యభారము నిమిత్తము నియామకము చేయబడినప్పుడు

చేయబడిన ప్రార్థన తదనంతరము ఈ పని చేయబడినది. ప్రేరేపింపబడిన అపొస్తలుల చేత, అట్టి మాధ్యమము ద్వారా ఆత్మసంబంధమైన వరములను అబ్బజేయగలిగినవారి చేత, హస్తనిక్షేపణము అభ్యసింపబడినప్పుడు, అది వారి అధికారమునకు స్పష్టమైన మానసిక ప్రత్యక్షీకరణ దృశ్యాన్ని కలిపియుండవచ్చు (అపొస్తలుల కార్యములు 6:6; 8:14–17; 19:1–6; రోమీయులకు 1:11). యేసు చిన్న పిల్లలను ఆశీర్వదించుట కొరకు వారిపైనను, రోగులను స్వస్థపర్చుటకు వారిపైనను తన హస్తముల నుంచాడు (మత్తయి 19:13; మార్కు 5:23). అపొస్తలులు రోగులను స్వస్థపరచినప్పుడు (అపొస్తలుల కార్యములు 28:8), ఏర్పరచుకొనబడిన వారిని పదవుల్లో నియమించినప్పుడు (అపొస్తలుల కార్యములు 6:6; 1 తిమోతి 5:22), అద్భుతకార్యములు చేయుటకు పరిశుద్ధాత్మ శక్తిని అబ్బజేయుచుండినప్పుడు వారు కూడ ఇదే పని చేసారు. అపొస్తలుల కార్యములు 8:14–17; 19:1–6లో చేయబడిన అద్భుతకార్యముతోపాటు ప్రార్థన కూడ చేయబడింది.[15]

స్పష్టంగా, ఆత్మసంబంధమైన వరములను అందజేయుటకు అపొస్తలులకు గాక ఇతరులెవ్వరికిని అధికారమియ్యబడలేదు. అద్భుత కార్యములు చేయు శక్తిని ప్రసాదించుటకు ఉండిన అధికారము సంఘమునకు అనంతరము కొనసాగు చర్యయై యుండినదని క్రొత్త నిబంధన నేర్పించుట లేదు. బాప్తిస్మము మరియు ప్రభు రాత్రి భోజన సంస్కారము నిరంతరమైన ఆజ్ఞలై యున్నవి, కాని అద్భుతకార్యములు చేయు వరమును అబ్బజేయుట కాదు. ప్రేరేపింపబడినందు వలన ఇటువంటి వరములను ఇతరులకు అబ్బజేయువారు మరణించినప్పుడు, హస్తనిక్షేపణము అవసరములోని చర్య అయ్యింది. సహజాతీతమైన అధికారములను ఈనాడు హస్తనిక్షేపణము ద్వారా ఏ ఒక్కరైనను వరదానము చేయజాలరు. ఇటువంటి సామర్థ్యమున్నదని స్వాధికారంతో చెప్పుకొనువారెవరైనను, ఒక అపొస్తలునికుండు అట్టివాటన్నిటిని, మృతులను లేపుటతో సహా, వినియోగింపగలవారై యుండవలెను (అపొస్తలుల కార్యములు 9:36–42).

మూలోపదేశములలోని చివరి రెండు అంశములు భవిష్యత్సంఘటనలకు సంబంధించినవై యున్నవి: **మృతుల పునఃరుత్థానము** మరియు **నిత్యమైన తీర్పు**.

"మృతులు" (*nekrōn*), బహువచనంలో ఉన్నది. ఈ గ్రంథ పాఠము, యేసు పునఃరుత్థానుడైన తరువాత లేచిన పరిశుద్ధుల పునరుత్థానముతో సహా, అనేక పునఃరుత్థానములను సూచింపవచ్చు (మత్తయి 27:51–53). శరీర పునఃరుత్థానము గూర్చిన అభిప్రాయము అత్యధిక శాతం యూదుల చేత అంగీకరింపబడినట్టు అగుపిస్తుంది. సద్దూకయ్యూలు, ధనిక స్వామ్య వర్గమునకు చెందిన అల్పసంఖ్యాకులు, మినహాయింపై యుండిరి (అపొస్తలుల కార్యములు 23:8). ఏది ఏమైనా, మత్తయి 22:23–33లోని యేసు ప్రశ్నింపబడిన సందర్భము సూచిస్తున్నట్టుగా, సంబంధిత అంశము చర్చింపబడింది. పునఃరుత్థాన సిద్ధాంతమును ప్రతివాదంతో సమర్థించడానికి ప్రయోగింపబడి యుండవచ్చుననే పాత నిబంధన వాక్యభాగములలో యోబు 19:26, యెషయా 26:19, మరియు దానియేలు 12:2 కలవు.

క్రొత్త నిబంధన రచయితల చేత అది బహుగా ఉద్ఘాటింపబడినందు వలన మృతుల పునఃరుత్థానము క్రొత్త నిబంధన సిద్ధాంతమై యున్నట్టు గుర్తింపబడింది, కాని మనము వారిని సిద్ధపరచడానికి ఉపయోగపడుచుండిన యూదుల నమ్మకముల నుంచి దానిని

తొలగించజాలము. పునఃరుత్థానము గూర్చిన భావన క్రొత్త నిబంధన యందంతటను కనబడుతుంది (లూకా 14:14; యోహాను 5:28, 29; 11:24, 25; అపొస్తలుల కార్యములు 17:18, 32; రోమీయులకు 1:4). శిష్యుల గ్రహింపులో ఇది యేసు మృతులలో నుంచి తిరిగి లేవక మునుపే ప్రాధాన్యతను సంతరించుకున్న విషయమయ్యింది.

మన సొంత పునఃరుత్థానము గూర్చి మనకున్న స్థిరమైన ఒప్పింపునకు క్రీస్తు పునఃరుత్థానము హేతువై యున్నది (అపొస్తలుల కార్యములు 17:31). పాఠకులు మృతులు పునఃరుత్థానమునందు విశ్వాసముంచారనియు గనుక వారు అట్టి మూలోపదేశముల నుంచి తొలగి ముందుకు సాగవలసి యుండినదనియు పేర్కొనబడిన మూలోపదేశముల జాబితా ఎంచుతుంది.

"నిత్యమైన తీర్పు" ఈ జాబితాలోని ఆరవ అంశమై యున్నది. ఒక తీర్పు నిత్యత్వమంతటితో సంబంధముగలదై యున్నది. దేవుని తీర్పులలో అనేకం తాత్కాలిక స్వభావంగలవై యున్నవి, కాని సమస్త మానవులకు తీర్చబడబోవు చిట్టచివరి మరియు నిత్యమైన తీర్పు గూర్చి మత్తయి 25:31–46; అపొస్తలుల కార్యములు 17:30, 31; మరియు 2 కొరింథీయులకు 5:10లో బోధింపబడి యున్నది. "మనమందరము దేవుని న్యాయ పీఠము యెదుట నిలుతుమనే" విషయం (రోమీయులకు 14:10), ఇవి మరియు ఇతర వాక్యభాగములలో నుంచి స్పష్టమవుతుంది. ఈ ఆలోచన, సువార్త విన్న తరువాత కూడ పశ్చాత్తాపపడని ప్రతి పాపి హృదయంలో కలుగవలసిన విధంగా, అధిపతియైన ఫేలిక్సు మనస్సులో ఎంతో కలవరం కలుగజేసినది (అపొస్తలుల కార్యములు 24:25).

పునఃరుత్థానము మరియు తీర్పు గూర్చి క్రైస్తవులందరును ఒప్పింపుగలవారై యుండవలెను, లేదంటే, ఈ లోకంలో శ్రమలననుభవించుటకు లభించు ప్రేరణ అంతంత మాత్రంగానే ఉంటుంది. సువార్త వినిన ఒకడు తొలిసారి ప్రదర్శించు విధేయతకు తీర్పు దినమును గూర్చిన నమ్మకం ఒక శక్తివంతమైన ప్రేరకమై యున్నది (రోమీయులకు 2:3–6). ఈ భావము పాత నిబంధనలో క్లుప్తంగా పేర్కొనబడింది (ప్రసంగి 12:14). పాత నిబంధనలో పేర్కొనబడిన దేవుని తీర్పులలో అనేకం సమయబద్ధమై పాపమును గూర్చిన తాత్కాలికమైన శిక్షలై యుండినవి. ఉదాహరణకు వారి మీదికి రానైయుండిన తీర్పుల విషయంలో, ఇశ్రాయేలీయులు "దేవుని సన్నిధిని కనబడుటకై" సిద్ధపడవలసి యుండింది (ఆమోసు 4:12). నిత్యమైన తీర్పు హెబ్రీయులకు 9:27లో స్పష్టంగా తెలియజెప్పబడియున్నది మరియు దానిలోని అంతర్భావమును 12:25లో యింకా ఎక్కువగా చూపిస్తుంది.

**వచనము 3.** ఈ విభాగము, 6:1–3, **దేవుడు సెలవిచ్చిన యెడల మనమాలాగు చేయుదము** అను మాటలతో ముగియుచున్నది. "మనము దేవుని సహాయము మరియు అనుమతితో పరిపక్వతకు చేరుకొందము" అని రచయిత భావించి యుండవచ్చు. వినయ మనస్సుగల విశ్వాసులను పరిపక్వతకు నడిపించు ఉపదేశములను బోధిస్తూ ఈ పత్రిక పురోగమించుచున్నదని బ్రూస్ సూచిస్తున్నాడు.[16] వారు తమ విశ్వాసమునకు సంబంధించిన ద్వంద్వ విధానములను, యూదా మతము మరియు క్రైస్తవ్యమును, అవలంభించవచ్చునని హెబ్రీ పత్రిక వ్రాయబడిన క్రైస్తవులలో కొందరు అనుకొనియుండవచ్చు. ఈ హేతువునుబట్టియే, విశ్వాస భ్రష్టులగుటకుండిన అపాయమును, అన్యమతారాధికులై యుండి

ప్రభువునంగీకరించినవారి కంటె వీరే ఎక్కువ తీవ్రముగా ఎదుర్కొని యుండవచ్చు.

గ్రంథకర్త తన పాఠకులను పరిశుద్ధాత్మను గూర్చిన లోతైన సత్యములలోనికి నడిపించడానికి ప్రయత్నిస్తున్నాడు, కాని ఆత్మసంబంధమైన ఎదుగుదల అంతయు దేవుని చిత్తముపైనే ఆధారపడి యుంటుంది. "దేవుడు సెలవిచ్చిన యెడల" అనే మాటలు ఆది క్రైస్తవ నానుడులలో భక్తిగల మరియు సరైన సూత్రమై యుండినవని తెలియుచున్నది.[17] ఔను, నేటి క్రైస్తవులమైన మన విషయంలో కూడ ఇదే పరిస్థితి నిజమైనదై యుండాలి. ఇటువంటి వ్యక్తీకరణమును ఉపయోగించుకొనుట ద్వారా, దేవుడే సర్వాధికారియై సమస్తమును ఏలుచున్నాడని మనము అంగీకరించుచున్నవారమవుదుము.

**6:4–8**

**[4]ఒకసారి వెలిగింపబడి, పరలోకసంబంధమైన వరమును రుచిచూచి, పరిశుద్ధాత్మలో పాలివారై [5-6]దేవుని దివ్య వాక్యమును రాబోవు యుగసంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన తరువాత తప్పిపోయినవారు, తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువవేయుచు, బాహాటముగా ఆయనను అవమానపరచుచున్నారు గనుక మారుమనస్సు పొందునట్లు అట్టి వారిని మరల నూతనపరచుట అసాధ్యము. [7]ఎట్లనగా, భూమి తనమీద తరుచుగా కురియు వర్షమును త్రాగి, యెవరికొరకు వ్యవసాయము చేయబడునో వారికి అనుకూలమైన పైరులను ఫలించుచు దేవుని ఆశీర్వచనము పొందును. [8]అయితే ముండ్లతుప్పలును గచ్చ తీగెలును దానిమీద పెరిగినయెడల అది పనికిరానిదని విసర్జింపబడి శాపము పొందతగినదగును. తుదకది కాల్చివేయబడును.**

హెబ్రీయులకు 6:4–8, మేలుకొలుపు ధ్వనిని వినిపించుచున్న సత్యమును మన యెదుట ఉంచుతున్న ఒక సూటియైన వాక్యభాగమై యున్నది: మనము "సంపూర్ణులమగుటకు" సాగిపోని యెడల, విశ్వాసభ్రష్టులమయ్యే అపాయంలో పడిపోదుము, లేదా సత్యము నుంచి సంపూర్తిగా తొలగిపోయినవార మవుదుము.

విశ్వాస భ్రష్టతకు గల అపాయము గూర్చి ఈ గ్రంథ పాఠము హెచ్చరించుచున్నది. విశ్వాస భ్రష్టులమగుట అసాధ్యమని నమ్మేవారికి అదొక పెద్ద కష్టమును సృష్టించుచున్నది. విశ్వాసభ్రష్టులైనవారు ఎన్నడును యథార్థముగా క్రీస్తునంగీకరించలేదని తర్కించడం వారి అత్యంత సామాన్యమైన విధానమై యున్నది. Arthur W. Pink నిజమైన క్రైస్తవుడు పడిపోవుట అసాధ్యమని నమ్మినప్పటికిని, ఆయన ఒక క్రమబద్ధమైన గమనికను తెలియజెప్పాడు: "తమ పైపై విశ్వాసమును ఒప్పుకొనువారు 'పడిపోటానికి' ఏమియు మిగులలేదు."[18] ఈ వర్ణనలో చర్చింపబడుచున్నవారు కేవలము తమ పైపై విశ్వాసమును ఒప్పుకొనుచుండిన వారి కంటె బలహీనులై యుండిరనే విషయాన్ని ఆయన కనీసం గుర్తించాడు.

"కొనసాగుచుండుట" ఒకడు యథార్థముగా క్రీస్తునంగీకరించాడని చెప్పుకోడానికి గల ఒకే ఒక్క నిదర్శనమై యున్నదని ఇతరులు చెప్పుదురు. ఈ తర్కము కూడ తప్పని, పేర్కొనబడినవారు నిజముగా క్రీస్తునంగీకరించినవారై పడిపోయిన వారైయున్నారని సూచిస్తూ, మనముందున్న గ్రంథ పాఠం దాని ప్రతివాదము చేత రుజువుచేయుచున్నది. నిశ్చయంగా, మనము మన జీవితామంతయు నమ్మకమైనవారముగా నిలిచియుండవలెను; కాని ఒకడు నిజముగా క్రీస్తునంగీకరించాడని చెప్పుకోడానికి, ఇలా చేయడమనేది మాత్రమే

ఒక రుజువై యుండదు.

James T. Draper, Jr., పడిపోవుట అసాధ్యమని చెప్పుచుండినవారి పక్షముగా వాదించినవాడు సహితం, "మనము ఎన్నడును మొదలుపెట్టని ఏ విషయంలోనైనను సంపూర్ణులముగా చేయబడజాలమని" చెప్పాడు.[19] వారు విశ్వాసభ్రష్టులయ్యారని ఈ వాక్యభాగములో వర్ణింపబడినవారు క్రైస్తవ జీవితాన్ని మొదలుపెట్టారు కాని పురోభివృద్ధి చెందవలసిన విధంగా చెందడంలో విఫలులయ్యారు. ఇటువంటివారు, క్రీస్తు బలియాగమును బుద్ధిపూర్వకంగా తృణీకరించారని 10:26లో మరొక పర్యాయం వర్ణింపబడియున్నారు. ఇలా చేయడం వలన, వారు మారుమనస్సును అనుభవించడానికి అందుబాటులో ఉండిన ఒకే ఒక్క సాధనమును నిర్మూలించుకున్నారు.

6:4-6లో వర్ణింపబడినవారు ఎన్నడును ప్రభువునెరుగనివారు కారు, కాని వారి విశ్వాసమును కోల్పోయిన క్రైస్తవులై యుండిరి. విశ్వాసభ్రష్టత్వమును గూర్చిన అపాయం "వాస్తవమైనది, గనుక అది ఊహాత్మకమైనది కాదు; లేదంటే శబ్దాడంబరపూర్వకమైన మందలింపులుగల ఈ పత్రిక, ప్రాముఖ్యతయే లేని ప్రసంగం, నీరుగార్చునంతగా నిరర్థకమైనది, మరియు హాస్యాస్పదమైనదైయున్నదని కొట్టిపారేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది."[20]

ఇప్పటికే అది ఎంతో విచారకరమైన విషయమైయున్న విధంగా, నిజమైన క్రైస్తవుడు క్రీస్తు కథలోగల వాని ఆత్మవిశ్వాసమును కోల్పోయి పడిపోవచ్చును (రోమీయులకు 11:22; గలతీయులకు 5:4). ఒకడు ఒకసారి రక్షింపబడిన తరువాత వాడు ఎల్లప్పుడును రక్షింపబడినవాడుగానే నిలిచియుండునని హెబ్రీ పత్రిక రచయిత నమ్మలేదు. సరికదా, ఒకసారి రక్షింపబడిన తరువాత వాడు ఎల్లప్పుడు చివరకు ప్రభువు యొద్దకే వచ్చునని కూడ ఆయన అనుకొనలేదు. ఒకడు శాశ్వతంగా నశించిపోవచ్చు మరియు అదే స్థితిలో నిలిచిపోవచ్చునని ప్రేరేపింపబడిన ఈ పత్రిక రచయిత నమ్మాడు. నిజముగా, ఈ రచయిత "తప్పిపోయిన" క్రైస్తవుల గూర్చి చెప్పుచున్నాడు (వచనము 6).

తప్పిపోయిన వీరు క్రైస్తవులై యున్నట్టుగా "అగుపించినవారు" మాత్రమే అయియున్నారని ఎవరును తమ అభిప్రాయాన్ని వెల్లడించజాలరు, ఏలయనగా వారు దేవుని దీవెనలను లెక్కలేనంతగా పొందారు. ఆత్మసంబంధమైన ఈ ఆశీర్వాదములను దేవుని హస్తాల ద్వారా అందుకోడానికి వారు ఆయననే వంచించి యుందురా? దేవుడు మాత్రమే "రాబోవు యుగసంబంధమైన *శక్తులను*" ప్రసాదించగలడు (వచనము 5; ఉద్ఘాటన చేర్చబడింది). "శక్తులు" (*dunamis*) అని అర్థమిచ్చుచున్న ఇదే పదము 2:3-4 "అద్భుతములు" అని అనువదింపబడింది. "అవాస్తవిక విశ్వాసులకు ఈ ఆశీర్వాదములను దేవుడే అనుగ్రహించి యుండునా?" అని మనము ప్రశ్నించవచ్చు. లేదు, దేవుడు ఈ విధంగా వంచింపబడజాలడు. కాబట్టి, పేర్కొనబడినవారు రాజ్యములోనికి నిజమైన విశ్వాసులుగా ప్రవేశించారు, అట్లయినను వారు తమ విశ్వాసమును కోల్పోయి తప్పిపోవుటకు సాధ్యతగలవారై యుండిరి.

**వచనము 4.** అటుతరువాత అవిశ్వాసులైన వారిపై దేవుడు కుమ్మరించిన గొప్ప ఆశీర్వాదములో **వెలిగింపబడుట** కలదు. 2 కొరింథీయులకు 4:3, 4లో ఇది సువార్త "వెలుగును చూచుటగా" చిత్రీకరింపబడింది. వెలిగింపబడనివారు దుష్టుని చేత తికమకపెట్టబడినవారై యున్నారు. 10:32లో గ్రంథకర్త ఇలా చెప్పుతున్నాడు, "అయితే మీరు

వెలిగింపబడిన మీదట, శ్రమలతో కూడిన గొప్ప పోరాటము సహించిన పూర్వపు దినములు జ్ఞాపకము తెచ్చుకొనుడి." అక్కడ, "వెలిగింపబడిన మీదట" అనే మాటలు 10:26లోని "అనుభవ జ్ఞానము పొందిన తరువాత" అనే పర్యాయ పదజాలమై యున్నట్టు అగుపిస్తుంది. ఈ పత్రిక వ్రాయబడుచుండిన సమయంలో, ఒకనాడు వారి ఆత్మలను నింపిన సువార్త వెల ుగు పాపమనే అంధకారం చేత అలుముకొనబడిపోయింది.

యేసు లోకమునకు వెలుగై యున్నాడు (యోహాను 8:12), గనుక ఆ వెలుగులో ఉన్నవాడు నిజముగా క్రీస్తునంగీకరించినవాడే. వాడు ఆ వెలుగులో నడుచుకొనుచుండిన యెడల (1 యోహాను 1:7), వాడు క్రీస్తు రక్తము ద్వారా కొనసాగుచునుండు క్షమాపణగలవాడై యుండును. ఒకడు వెలుగులో నడుచుకోడానికి ప్రయత్నిస్తూనే వానికి ఎరుకలేకుండా పాపము చేయవచ్చు. వాని అపరాధ భావము వానికి ఎరుకలేనివాడై యున్నందువలన అట్టి పాపమును వాడు ఒప్పుకొనజాలడు. ఇటువంటి సందర్భములో యేసు రక్తం వాని పాపములను కచ్చితంగా కడిగివేయుచునే యుండును. సహజంగానే, ఒకడు తాను పాపము చేసాడని ఎరిగినప్పుడు వాడు ఆ పాపమును అంగీకరించుట అవసరమై యున్నది (1 యోహాను 1:8-10). "మరణకరమైన పాపము" (1 యోహాను 5:16), ఒక సహోదరుడు ఒప్పుకొనని పాపమై యుండవచ్చు, ఎందుచేతననగా ఒప్పుకొనబడు ప్రతి పాపము క్షమింపబడుతుంది (1 యోహాను 1:9). వినయము మరియు విరిగి నలిగిన హృదయంగలవాడు, వాని సమస్త పాపముల గూర్చి వానికి ఎరుకలేనివాడై యుండవచ్చునని ఎరిగినవాడై, క్షమాపణను ఎడతెరిపిలేకుండా వెదకుచుండును. "పూర్వమందు చీకటియై యుండినవారి" గూర్చి పౌలు ఎఫెసీయులకు 5:8లో పరోక్షంగా ప్రస్తావించాడు, కాని వారు, ఆయన తన పత్రికను వ్రాయుచుండిన సమయంలో, "ప్రభువునందలి వెలుగైయుండిరి." "అంధకార సంబంధమైన అధికారములో" నుంచి కాపాడబడినవారి గూర్చి కొలొస్సయులకు 1:13 పేర్కొనుచున్నది.

క్రీస్తునంగీకరించినవాడు పరలోక సంబంధమైన **వరమును రుచి చూసాడు**. ఇచ్చట ప్రస్తావింపబడినవారు కేవలము "రుచి చూసారు కాని రక్షణను ఎన్నడైనను యథార్థముగా అంగీకరించలేదని" కృప నుంచి తప్పిపోవుటకు సాధ్యతను తృణీకరించువారు చెప్పుదురు. ఈ దృష్టికోణము తప్పని హెబ్రీయులకు 2:9లో గల "మరణము అనుభవించునట్లు" అనే యేసు బోధ చేత రుజువుచేయబడుతుంది. రెండు వాక్యభాగములలోను "రుచి చూచుట" (*geuomai*) అని అర్థమిచ్చు ఇదే పదము ప్రయోగింపబడింది. యేసు సిలువ మీద వ్రేలాడుచుండిన సమయంలో చేదు కలుపబడి ఆయనకు అందించబడిన ద్రాక్షారసమును రుచి చూచిన (కాని, లోనికి మ్రింగలేదు) సందర్భంలో ఇదే పదము ప్రయోగింపబడిందనేది నిజమే (మత్తయి 27:34), కాని హెబ్రీ భాషలో ఈ పద ప్రయోగం భిన్నంగా ఉన్నది. యేసు మరణమును కేవలము "రుచి చూసాడా" లేక సంపూర్ణముగా అనుభవించాడా? సామాన్య మాటల్లో, "రుచి చూచుట" అనగా హెబ్రీ పత్రిక గ్రంథకర్త దృష్టిలో ఒక విషయాన్ని సంపూర్ణముగా ఆస్వాదించుట అనే అర్థమిస్తుంది. అనగా ఏదైన ఒక విషయంలో సంపూర్ణముగా పాల్గొనుట యని అర్థం.[21] అనగా "రుచి చూచుట" అనే విషయాన్ని ఒకని స్వాంతంలో భాగాంగా చేసికొనుట యని అర్థం. "దేవుని దివ్య వాక్యమును రుచి చూచుట" (వచనములు 5-6). అనగా దానిని మన స్వభావంలో ఒక సంపూర్ణ భాగంగా చేసుకొనుటయై యున్నది.

"పరలోక సంబంధమైన వరము" అని వార్యముగా క్రీస్తు నందు ప్రాప్తించు రక్షణయైయున్నది, అది ఆయన మాత్రమే ఇవ్వగల నూతన జీవమై యున్నది (రోమీయులకు 6:23). వారు ఈ వరమును పొందియున్నందు వలన, పేర్కొనబడినవారు నిజముగా క్రీస్తునంగీకరించినవారై యున్నారు. ఈ వరము, పరిశుద్ధాత్మయై యున్నాడని కొందరు చెప్పుదురు, కాని ఇలాంటి అర్థం చెప్పుకుంటే అది వాక్యభాగానికి అనవసరమైన పునఃరుక్తమును ఆపాదిస్తుంది ఎందుకనగా వారు "పరిశుద్ధాత్మలో పాలివారయ్యారని" గ్రంథకర్త వెనువెంటనే పేర్కొన్నాడు. పరిశుద్ధాత్మను పొందువారు ఆయనను "త్రాగినవారగుదురని" యేసు సెలవిచ్చాడు (యోహాను 7:37-39). ఇది పౌలు చేత 1 కొరింథీయులకు 12:13లో పునఃరుక్తం చేయబడిన ఒక అభిప్రాయమై యున్నది. మనము క్రీస్తునందు విశ్వాసముంచినంత కాలము ఆయనయందు మనము నూతన జీవముగలవారమై యుందుము. ఒకడు "విశ్వాసముంచుచునే యుండవలెనని" యోహాను 5:24 మరియు అనేక ఇతర వాక్యభాగములలో గల వ్యాకరణ సంబంధమైన కాలము చూపించుచున్నది. వర్తమానకాలంలో క్రైస్తవులు "నిత్యజీవమును గూర్చిన నిరీక్షణతో" యున్నారు (తీతు 1:2-4). ఒకడు వానికి అదివరకే లేని దాని కొరకు నిరీక్షిస్తాడు, కాని అది వానికి లభించినప్పుడు, సంబంధిత నిరీక్షణ నిలిచిపోతుందని పౌలు ఘోషించాడు (రోమీయులకు 8:24, 25). అట్టి నిరీక్షణ యొక్క నెరవేర్పు మరియు ప్రాప్తి యేసు రాకడ సమయంలో జరుగుతుంది (హెబ్రీయులకు 9:27, 28). ఇచ్చట "వరము (*dōrea*) అని అర్థమిచ్చునట్లు ప్రయోగింపబడిన పదము దాదాపు ప్రత్యేకముగా క్రొత్త నిబంధనలోని ఆత్మవరముల సందర్భంలో ప్రయోగింపబడింది.[22] ఏది ఏమైనా, రక్షణ యనే వరమని అర్థమిచ్చు ఇదే పదమును మనము యోహాను 4:10లో చూడగలము.

**పరిశుద్ధాత్మలో పాలివారగుట** మరొక దీవెనయై యుండింది. లోకము పరిశుద్ధాత్మను పొందనేరదు (యోహాను 14:17). కాని ఆయన క్రైస్తవులకు వాగ్దానము చేసియున్నాడు (గలతీయులకు 4:6; రోమీయులకు 8:9 చూడుము). యథార్థమైన సకల విశ్వాసులకు యేసు పరిశుద్ధాత్మను వాగ్దానం చేసాడు (యోహాను 7:37-39), కాని యేసు పరలోకమునకెక్కి "మహిమపరచబడనంత వరకు" పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడలేదు. అపొస్తలుల కార్యములు 2:38 ప్రకారం పేతురు పరిశుద్ధాత్మ గూర్చి వాగ్దానం చేసాడు. విశ్వాసము ద్వారా పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడెననేది విదితమగుచున్నది (గలతీయులకు 3:1, 2, 14), గనుక మన అంతరంగములో క్రీస్తు ఈ విధంగా నివసించుచున్నాడు (ఎఫెసీయులకు 3:17).

పరిశుద్ధాత్మ యను వరమును ఆది సంఘం ఏమని లేదా ఎలా అర్థం చేసుకున్నది? పరలోకమందు క్రీస్తు మహిమపరచబడుట గూర్చి పరిశుద్ధాత్మ సాక్ష్యమిచ్చుచున్నాడనియు. అపొస్తలులు సహితం అలాగే చేసారనియు అపొస్తలుల కార్యములు 5:32 సెలవిచ్చుచున్నది. అపొస్తలులు చేసిన అద్భుతములద్వారా పరిశుద్ధాత్మ నిశ్చయంగా యేసును మహిమపరచాడు. పేతురు పరిశుద్ధాత్మ గూర్చి పలుకుతూ, "... దేవుడు తనకు విధేయులైనవారికి అనుగ్రహించిన ..." అని కూడ చెప్పుచున్నాడు (అపొస్తలుల కార్యములు 5:32). అద్భుత కార్యములు చేయగల శక్తి అపొస్తలులు కలిగియుండిరనియు (అపొస్తలుల కార్యములు 2:43; 3:1-9; 5:1-12 చూడుము), మరియు వారు ఇదే శక్తిని సువార్త యెడల

విధేయులైనవారికి అందజేసారనియు స్పష్టమౌతుంది (అపొస్తలుల కార్యములు 8:14–17; 19:1–6). ఏది ఏమైనా, పరిశుద్ధాత్మ అనుగ్రహించు సహజాతీతమైన వరములను యేసు అపొస్తలులకు మాత్రమే వాగ్దానం చేసాడు (యోహాను 14:26; 15:26, 27; 16:12, 13). అపొస్తలులకు మరియు ఇతరులకు వాగ్దానము చేయబడిన అద్భుతకార్యములు చేయు శక్తి సమస్త క్రైస్తవులకు ప్రసాదింపబడిందని మనము స్వాధికారంతో చెప్పుకున్నట్లయితే మనము ఈ వాక్యభాగములను దుర్వినియోగం చేయుచున్నవారమవుదుము.

అపొస్తలుల కార్యములు 10:45, 46లో "పరిశుద్ధాత్మ వరములో" అన్యభాషలతో మాటలాడుట కూడ ఉండింది, ఇది నిశ్చయంగా పరిశుద్ధాత్మ చేత ప్రసాదింపబడిన అద్భుతకరమైన శక్తియై యుండింది. అపొస్తలులు పెంతెకొస్తు దినాన పరిశుద్ధాత్మ శక్తిని పొందిన మీదట వారు ప్రయోగించిన తొలి వరము ఇదే (అపొస్తలుల కార్యములు 2:4, 6–8).

అపొస్తలుల కార్యములు 8వ అధ్యాయం ప్రకారం, అపొస్తలులు రాక మునుపే సమరయులు విశ్వసించి బాప్తిస్మము పొందినప్పటికిని, వారు పరిశుద్ధాత్మ కోసం యింకను వేచియుండిరనే విషయాన్ని గమనించండి. పేతురు యోహానులు వచ్చి వారి మీదికి పరిశుద్ధాత్మ దిగివచ్చునట్లు ప్రార్థించిన తరువాతే వారు పరిశుద్ధాత్మ శక్తిని పొందారు. పరిశుద్ధాత్మ వరము దిగివచ్చునట్లు అపొస్తలుడు వచ్చి ప్రార్థించుట అవసరమై యుండిందని స్పష్టమౌతుంది. ఫిలిప్పు, అప్పటికే అద్భుతకార్యములు చేయుచూ సమరయలో ఉండినవాడు, "పరిశుద్ధాత్మ వరమును" ఇతరులకు అందజేయడానికి శక్తి అనుగ్రహింపబడినవాడు కాదు, లేదంటే ఆయన అంతకు మునుపే అందరికి అబ్బజేసేవాడే. అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయం నుంచి అపొస్తలుల కార్యములు 11:15 ప్రకారంగా వర్ణింపబడిన సమయం వరకు, కొర్నేలీ ఇంటిలో అద్భుతకార్యములు చేయు శక్తి పరిశుద్ధాత్మ చేత సూటిగా (దైవికంగా కుమ్మరింపబడుట ద్వారా, అపొస్తలులు చేతులుంచుట ద్వారా కాదు) అనుగ్రహింపబడలేదు. "పరిశుద్ధాత్మ మొదట మన మీదికి దిగిన ప్రకారము వారి మీదికిని దిగెను" అని పేతురు చెప్పాడు. ఈ మధ్యకాలంలో ఇటువంటి సంఘటన ఏదియు సంభవింపలేదు గనుక, ఈ సందర్భమును పేతురు అపొస్తలుల కార్యములు 2:1–4లో వ్రాయబడిన ప్రకారం "మొదట" జరిగిన దానితో పోల్చుచున్నాడు.

అటుతరువాత, అపొస్తలుల కార్యములు 19:1–7 ప్రకారం, పౌలు ఎఫెసులోని పన్నెండు మందికి యేసు ఇచ్చిన బాప్తిస్మమిచ్చిన తరువాత పరిశుద్ధాత్మ వరమును ప్రసాదింపజేసాడు. వారు యోహాను గాక మరెవరో ఒకరి చేత (బహుశ అపొల్లో చేత) బోధింపబడి ఇయ్యబడిన ప్రకారం "యోహాను బాప్తిస్మమును" పొందియుందురు.

అద్భుత కార్యముల ద్వారా సువార్త ధ్రువీకరింపబడుట నిలిచిపోయింది. ఏది ఏమైనా, ఎఫెసీయులకు 5:17, 18లో ఆజ్ఞాపింపబడిన ప్రకారం, సువార్త యెడల విధేయతను ప్రదర్శించడం ద్వారా ఒకడు పరిశుద్ధాత్మ చేత నింపబడిన అనుభూతిని అనుభవించుచుండెను. ఇలా "నింపబడుట" చురుకుగా విధేయతను ప్రదర్శించు క్రైస్తవునిలో మాత్రమే సంభవిస్తుంది. తత్ఫలితంగా, అది అద్భుతకార్యములు చేయు శక్తియా లేక విధేయతతో ప్రదర్శింపబడిన విశ్వాసము విషయమైన సహజ ఫలితమా అని నిర్ధరించడానికి క్రైస్తవులలో కనబడుచుండు పరిశుద్ధాత్మ కార్యశీలత గూర్చి తెలియజెప్పుచుండు ప్రతి గ్రంథ పాఠమును ఒకడు జాగ్రత్తగా మదింపు చేసుకొనవలెను.

విశ్వాసమును పుట్టించు (రోమీయులకు 10:17). దేవుని వాక్యము బయలుపర్చుట ద్వారా ఒక క్రైస్తవుని అంతరంగములో పరిశుద్ధాత్మ నివసించుచున్నాడను ఎరుక వానిలో ఏర్పడుతుంది. పరిశుద్ధాత్మ వాక్యమై *యున్నాడని* ఇది ఏ విధంగాను సూచించడం లేదు, కాని పాపులు మరియు పరిశుద్ధుల హృదయాల్లో పరిశుద్ధాత్మ చేయు సార్థకమైన పని దేవుని "ఖడ్గము" (ఎఫెసీయులకు 6:17). ద్వారా జరుగుతుంది. అది వాగ్రూపములో ఉన్నా లేదా వ్రాతమూలకంగా ఉన్నా, మన హృదయాల లోనికి చొచ్చుకొనిపోయి (అపొస్తలుల కార్యములు 2:37). దానిని వినుట వలన కలుగు ఒప్పింపు ద్వారా మనలను మార్చగల శక్తి దేవుని వాక్యమునకు కలదు (యోహాను 16:8; హెబ్రీయులకు 4:12, 13). యేసు, "ఆత్మయే జీవింపచేయుచున్నది; శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునై యున్నవని" సెలవిచ్చాడు (యోహాను 6:63). అలాగైతే, పరిశుద్ధాత్మ వలన కలుగు నూతన జీవము యేసు మాటల ద్వారా కలుగునని మనము గమనించగలము. పరిశుద్ధాత్మ మనలో నివసించుచున్నాడనుటకును మరియు ఆయన మనలను పరిశుద్ధపర్చాడనుటకును మనము ఆయన మాటల ప్రకారం జీవించుటయే ఒక నిదర్శనమై యున్నది (అపొస్తలుల కార్యములు 20:32). తొలి శతాబ్దంలో సర్వసామాన్యమైనవై యుండిన అన్యభాషల్లో మాటలాడగల లేదా రోగులను స్వస్థపరచగల ఏదో ఒక అద్భుతమైకరమైన వరము అనుగ్రహింపబడుట ద్వారా ఈ రుజువు మనకివ్వబడలేదు.

పరిశుద్ధాత్మ, లోకమును మన మేలు – "దైవికమైన సమకూర్పు" అని మనము చెప్పుకుంటాము – నిమిత్తమై నియంత్రించు విధానం మొత్తానికే దేవుని పని ప్రదర్శింపబడు మరొక జగత్తై యున్నది. ప్రజలు సువార్త విని దానికి ప్రతిస్పందించడం ద్వారా ఆయన ఒకడు క్రీస్తునంగీకరించుటలోను మరియు వాడు పరిశుద్ధపరచబడుటలోను పనిచేయును. మనము వాక్యమునందు విశ్వాసముంచుట ద్వారా కలుగు ఆత్మసంబంధమైన ఎదుగుదలకు అవసరమగు మాధ్యమము (1 పేతురు 2:1, 2), మరియు మన మేలు నిమిత్తమై ఆయన తన కటాక్షము చొప్పున చేయుచుండు పనులు (రోమీయులకు 8:28), ఈ రెండింటి మధ్య గల తేడాను మనము గుర్తించాల్సి వున్నది.

"పరిశుద్ధాత్మలో పాలివారు" అనే పదజాలము, పరిశుద్ధాత్మ చేత దీవింపబడు పరిశుద్ధులు సహితము పాపము లోనికి తప్పిపోడానికి గల సాధ్యతను చూపించుచున్నది. ఒకానొక సందర్భములో పేతురు అన్యజనుల పట్ల ప్రదర్శించిన తీరునుబట్టి ఆయన ఖండింపబడిన విషయం మనకు తెలిసినదే (గలతీయులకు 2:11). గారడీవాడైన సీమోను పేరాస యనే పాపము ఆయనను "ఘోరమైన దుష్టత్వము మరియు దుర్నీతి బంధకముల" లోనికి పడవేయునట్లు అనుమతింపక మునుపు శక్తులను స్పష్టంగా పొందాడు (అపొస్తలుల కార్యములు 8:18–24).

**వచనములు 5–6. దేవుని దివ్య వాక్యమును ... రుచిచూచి** అనేది జాబితాలోని తరువాతి పదజాలమై యున్నది. ఇచ్చటి "వాక్యము," అప్పుడప్పుడు సందర్భానుసారంగా క్రీస్తు విషయంలో (యోహాను 1:1, 2, 14) ప్రయోగింపబడు *logos* కాదు మరియు తరచుగా క్రొత్త నిబంధనలో అది సువార్తను సూచిస్తుంది. విశేషంగా, అది *rhēma* అయియున్నది, ఈ పదము "వాక్యము" విషయంలో సామాన్యంగా ప్రయోగింపబడు పదమై యున్నది.

దేవుడు పలికిన మాటను కూడ అది సూచింపవచ్చు; తరచుగా *logos* మరియు *rhēma* అనన్యమైన అర్థమును కలిగియున్నట్టు అగుపిస్తుంది. *Rhēma* అనే పదము క్రీస్తు మరియు ఆయన పనులకు సంబంధించిన అన్ని మాటలను సూచింపవచ్చు. అది "సువర్తమానము," లేక సువార్త అనే పదములకు సమాన పదమై యుండవచ్చునని Neil R. Lightfoot సూచించాడు.[23] ఈ "దివ్య వాక్యమునకు" విధేయులమగుట ద్వారా, మనము పరిశుద్ధులముగా చేయబడుదుము (అయినను, "వాక్యము" ప్రతిష్ఠ చేయునని యోహాను 17:17లోను అపొస్తలుల కార్యములు 20:32లోను చెప్పబడుచున్నది *logos* అయియున్నది, ఇదే పదము 1 పేతురు 1:22, 23లో కూడ ప్రయోగింపబడింది). ఈ వాక్యమును "రుచి చూచుట" అనగా, సత్యమును గూర్చిన దాని సందేశము మరియు దాని యెడల మనము ప్రదర్శించు విధేయత (హెబ్రీయులకు 5:8, 9) ద్వారా రక్షణార్థమైన విశ్వాసము మరియు నిరీక్షణలోనికి తేబడుట యని అర్థం. ఈ సత్యము ద్వారా మనము పవిత్రులముగా చేయబడుదుము మరియు తిరిగి జన్మించుదుము. ఆయన కొరింథీయులను "సువార్త ద్వారా కనిన" విషయాన్ని పౌలు ప్రస్తావిస్తున్నాడు (1 కొరింథీయులకు 4:15; KJV). NASB లో, "సువార్త ద్వారా నేను మీకు తండ్రినయ్యాను" అని అర్థమిచ్చు మాటలు వ్రాయబడి యున్నవి.

"దేవుని దివ్య వాక్యమును రుచి చూచుట" ద్వారా పొందబడి విశ్వాసము "నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి ఉన్నవి యనుటకు ఋజువునై యున్నది" (హెబ్రీయులకు 11:1). ఈ విశ్వాసముతోనే, ఒకడు సువార్తను విని విశ్వసించినప్పుడు, నిత్యమైన విమోచనము గూర్చి అత్యంత గొప్పదైన అభయమును కలుగజేస్తుంది!

ప్రస్తుతము చర్చింపబడుచున్న ప్రజలు రాబోవు యుగసంబంధమైన **శక్తులను ఏదో ఒక విధంగా పొందారు**. "శక్తులు" (*dunamis* నుండి) 2:3-4లో మహత్కార్యములను చేయుట గూర్చి చెప్పబడిన సందర్భములో ప్రయోగింపబడిన అదే పదమై యున్నది. "రాబోవు యుగము," "మెస్సీయ సంబంధమైన యుగమని" మామూలుగా అర్థమిచ్చుచు ఒక సర్వసామాన్యమైన అభివ్యక్తమై యుండింది. ఈ వ్యక్తీకరణము యొక్క వైవిధ్యములు క్రొత్త నిబంధనలో ఆరు పర్యాయములు అగుపించును, మూడుసార్లు సువార్తలలోను (మత్తయి 12:32; మార్కు 10:30; లూకా 18:29-30) మరియు మూడుసార్లు పత్రికలలోను అగుపిస్తాయి (ఎఫెసీయులకు 1:20-21; 2:7; హెబ్రీయులకు 6:5-6).

"రాబోవు యుగము" అనే పదజాలము ముందున్న భవిష్యత్తు అయియుండినట్లయితే, "భవిష్యత్తులో జరుగబోయేది ఏదో మనము ఎలా అనుభవించగలము?" అని మనము ప్రశ్నించుకొనవలసి యుంటుంది. ఈ పత్రిక వ్రాయబడుచుండిన సమయంలో, అట్టి శక్తులలో కొన్నింటిని పాఠకులు అదివరకే అనుభవించి యుందురు. ఉదాహరణకు అబ్రాహాము, భవిష్యత్తు వైపు చూస్తూ క్రీస్తు దినమును చూసాడు (యోహాను 8:56). నిజానికి, అబ్రాహాము ఎప్పుడైనను పరలోకమును సమీపింపక మునుపే ఆయన పరలోకమును చూసాడు (హెబ్రీయులకు 11:10). మోషే "అదృశ్యుడైన వానిని చూచుచున్నట్టు" దేవుని చూసాడు (హెబ్రీయులకు 11:27). ఈ సందర్భములోని శక్తులు ఏమైయుండినప్పటికిని, అవి "పరిశుద్ధాత్మలో పాలివారమగుటకు" భిన్నముగా ఉండినవని అగుపిస్తుంది.

**... అనుభవించిన తరువాత తప్పిపోయిరి** అనే మాటలు దేవుని కృపలో నుంచి తప్పిపోగల సాధ్యతను చూపించుచున్నవి. RSVలో "అప్పుడు వారు విశ్వాసభ్రష్టులు *అయినట్లయితే*" అనియు (ఉద్ఘాటన చేర్చబడింది), NIV లో, "వారు *తప్పిపోయినట్లయితే*" (ఉద్ఘాటన చేర్చబడింది) అని అర్థమిచ్చు మాటలు వ్రాయబడి యున్నవి. వాస్తవంగా వారికి ముందుండిన ఇతరులకు సంభవించిన దాని గూర్చి గ్రంథకర్త పాఠకులను హెచ్చరించుచుండెనని Lightfoot చెప్పుచున్నాడు.[24] Albert Barnes, అది ఎన్నడును జరిగియుండదని చెప్పినవాని[25] ఆలోచనకు విరుద్ధంగా, ఇది ఒకప్పుడు రక్షింపబడినవారే కాని తరువాత తప్పిపోయినవారి గూర్చిన ఒక వాజ్ఞ్మూలమై యున్నది. ఒకడు ఈ ఆశీర్వాదములన్నిటిని, అనగా వాడు యథార్థముగా క్రీస్తునంగీకరించాడని సూచించు దీవెనలన్నిటిని కలిగియుండియు, విశ్వాసము మరియు కృప నుంచి తప్పిపోవుట సాధ్యమే.

ఈ హెచ్చరిక 1 తిమోతి 1:19లో "విశ్వాస విషయమై ఓడ బద్దలైపోయిన" కొందరి గూర్చి కల హెచ్చరికతో పోలికగలదై యున్నది. ఇచ్చుట సంపూర్తి విశ్వాసభ్రష్టత గూర్చి చెప్పబడి యున్నది. వెనుదిరుగు విషయంలో హెబ్రీయులు దోషులై యుండిరి, కాని వారు విశ్వాస భ్రష్టులగు స్థాయికి చేరుకొనలేదు.

**మారుమనస్సు పొందునట్లు అట్టి వారిని మనలను నూతనపరచుట అసాధ్యము** అని ఎందుకు చెప్పబడింది?[26] మనము అధ్యయనము చేయుచున్న గ్రంథపాఠంలో పేర్కొనబడిన విశ్వాస భ్రష్టులు అనేక ఆశీర్వాదములను పొందారు గనుక వారు ఆత్మసంబంధమైన విషయాల యెడల ప్రదర్శించుచుండిన ఉదాసీనత **తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువవేయుచు, బాహాటముగా ఆయనను అవమానపరచుచుండిన** పరిస్థితై యుండింది. గ్రీకు అసమాపక క్రియ *anastaurountas* ("సిలువవేయుట," *anastauroō* నుంచి ఉత్పన్నమైనది) చేత సూచింపబడుతున్న (వ్యాకరణ సంబంధ) వర్తమాన కాలమును గమనించండి. వారి హృదయ వైఖరి ఈ చర్యను కొనసాగుచుండు దానిగా చేసాయి మరియు యథార్థముగా మారుమనస్సునొందు సాధ్యతను తొలగించాయి. ఏది ఏమైనా, కొనసాగుచునుండు "సిలువవేయుట" ఆగిపోవలసి యున్నట్లయితే, వారు "మారుమనస్సు నొందునట్లు నూతనపరచబడవలెను" మరియు విశ్వాస భ్రష్టత గూర్చిన ఉద్దేశమును విడిచిపెట్టవలెను. అప్పుడు వారు క్రీస్తును "బాహాటముగా అవమానపరచరు." "అవమానము" అని అర్థమిచ్చుచున్న ఇచ్చుటి మాట, యోసేపు ఆమెను "బహిరంగముగా *అవమానపరచనొల్లక*" (*paradeigmatizō* నుండి) రహస్యముగా ఆమెను విడనాడ ఉద్దేశించిన సందర్భములో మరియ గూర్చి ప్రయోగింపబడిన అదే పదమై యున్నది.

**గనుక** అనే పదమును "ఎందుకనగా" అని అనువదింపబడవచ్చు (కొన్ని NASB కూర్పుల మార్జిన్‌లలో గమనింపబడుచున్నట్టుగా), మరియు (వర్తమానకాల అసమాపక క్రియ దృష్ట్యా) "... చుండగా" అని చేర్చబడవచ్చు. ఇటువంటి అర్థవివరణతో కూడ, ఇచ్చుట వర్ణింపబడిన వాని భవిష్యత్తు పరిణామము అంత వెలుగుమయమైనదిగా లేదు.

ఇచ్చుట చర్చింపబడుచున్న ఆత్మలు "వెనుదిరుగుటకు" ప్రయాసపడుచుండిన వారు కారు; వారు పూర్తిగా విశ్వాస భ్రష్టులైనవారై యుండిరి. ఈ ఇరువురి మధ్యగల తేడా స్పష్టంగా గుర్తింపబడవలెను. విశ్వాస భ్రష్టుడు "శాపగ్రస్తుడుగా" పరిగణింపబడవలెను

(గలతీయులకు 1:8, 9).

ఇతడు ఎందుకింత నిరీక్షణలేనివాడై యుంటున్నాడు? ఎందుకనగా, వాడు మారుమనస్సు నొందలేనంతగా వాని హృదయం కఠినపరచబడునట్లు వాడు అనుమతించాడు. ఇటువంటివారు శిక్షావిధికి అర్హులు ఎందుకనగా వారు కేవలము క్రీస్తునందు విశ్వాసముంచుటలో విఫలులైనవారు కారు, గాని వారు లోకము యెదుట ఆయనను అవమానపరచారు. వారి విశ్వాస భ్రష్టత మన ప్రభువు సిలువవేయబడుట గూర్చి ఒక హేళనయై యున్నది. ఇటువంటి హృదయకాఠిన్యముగల పాపులలో నుంచి వారిని మరల మార్చగల ఆయన శక్తులను దేవుడు తొలగిస్తాడు.[27] తిరుగుబాటుదారులు మందలో నిలిచియుండునట్లు అనుమతించుట వలన రక్షకుడు బాహాటంగా అవమానపరచబడుటకు అవకాశము కల్పింపబడుతుంది. సిలువ మీద వ్రేలాడుచుండిన యేసును అపహసించినవారి ప్రక్కగా వీరును నిలిచియుందురు. అవిశ్వాసులైన క్రైస్తవులు క్రీస్తును అక్షరాలా మరొక పర్యాయం సిలువవేయజాలరు ఎందుకనగా ఆయన పరలోకమందు సింహాసనాసీనుడై యున్నాడు, కాని వారి చర్యలు ఆయన మ్రానున వ్రేలాడదీయబడునట్లు ఆయనను మేకులతో దానికి కొట్టుచున్నంతగా అపహసించుచున్న దానితో పోల్చబడవచ్చు.

మారుమనస్సు నొందడమనేది పరిశుద్ధుని జీవితంలో ఒక సహజమైన మరియు దైనందిన సంభవమై యుండవలెను. అతడు మహాపరాధము చేసాడు, పొరపాటు చేసాడు, లేదా మరొకరి పట్ల అన్యాయముగా ప్రవర్తించాడని ఎంతటి అల్పమైన సూచన అగుపించినా, వెంటనే ఈ పరిశుద్ధుడు, "దయచేసి నన్ను మన్నించాలి. మిమ్ములను అభ్యంతరపర్చాలని లేదా మీ మనస్సు నొప్పించాలని నేను భావించలేదని" చెప్పడం పొరపాటే, మరియు ఇట్టి ఒప్పుకోలు మనఃపూర్వకమైనదై యుండవలెను. వెనుదిరిగిన కఠినహృదయుడు వాని ప్రభువు పట్ల ఇటువంటి స్ఫూర్తిని ప్రదర్శించడు; వాడు చేసిన పాపముల విషయమై వాడు శోకించలేనంతటి పరిస్థితికి వాడు చేరుకున్నాడు. వాడు శిక్షావిధి నుంచి తప్పించుకొనగోరినప్పటికిని, వాడు తప్పించుకొనజాలడు.

ప్రాచీన సంఘంలో కొందరు బోధించినట్టుగా, వెనుదిరిగిన ఏ పాపియైనను మారుమనస్సు నొందడానికి యిక అవకాశలే లేవని సూచించడం, అది అతిశయోక్తి అవుతుంది. అది 1 యోహాను 1:7–10లోని వాక్యమును ఉల్లంఘిస్తుంది మరియు దేవుని బిడ్డ కంటె పరదేశియైన పాపి నిమిత్తమై ఎక్కువ కనికరము అందుబాటులో ఉన్నదని అర్థమిస్తుంది. నిజముగా, పాపము నుంచి తప్పించుకొనిన తరువాత మరల పాపము చేత జయింపబడినవాని "కడవరి స్థితి మొదటి స్థితి కంటె మరి చెడ్డదైనదై యుండును" (2 పేతురు 2:20–22). ఇటువంటివారు ఎన్నడును క్రీస్తునంగీకరించనట్లయితే, వారు "మొదట్లో" ఎన్నడును తప్పించుకొనలేదు గనుక వారికి "కడవరి స్థితి" అంటూ ఉండదు.

క్రైస్తవులు కోలుకొనడానికి నిరీక్షణయే లేనంతగా తప్పిపోగలరా? అది "వారు మారుమనస్సు నొందునట్లు వారిని మరల నూతనపరచుట అసాధ్యమా?" ఈ పదజాలము చాలా బలమైందిగా ఉన్నదని కొందరు భావించారు గనుక దానిని "అది కష్టము" అను మృదువైన మాటలనుగా మార్చారు.[28] ఇవే మాటలను ఇతరులైతే ఇంకా ఎక్కువ మృదువైన వాటిగా మార్చారు, "అసాధ్యము" అనే మాటలకు "మానవ రీత్యా" అని చేర్చారు, అప్పుడీమాటలు, "ఏ మానవుడైనను అట్టివాడు మారుమనస్సు పొందునట్లు మరల

నూతనపరచజాలడు, కాని దేవుడు ఆ పని చేయగలడని" అర్థమిస్తాయి. ఏది ఏమైనా, గ్రంథ పాఠంలో "మానవ రీత్యా" అనే భావన లేదు; ఈ వాక్యభాగముతో అసమర్థనీయముగా వ్యవహరించుట వలన హెచ్చరిక యొక్క అసలు వాస్తవము కోల్పోబడుతుంది. ఒకప్పుడు యథార్థంగా క్రీస్తునంగీకరించిన తరువాత నిజముగా విశ్వాస భ్రష్టుడైనవాడు[29] మరల ఎన్నటికిని వాని పూర్వ విశ్వాసంలోనికి వెనుదిరుగనంతటి హృదయకాఠిన్యుడు కాగలడని గ్రంథ పాఠము నిర్దిష్టంగా నిర్ణయిస్తుంది. ఇది ప్రేరేపింపబడిన రచయిత చేత ఘోషింపబడింది గనుక దైవికము మరియు మానవ దృష్టికోణంలో ఇది నిజం! ఇచ్చట వర్ణింపబడిన ఇటువంటి వారికి నిజమైన అనుతాపం కలుగుట అసాధ్యం.

"అసాధ్యము" అనే మాట, ఒంటె "సూది బెజ్జములో దూరునట్లు చేయుట" వలె, మానవుని చేత కాదు కాని, దేవుని చేతనే సాధింపబడగల విషయముగా అర్థమిస్తుందని కొందరు భావిస్తారు (మార్కు 10:25-27).[30] విశ్వాస భ్రష్టులు మారుమనస్సు నొంది మరల నూతనపరచబడునట్లు వారిని తోటి క్రైస్తవులు చేయజాలరని మాత్రమే మనము అధ్యయనము చేయుచున్న గ్రంథ పాఠము అర్థమిస్తుందని ఇతరులు భావిస్తారు. హెబ్రీ పత్రికలో వాడబడుతున్న "అసాధ్యము" అనే మాటను ఇంకా లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరమున్నది. దేవుడు అబద్ధమాడుట *అసాధ్యమని* (6:17-18), జంతు బల్యర్పణలు పాపములను తీసివేయుట *అసాధ్యమని* (10:4), విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యమని (11:6) హెబ్రీ పత్రిక సెలవిస్తుంది. తప్పిపోవుట నిజమైన అపాయమై యున్నది, అది "సిద్ధాంతపరమైన అసాధ్యము" కాదు. ఇట్టి విశ్వాస భ్రష్టత దాని స్వభావంలో సంపూర్ణమైనదై యున్నది, ఏలయనగా వాని పాపమును అంగీకరించి అనుపాతం పొందే క్రైస్తవుడు దేవుని యొద్దకు తిరిగి రాగలడని మనము మరొక చోట చదువుచున్నాము (1 యోహాను 1:7-10; 2:1, 2; గలతీయులకు 6:1, 2). యోహాను 21:15-19 మరియు లూకా 24:54-62లో వ్రాయబడిన పేతురు పరిస్థితి గూర్చి యోచించండి.

మళ్ళీ తిరిగి రావడానికి పరిస్థితి ఒకటున్నది. పట్టువిడువక పాపములోనే నిలిచియుండువాడు దేవుని కృప సహితం వానిని చేరలేనంతటి పరిస్థితిలో తనను తాను ఉంచుకుంటున్నాడు. "పరిశుద్ధాత్మకు వ్యతిరేకమైన దూషణ" సందర్భములోగల ఇదే సత్యమును ఇతర వాక్యభాగములు బోధిస్తున్నాయి (మత్తయి 12:31, 32; మార్కు 3:28, 29 చూడుము).[31] ఈ నియమము హెబ్రీయులకు 10:26-29లో కూడ ధ్వనిస్తుంది.

**వచనములు 7, 8.** ఒకడు సువార్త వినినప్పుడు వానిలో ఏమి జరుగుతుందో విడమరచి చెప్పడానికి, సుపరిచితమైన వ్యవసాయ సంబంధమైన దృశ్యము ఉపయోగింపబడుచున్నది.

ఇచ్చట రెండు విధములైన **నేలల** మధ్యగల తారతమ్యము పోల్చబడుచున్నది - ప్రతి ఒక్క నేలలో ఒకే విధమైన మట్టి కలదు మరియు తాజాదనమును కలుగజేయు **వర్షపాతము** కూడ ఒకే విధముగా నున్నది - అవి ఒకే విధమైన **పైరులను** ఫలించుట లేదు. ఒక నేలలో **ముండ్ల తుప్పలును గచ్చ తీగెలును** మొలుచునట్లు ఏదో ఒక విషయం కారణమగుచున్నది. అదే విధంగా, క్రైస్తవులు ఒకే విధమైన ఆశీర్వాదములు పొందవచ్చు, అట్లయినను కొందరు కృపలో ఎదుగుతుంటారు, ఇతరులు పాపములో మరల పడిపోతుంటారు. **దేవుని నుంచి పొందిన ఆశీర్వాదము** పట్ల ప్రతిస్పందించు విధానం విషయమై ప్రతి ఒక్కరు బాధ్యులై

యున్నారు. దేవుడనుగ్రహించు ప్రత్యేకార్హతలకు వాడు మరి ఎక్కువ యోగ్యుడై యుండునట్లు వాని నైతిక శీలమును మార్చుకొనకుండానే వాడు వాటిని ఆనందంగా అనుభవించడం, అది ఎంతటి ధిక్కారమై యుండును కదా! 4-6 వచనములలో పేర్కొనబడిన ఆశీర్వాదములు పొందువారు, అటుతరువాత వాటిని అనుగ్రహించిన ప్రభువునే తృణీకరించినప్పుడు, వారు శిక్షావిధికి గాక ఇతరమైన మరి దేనికిని అర్హులు కారు.

యెషయా 5:1-10 మరియు యిర్మీయా 2:21లో మనుష్యులు మొక్కలతో పోల్చబడుతున్నారు. ఫలించు నేల మరియు ప్రజలు బహుగా ఫలించునట్లు దేవుడు దీవిస్తాడు. ఇది యేసు యోహాను 15:2లో ఉపదేశించిన బోధను గుర్తుకు తెచ్చుచున్నది: "నాలో ఫలింపని ప్రతి తీగెను, ఆయన తీసి పారవేయును; ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని, దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును."

వ్యవసాయదారుడు ఎంతో శ్రమించినప్పటికిని, కొన్ని నేలలు నిరర్థకమవుతాయి గనుక **కాల్చివేయబడుటకే** తగిన కలుపు మొక్కలు గాక ఇతరమైన మంచి ఫలములను దేనినైనను ఫలించవు. ఫలించని విశ్వాస భ్రష్టుని విషయంలో కూడ ఇదే జరుగుతుందని యేసు సెలవిచ్చాడు (యోహాను 15:5, 6). అది అక్షరార్థమైన సంభవముగా పరిగణింపబడునంత సర్వసామాన్యమైన విషయమగునట్లు ఫలించని తీగెలు కాల్చివేయబడుననే విషయం నొక్కివక్కాణింపబడుచున్నది.[32]

## దైవికమైన వాగ్దానముల గూర్చిన అభయము (6:9-20)

### 6:9-12

**9అయితే ప్రియులారా, మేమీలాగు చెప్పుచున్నను, మీరింతకంటె మంచిదియు రక్షణకరమైనదియునైన స్థితిలోనే యున్నారని రూఢిగా నమ్ముచున్నాము. 10మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారము చేసి యింకను ఉపచారము చేయుచుండుట చేత తన నామమునుబట్టి చూపిన ప్రేమను మరచుటకు, దేవుడు అన్యాయస్థుడు కాడు. 11-12మీరు మందులు కాక, విశ్వాసము చేతను ఓర్పుచేతను వాగ్దానములను స్వతంత్రించుకొను వారిని పోలి నడుచుకొనునట్లుగా మీలో ప్రతివాడును మీ నిరీక్షణ పరిపూర్ణమగు నిమిత్తము మీరిదివరకు కనుపరచిన ఆసక్తిని తుదమట్టుకు కనుపరచవలెనని అపేక్షించుచున్నాము.**

దేవుని నుంచి దూరమగుటలో గల అపాయము గూర్చి తన పాఠకులను హెచ్చరించిన మీదట, 3వ అధ్యాయంలో వలె, రచయిత తన సందేశాన్ని యింకా ఎక్కువ నిర్మాణాత్మకమైన దిశగా మళ్లిస్తున్నాడు. 6వ వచనంలో పేర్కొనబడిన విశ్వాస భ్రష్టులు దేవుని కుమారుణ్ణి ఆశ్చర్యజనకరమైన దృశ్యంగా చేయుచున్నట్లయితే, 6:9-12లో సంబోధింపబడినవారు దీనికి వ్యతిరేకమైనది చేయుచుండిరి. ఆయన నామము పట్ల వారు ప్రేమతోను స్తుతిసంకీర్తనములతోను ప్రతిస్పందించారు. ఈ విభాగంలో ఇయ్యబడిన మందలింపులను ప్రతి క్రైస్తవుడు మనస్సున పట్టించుకొని బాగా బాధపడాల్సిన అవసరమున్నది.

**వచనము 9.** తన పాఠకులు ఉన్నతమైన లక్షణములను వెంటాడుచుండవలెనని రచయిత ఆశించాడు. ఆత్మసంబంధముగా ఎదుగుటకు, వారు తమ మనస్సులను **రక్షణకరమైన**

**విషయములపై** కేంద్రీకరించవలసి యుండింది.

**మేము** అనే మాటను, రచయిత (2:1, 3-4; 3:6లో వలె) తరచుగా తన పత్రికల గ్రహీతలలో తనను తాను కూడ కలుపుకున్నాడు మరియు 4వ అధ్యాయంలోని ప్రతి "మనము"/"మేము" విషయంలో గమనింపబడుచున్నట్టుగా, కొన్ని పర్యాయాలు సకల క్రైస్తవులను సహితం కలిపాడు. కొన్ని పర్యాయములు "మనము"/"మేము" అనేది ప్రసంగీకుడు తననుతాను మరియు తన శ్రోతలను కూడ కలుపుకొని చెప్పడానికి (బహుశా 2:5; 5:11; 9:5లో వలె) వాడబడినట్లు అగుపిస్తుంది. ఇతర సమయాల్లో గ్రంథకర్త తనతో కూడ ఈ పత్రిక వ్రాయబడుటలో సహకరించుచుండిన ఇద్దరు లేదా అంత కంటె ఎక్కువ మందిని కలుపుకొనుచుండవచ్చు. ఇది 2:5 మరియు 13:18లో నిజమై యుండవచ్చు. 6:9లో గ్రంథకర్త తనను గూర్చే మరియు కనీసం మరొక వ్యక్తి గూర్చి చెప్పుచున్నట్టు అగుపిస్తుంది.

గ్రహీతలను **ప్రియులారా** అని ఈ ప్రబంధము పిలువడం ఇదే మొదటిసారి. ఈ పదము సాంప్రదాయికమైన మర్యాదను మించిన భావముగలదై యున్నది; గ్రంథకర్త వారి యెడల కలిగియుండిన యథార్థమైన హృదయవెచ్చదనాన్ని వ్యక్తము చేయుచుండెను. వారు తమ ప్రేమను పరిశుద్ధుల పట్ల ప్రదర్శించిన తీరునుబట్టి (వచనము 10), "ప్రియులారా" అనే ఇట్టి వర్ణనకు వారు యోగ్యులే. **ఈలాగు** అని గ్రంథకర్త వారిని సంబోధించుచున్నప్పటికిని, కఠినమైన భాషలో (6:4-6), పొంచియుండిన అపాయముల విషయంలో వారు అప్రమత్తులగునట్లు ఆయన అనురాగ పూర్వకంగా ఇలా చేసాడు. రోమా పట్టణంలోని తన తోటి సహోదరులు "కేవలము మంచివారని" పౌలు ఒప్పింబడినట్టుగానే (రోమీయులకు 15:14), హెబ్రీ క్రైస్తవుల మంచి లక్షణముల గూర్చి సంబంధిత రచయిత **ఒప్పింపబడ్డాడు/ రూఢిగా నమ్ముతున్నాడు**.

ఈ క్రైస్తవులు ఎదుగవలసిన విధంగా ఎదుగునప్పటికిని, యింకను రక్షింపబడిన స్థితిలోనే ఉండిరని "రక్షణకరమైనదియునైన" అనే పదజాలము తెలియజెప్పుతున్నది. రక్షణ సంపాదించుకొనిన మీదట, వారు యథార్థమైన విశ్వాసమును కాపాడుకొనుచు దేవునికి లోబడవలెనని కోరుచుండిరి. ఏది ఏమైనా, 6:4-6లో నివేదింపబడిన బాధకలించే మనోగత దృశ్యము తరువాత, వారికి ప్రోత్సాహము అవసరమై యుండింది.

"రక్షణకరమైనదియునైన విషయములు" అనగా, ఫలభరితముగా నుండుట మరియు విశ్వాసములో ఎదుగుచుండుట వంటి రక్షణ వలన సహజంగానే కలుగు లక్షణములని అర్థమిచ్చుచుండవచ్చు. మత్తయి 25:34-40లో వాగ్దానం చేయబడిన ప్రకారం పరోపకార బుద్ధికి గల ప్రతిఫలమును సహితం ఇది సూచింపవచ్చు. క్రియల వలన రక్షణ కలుగుతుందని మత్తయి 25 బోధింపకపోగా, నిత్యమైన ప్రతిఫలము యొక్క స్థాయిలను గ్రంథపాఠము సూచించుచున్నది. నిశ్చయంగా, విశ్వసనీయమైనవారు వారు చేసిన గొప్ప సేవకు ప్రతిఫలముగా గొప్ప బహుమానము పొందుదురు; లేదంటే, తలాంతుల గూర్చిన ఉపమానమునకు అర్థముండదు (మత్తయి 25:14-30). ప్రతి ఒక్కనికి "వాని వాని క్రియలచొప్పున" తీర్పు తీర్చబడును (రోమీయులకు 2:6; ప్రకటన 20:12 చూడుము).

**వచనము 10. దేవుడు అన్యాయస్థుడు కాడు** అనే మాటలు "దేవుడు

సంపూర్తిగా న్యాయవంతుడై యున్నాడని" చెప్పుచున్న శక్తిమంతమైన విధానమై యున్నది. మనము చేసిన మంచి **పనులను**, ఒక శిష్యుడుగా గిన్నెడు చన్నీళ్ళు ఇవ్వడమైనా సరే (మత్తయి 10:42), ఆయన జ్ఞాపకముంచుకుంటాడు. అట్లయినప్పటికిని, మనము సువార్త యెడల విధేయులము కానట్లయితే మంచి క్రియలు మనలను రక్షించనేరవు, సరికదా సువార్త యెడల మన ప్రాథమిక విధేయతను ప్రదర్శించిన తరువాత మనము క్రీస్తు నుంచి దూరముగా కొట్టుకొనిపోయినట్లయితే అవి మనలను రక్షింపజాలవు.

న్యాయవంతుడై యుండి, దేవుడు మన **దయగల** క్రియలను మరచిపోడు. ఇది కృపాకనికరములుగల ఆయన హృదయాన్ని మనకు చూపిస్తూ మనము ఆయన నీతిని అనుసరించవలెనని మనలను ప్రోత్సహించుచున్నది. ఆత్మసంబంధమైన మన ఎదుగుదల విషయంలో ఇది మనకొక ప్రోత్సాహమై యుండుటకు ఉద్దేశింపబడింది, కాని మనము సోమరులముగానే నిలిచియుండుటకు ఒక నెపముగా కాదు.

పాఠకులు పరోపకార పనులు చేయుచునే యుండిరని హెబ్రీ పత్రిక తన రుజువును తెలియజేస్తున్నప్పటికిని, దేవుని వాక్య అధ్యయనమును వారు అలక్ష్యము చేసారు (5:12). ఆ యా విషయాల్లో ప్రదర్శింపబడు ఆత్మసంబంధమైన కొరతను మంచి క్రియలు పూరిస్తాయని "క్రైస్తవులము" అని తమ్మును తాము పిలుచుకొను అనేకులు ఊహిస్తూంటారు. ఒకడు ఆచరణాత్మకమైన క్రైస్తవుడై యుండవచ్చు అట్లయినను వ్యక్తిగత వాక్య అధ్యయనము కొరవడుటనుబట్టి ఆత్మసంబంధముగా ఎదుగుచుండకపోవచ్చు. ఈ క్రైస్తవులు, పరిపూర్ణులు కానప్పటికిని, యింకను తప్పిపోలేదు. వారు **పరిశుద్ధులకు ఉపచారముచేసిరని** దేవుడు జ్ఞాపకమునకు తెచ్చుకొని, వారు యింకను ఉపచారము చేయుచుండిరని ఆయన ఎరిగియుండెను. వారు ఖైదులో ఉన్నవారిని సహితం కనికరించారు (10:34), ఇది వారి సొంత ప్రాణాలకే అపాయకరమైన పరిస్థితై యుండింది. ఈ విధమైన ధర్మకార్యములను చేయుట వారు మానివేసినట్లయితే, వారు విశ్వాస భ్రష్టులగుటకు అవకాశములు మెండుగా ఉండినవి.

ఇతరుల యెడల చూపింపబడు ప్రేమ **ఆయన నామము యెడల చూపింపబడిన ప్రేమ అవుతుంది**. "నామము" అనే మాట క్రీస్తుకే ప్రతినిధియై యున్నది మరియు దేవత్వము విషయంలో యూదుల చేత, దేవుని పేరును అరుదుగా ఉచ్చరించుచుండినవారి చేత తరచుగా ప్రయోగింపబడింది. ఈ క్రైస్తవులు ప్రభువు ఉపదేశముల దృష్ట్యా వారి పరోపకార పనులు చేయుచుండిరి. వారు వ్యక్తిగతముగా "యింకను ఉపచారము చేయుచుండిరి" (*diakoneō*) మరియు ఇతరుల బాధల్లో పాలుపంచుకొనుచుండిరి. క్రీస్తు శరీరములోని సభ్యులు ఒకరితో నొకరు శ్రమల్లో పాలిభాగస్థులై యుండవలెనని వారిని విన్నవించుకున్నాడు (1 కొరింథీయులకు 12:26).

ప్రత్యేకించి "విశ్వాస గృహమునకు చేరినవారికి" సహాయం అందించుటలో శ్రద్ధ వహింపబడవలసి యుండింది (గలతీయులకు 6:10). యెరూషలేములో ఆది సంఘం ఆరంభమైనప్పుడు నిశ్చయముగా ఇది వారికొక ప్రత్యేక గుర్తింపునిచ్చిన లక్షణమై యుండింది (అపొస్తలుల కార్యములు 4:32–35). తొలి శతాబ్దమునాటి క్రైస్తవులు బీదలకు సహాయం చేయాలని ఆశించుచుండిరి (అపొస్తలుల కార్యములు 15:4; గలతీయులకు 2:10). ఈ వాక్యభాగము ఆధారంగా, ఇటువంటి చర్యలు సంఘమునకు ఒక ప్రత్యేక

గుర్తింపు నిచ్చుచుండిన లక్షణమై యుండుట కొనసాగుచుండినదని మనము చెప్పుకొనవచ్చు. రోగులను మరియు చెరసాలలో ఉన్నవారిని సందర్శించినవారిని ఆయన గౌరవించునని యేసు సెలవిచ్చాడు ఎందుకనగా వారు యేసు కొరకు ఈ పని చేయుచుండిరి (మత్తయి 25:36, 40).

శ్రద్ధ వహించుచుండిరని ఇచ్చట పేర్కొనబడిన విషయం "పరిశుద్ధుల" యెడల, అనగా, సజీవులై యుండిన క్రైస్తవుల యెడల చూపింపబడిన శ్రద్ధయై యుండింది. ఒకడు "పరిశుద్ధుడు" అని పిలువబడుటకు వాడు చచ్చిపోయినవాడై యుండాల్సిన అవసరం లేదు; "ప్రతిష్ఠింపబడినవాడు" అనేది ఈ మాట యొక్క సామాన్య అర్థమై యున్నది. పాత నిబంధనలో ఇశ్రాయేలీయులు దేవునికి ప్రతిష్ఠింపబడినవారై యుండిరి (కీర్తనలు 85:8; దానియేలు 7:21–27 చూడుము), మరియు ఇప్పుడు ఇదే పదం క్రొత్త నిబంధన క్రైస్తవులకు అన్వయింపబడుచున్నది.

**వచనములు 11–12**. అవసరములోనున్న వారి యెడల ఈ పాఠకులు ప్రదర్శించిన చింత వారి జీవితముల **తుదమట్టుకు కొనసాగవలసినదై** యుండింది. ప్రభువు చెంత నుంచి మనము సెలవులు తీసికొనలేము. మార్గములో మనము బాధలు అనుభవిస్తూ పరీక్షలు ఎదుర్కొనవలసి వచ్చినప్పటికిని, మనము ప్రభువుతో కూడ సాగించు నడకలో శ్రద్ధాభక్తులతో నిలిచియుండవలెను (హెబ్రీయులకు 12:6, 7).

ఇచ్చట పేర్కొనబడిన అపేక్ష ఆయన తన శిష్యులతో కూడ పస్కా భోజనము చేయవలెనని యేసు అనుభూతి చెందిన అదే విధమైన వాంఛయై యున్నది (*epithumeō*; లూకా 22:15). ఆ సంభవము గూర్చి మాటలాడుచు, ఇది ఆయన "మిక్కిలి ఆశపడుచుండిన" విషయమై యుండినదని సూచిస్తూ యేసు ఉద్ఘాటన నిమిత్తం పదమును పునఃరుక్తం చేసాడు.

గ్రంథకర్త కూడ ఈ పరిశుద్ధుల పట్ల కనికరము కనుపరుస్తున్నట్టు కనబడుచున్నది. "ఆయన వారిలో ఒక్కొక్కరిని పేరు పెట్టి పిలువగలిగియుండెననే మనోభావం ఏర్పడుతుంది."[33] ప్రాముఖ్యంగా ఒకడు ఎదుగగలుగుటకు సంబంధించిన మెట్ల గూర్చి పేతురు చెప్పిన అదే విషయాన్ని వారికి తెలియజెప్పాడు (2 పేతురు 1:5–11). వారు "యింకా ఎక్కువ శ్రద్ధాభక్తులుగలవారై యుండవలెనని" ఆయన శిష్యులను మందలించాడు (వచనము 10). క్రైస్తవ సద్గుణములను అభివృద్ధి చేసికొనుట ద్వారా, మనము దేవుని "పిలుపు," అనగా, రక్షణ విషయమై "నిశ్చయపరులమై" యుండవచ్చునని పేతురు చెప్పుతున్నాడు (2 పేతురు 1:10 చూడుము). వారి హామీ అంతకంతకు అధికమగుచుండుటకు బదులుగా దానిలో ఈ క్రైస్తవులు అంతకంతకు బలహీనులగుచుండినట్లు విశదమవుతుంది.

**పరిపూర్ణమగు నిరీక్షణ** కేవలము అక్కరగల భవిష్యత్తు గూర్చిన ఆలోచన కాదు, గాని దేవుని వాగ్దానముపై ఆధారపడియున్న విశ్వాసమైయున్నది (11:1 చూడుము). క్రొత్త నిబంధనలో, "నిరీక్షణ" అనగా "ఆత్మవిశ్వాసంతో కూడిన ఎదురుచూపై" యున్నది. యథార్థమైన నిరీక్షణ మరియు నిజమైన విశ్వాసం, సహనంతో కూడ జంటగా కలిసిమెలసి కదులుతుంటాయి. క్రీస్తునందున్న మన నిశ్చయత విశ్వాసమునుబట్టి పెరుగుతుంది. దేవుని ప్రత్యక్షత ఇట్టి నిరీక్షణగా పరిణమించు విశ్వాసమును మనలో సృష్టించింది. ఒకడు తనను తాను సంతోషపర్చుకోడానికి జీవించునప్పుడు వాస్తవమైన హామీ కలిగియుండజాలడు; ఇటువంటి జీవితంలో విశ్వాసంపై ఆధారపడియున్న నిరీక్షణ లేదు. "ప్రేమ" (వచనము 10),

"నిరీక్షణ" (వచనములు 11-12), మరియు విశ్వాసము (వచనములు 11-12) పౌలు 1 కొరింథీయులకు 13:13లో నొక్కివక్కాణించిన త్రికం (ముఖ్యమైన మూడు విషయాలు) అయియున్నది.

దేవుని వాక్యమును గూర్చిన జ్ఞానములో ఎదుగుట మన రక్షణ గూర్చిన సంపూర్ణ నమ్మకమునకు మన హృదయములను తెరువగల తాళపుచెవియై యున్నది. పరిశుద్ధులముగా జీవించుటకు వర్తింపజేయబడు **ఓర్పు** ద్వారా మాత్రమే "పరిపూర్ణ హామీ" మనదై యుంటుంది. పరలోకమును వాని ప్రతిఫలముగా పొందడానికి ఒకడు అత్యాసక్తితో ఆశిస్తూ ఎదురుచూచునప్పుడు (హెబ్రీయులకు 11:6). ఇటువంటి హామీ వాని సొత్తై యుంటుంది మరియు అది ప్రదర్శింపబడుతుంది. నిశ్చయతతో కూడిన ఈ నిరీక్షణ అంకితభావంతో కూడిన విశ్వాసంలో ఒక భాగమై యున్నది. మనము దేవుని చిత్తమును తెలిసికొనుటకును మరియు దానిని నెరవేర్చుటకును ఎడతెరిపిలేకుండా లేఖనములను అధ్యయనం చేయాల్సిన **అవసరమున్నది**.

రక్షణ గూర్చిన నిశ్చయతను సంపాదించుకోడానికి, వారు **మందులు** లేదా సోమరులు కాకూడదని హెబ్రీ క్రైస్తవులకు తెలియజెప్పబడింది (*nōthros*; 5:11 చూడుము). ఈ మాట "మందకొడి" అనే అదే పదమై యున్నది. మందులు లేదా సోమరులై యుండుటకు బదులుగా, వారు విశ్వాసులైనవారిని, 11వ అధ్యాయంలో సవిస్తరంగా వర్ణింపబడినవారిని **పోలి నడుచుకొనవలసినవారై** యుండిరి. పౌలు చేసిన ఘోషణలను సహితం ఇది గుర్తుచేయుచున్నది (1 కొరింథీయులకు 11:1; ఎఫెసీయులకు 5:1; 1 థెస్సలొనీకయులకు 1:6; 2:14 కూడ చూడుము). ఆయన సరిగ్గా "అనుకరించువారు" అని అర్థమిచ్చు అదే పద రూపమును ప్రయోగించాడు, దీని నుంచే "అనుకరించు," "అనుకరణ," మరియు "ముఖాభినయం" అని అర్థమిచ్చు పదములు ఉత్పన్నమయ్యాయి.

మృతిచెందిన విశ్వసనీయులు జీవములోనికి అదివరకే ప్రవేశించి దేవుని వాగ్దానములను స్వాస్థ్యముగా పొందారు. ఇది మృతిచెందిన లాజరు (లూకా 16:22, 25). మరియు యేసు అనగా, ఆయన మరణించినప్పుడు ఆత్మవిషయంలో "బ్రతికింపబడినవాని" విషయంలో (1 పేతురు 3:18) వాస్తవమై యుండింది. పాఠకులు వారి ముందర వెళ్ళిపోయిన వారిని అనుకరించుట కొనసాగినట్లయితే, దేవుని వాగ్దానముల నెరవేర్పుగా వారు కూడ అదే ప్రతిఫలము పొందుదురు. ఈ ప్రతిఫలమును వారు విశ్వాసము మరియు సహనంతో కూడిన ఓరిమి చేతను పొందుదురు, గనుక ఇదే సంగతి మన విషయంలో కూడ సత్యమే. దీర్ఘ సమయమునుబట్టి లేదా మార్గములో మోయాల్సిన భారమునుబట్టి మనము ఉక్కిరిబిక్కిరైపోకూడదు, ఏలయనగా మహిమలో మనకు గల ప్రతిఫలము యొక్క "భారము"తో పోల్చినప్పుడు అవి "చులకనయైనవై" యున్నవి (2 కొరింథీయులకు 4:17, 18).

విశ్వసనీయులు, విశ్వాసముతో మృతిచెందుచుండగా, **ప్రస్తుతం వాగ్దానములను** స్వతంత్రించుకొనుచుండిరి (*klēronomountōn*, వర్తమానకాల అసమాపక క్రియ). మరొక అవగాహన చొప్పున వారు "వాగ్దానము చేయబడిన దానిని పొందలేరు," ఎందుకనగా అంతిమ ప్రతిఫలమును వారు యింకను పొందలేరు (హెబ్రీయులకు 11:39-40). ఈ ప్రతిఫలము తుదమట్టుకు విశ్వసనీయులుగా నిలిచియుండువారికి మాత్రమే

అనుగ్రహింపబడుతుంది. విశ్వసనీయులు "ఎన్నటికిని నశించరు" ఎందుకనగా వారు ఎడతెరిపిలేకుండా ఆలకించారు మరియు విశ్వసించారు (యోహాను 10:27, 28). శాశ్వతంగా రక్షింపబడి యుండగోరువారు రక్షకుని సర్వమునందు లక్ష్యముంచుచు శ్రద్ధగా ఆలకించుచునే యుండవలెను.

దేవుని వాగ్దానములు "నైతిక ధైర్యం" లేదా "ప్రజల పట్ల దీర్ఘశాంతముతో కూడిన సహనము" అని అర్థమిచ్చు **ఓర్పు** (*makrothumia*) చేత స్వతంత్రించుకొనబడుతుంది. "ఓర్పు"నకు గల సామాన్య పదము *hupomonē*, శోధనబాధలను మరియు కష్టనష్టములను సంతోషముతో కూడిన వైఖరిని ప్రదర్శిస్తూ సహించుట అని అర్థమిచ్చుచున్నది. విశ్వాసముతో కూడిన పట్టుదల లేకుండా ఒకడు స్వాస్థ్యమును స్వతంత్రించుకొనడు.

వారసుడు నిరీక్షణగలవాడై యుంటాడు; వాడు స్వాస్థ్యమును పొందినప్పుడు, వాని నిరీక్షణ నెరవేరుతుంది. ఇది 1:14లోని గత విషయాలను జ్ఞప్తికి తెచ్చునదై యున్నది, అది "రక్షణను స్వాస్థ్యముగా పొందనైయున్నవారి గూర్చి" చెప్తుతుంది.[34] "తన ప్రజలను 'వారి పాపముల నుంచి' (మత్తయి 1:21), వారి పాపములలో కాదు, రక్షించుటకు క్రీస్తు ఈ లోకమునకు వచ్చాడు. నరకమునకు సంబంధించిన బిడ్డగా జీవిస్తూనే, నేను పరలోకమునకు వెళ్తున్నాననే అభిప్రాయమును ఆహ్వానించుట కంటె ఘోరాతిఘోరమైనది మరి ఏ ఉహాగానమైనను కాదు."[35]

### 6:13-20

**13దేవుడు అబ్రాహామునకు వాగ్దానము చేసినప్పుడు తనకంటె ఏ గొప్పవానితోడు అని ప్రమాణము చేయలేకపోయెను గనుక 14తనతోడు అని ప్రమాణము చేసి – నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును నిశ్చయముగా నిన్ను విస్తరింపజేతును అని చెప్పెను. 15ఆ మాట నమ్మి అతడు ఓర్పుతో సహించి ఆ వాగ్దానఫలము పొందెను. 16మనుష్యులు తమకంటె గొప్పవానితోడు అని ప్రమాణము చేతురు; వారి ప్రతి వివాదములోను వివాదాంశమును పరిష్కారము చేయునది ప్రమాణమే 17-18ఈ విధముగా దేవుడు తన సంకల్పము నిశ్చలమైనదని ఆ వాగ్దానమునకు వారసులైనవారికి మరి నిశ్చయముగా కనుపరచవలెనని ఉద్దేశించినవాడై, తాను అబద్ధమాడజాలని నిశ్చలమైన రెండు సంగతులనుబట్టి, మనయెదుట ఉంచబడిన నిరీక్షణను చేపట్టుటకు శరణాగతులమైన మనకు బలమైన ధైర్యము కలుగునట్లు ప్రమాణముచేసి వాగ్దానమును దృఢపరచెను. 19ఈ నిరీక్షణ నిశ్చలమును, స్థిరమునై, మన ఆత్మకు లంగరువలెనుండి తెరలోపల ప్రవేశించుచున్నది. 20నిరంతరము మెల్కీసెదెకు క్రమము చొప్పున ప్రధానయాజకుడైన యేసు అందులోనికి మనకంటె ముందుగా మన పక్షమున ప్రవేశించెను.**

వారు మందులై యుండకూడదని హెబ్రీయులను మందలించిన తరువాత, రచయిత ఇప్పుడు వారి చరిత్రలోనే విశ్వాసము మరియు ఓర్పునకు సంబంధించిన అత్యంత గొప్పదైన ఉదాహరణమును వారికి గుర్తుచేయుచున్నాడు. అబ్రాహామును రెండవసారి పేర్కొనుచున్నాడు (2:16 చూడుము). దీని తరువాత, ఆయన పేరు ఇతోధికంగా అగుపిస్తుంటుంది. దేవుడు ఆదిలో ఇశ్రాయేలీయుల పితరునితో సలిపిన వ్యవహారములను ప్రస్తావించడం ద్వారా బహుశా రచయిత ఈ హెబ్రీ క్రైస్తవులను ధర్మశాస్త్రము నుంచి దూరముగా తీసికొని వెళ్లుచుండవచ్చు.

"సంతాపము" గూర్చిన వాగ్దానమును అబ్రాహామునకు ఇచ్చిన 430 సంవత్సరాల తరువాత ధర్మశాస్త్రము ఎలా అనుగ్రహింపబడిందో చూపించడం ద్వారా ఆయన ఇదే పని చేసాడు. విశిష్టమైన ఈ వాగ్దానము క్రీస్తు రాకడయందు నెరవేరింది (గలతీయులకు 3:16-19).

**వచనము 13. దేవుడు అబ్రాహామునకు ఇచ్చిన వాగ్దానము** ఆదికాండము 12:1-7; 15:5; 17:5-8; మరియు 22:15-18లో వ్రాయబడి యున్నది. ఆయనకివ్వబడిన వాగ్దాన నెరవేర్పును ఆయన అదివరకే పొందాడనేది అబ్రాహామును ఇచ్చటి సన్నివేశంలోనికి ప్రవేశపెట్టడంలో గల ఒక హేతువై యున్నది. ఇస్సాకును "మృతులలో నుంచి ... ఒక ప్రతి రూపముగా" (లేక "ఒక అలంకారముగా"; హెబ్రీయులకు 11:19; ASV). మరల పొందడంలో, అబ్రాహాము, "అత్యంత భావార్థముగా నున్న అవగాహన చొప్పున, 'వాగ్దానమును పొందాడని'" బ్రూస్ ఉజ్జాయింపుగా ఊహించుకున్నాడు.[36] అప్పుడు ఆయన "సంతాపము" గూర్చిన వాగ్దానము అభయమొసగినది. ఈ వాగ్దానంలో కొంత భాగము – క్రీస్తునందలి రక్షణయై యున్న విషయం (గలతీయులకు 3:26-29) – ఆయన మరణించు వరకు పొందలేదు. అబ్రాహాము, యూదు మరియు అన్యజనుల నేపథ్యంగల అనేకులతో కూడ, రక్షణ సంపూర్ణతను చిట్టచివరకు పరలోకమందు పొందును (మత్తయి 8:11 చూడుము).

విశ్వాసము గూర్చి క్రొత్త నిబంధన చర్చించు ప్రతిసారి, అబ్రాహాము పేర్కొనబడుతున్నాడు. దేవుని వాగ్దానము యెడల వానికిగల భక్తి చొప్పున అబ్రాహాముతో గుర్తించుకొను పాఠకుడు అబ్రాహాము మెల్కీసెదెకు పట్ల భవిష్యత్ అలంకారముగా కనుపర్చిన అణుకువను గుర్తిస్తాడు. ఈ అలంకారము విశ్వసనీయముగా క్రీస్తు పట్ల అనగా, నూతన "మెల్కీసెదెకు" పట్ల 7:1-10లో చెప్పబడుచున్నట్టుగా లోబడుటకుగల అవసరమునకు ప్రతినిధిగా నిలుచుచున్నది.

అబ్రాహామునకియ్యబడిన వాగ్దానము మరియు దేవుని ప్రమాణము ఆదికాండము 22:15-18లో వ్రాయబడి యున్నవి; మరొక సందర్భంలో దేవుడు అబ్రాహాముతో ఒక వాగ్దానమును రూఢిపర్చాడు. ఆ వాగ్దానమేమై యుండింది? ఆయన వ్యక్తిగతముగా దీవింపబడును, లెక్కింపబడజాలని వంశస్థులను కలిగియుండును, ఆయన సంతానము నుంచి మెస్సీయ ఉద్భవించును (గలతీయులకు 3:16), మరియు ఆ "సంతానము" ద్వారా ఆయన సమస్త విశ్వాసులకు తండ్రియై యుండును. సకల క్రైస్తవులు, క్రీస్తునందున్నవారుగా, ఇట్లు విశ్వాసంలో "అబ్రాహాము సంతానం," ఆయన "వంశస్థులు" అయ్యారు (గలతీయులకు 3:26-29).

ప్రమాణం అనవసరమైనదని అగుపిస్తుంది, కాని ఆ ప్రమాణము కేవలము మానవులకు అత్యావశ్యకమై యుండిన ఒక అవసరమునకు సర్దుబాటుగా ఇవ్వబడినదని ఫిలో చెప్పినప్పుడు ఆయన యుక్తముగా చెప్పినవాడై యుండవచ్చు.[37] బహుశా అబ్రాహామునకు దేవుని ప్రమాణమొసగిన అభయం అవసరమై యుండవచ్చు. దేవుడు అబ్రాహామునకు వాగ్దానం చేసిన దానిలో అధిక శాతం భవిష్యత్తు కోసమై యుండింది. వాగ్దానము నెరవేరుటలో జరిగిన జాప్యం, అబ్రాహాము తన విశ్వాసమును కాపాడుకొనునట్లు సహాయపడు ప్రమాణము కొరకైన అవసరమును తీవ్రతరం చేసియుంటుంది.

**వచనములు 14, 15. నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును, నిశ్చయముగా**

**నిన్ను విస్తరింపజేతును** అని దేవుడు సెలవిచ్చాడు (వచనము 14). పాత నిబంధన వాగ్దానములోని హెబ్రీ భాష యొక్క అక్షరాక్షరత KJV ప్రతిబింబిస్తుంది: "ఆశీర్వదించుటలో నేను నిన్ను ఆశీర్వదించెదను" (ఆదికాండము 22:17). ఉద్ఘాటన నిమిత్తం "ఆశీర్వాదము" అనే పదము రెండు పర్యాయములు ప్రయోగింపబడింది మరియు అది నిశ్చయతను అదనంగా చేర్చుతుంది. వాగ్దానము అదివరకే నిశ్చయమైనదై యుండింది, దానికి దేవుని ప్రమాణం చేర్చబడటం మరింత నిశ్చయతను కలుగజేసింది. మానవులు ప్రమాణాలు చేయునప్పుడు, వారు తమ మాటను నిలబెట్టుకొనుటలో విఫలులైనట్లయితే శిక్షించగల అతీతమైన శక్తిని వారు విన్నవించుకుంటున్నారు. దేవుడు ఇలా చేయడు, ఎందుకనగా ఆయన విన్నవించుకోడానికి ఆయనకు అతీతమైనవారెవరును లేరు. ఈ విధంగా, దేవుడు తన ప్రమాణము చేయుటలో, ఆయన తన ఉనికినే 'తోడుగా' తీసుకొని ఆయన చేసిన వాగ్దానము నిలబెట్టుకొనబడుతుందని చెప్పడానికి ఆయన ప్రతిజ్ఞబూనాడు. మానవులు దేవుని పేరిట ఒట్టుపెట్టుకొనునప్పుడు, దేవుడు ఉన్నాడనియు, ఆయన ప్రతిఫలమిచ్చుననియు వారు నమ్మవలెను (హెబ్రీయులకు 11:6) మరియు ఆయనకు అవిధేయులైనవారిని ఆయన శిక్షించును; లేదంటే, ఇటువంటి ప్రమాణమునకు అర్థమే ఉండదు.

హెబ్రీ పత్రిక "వాగ్దానము" పత్రిక. ఈ పదము నామవాచక రూపంలోను మరియు క్రియా రూపంలోను 18సార్లు అగుపిస్తుంది, ఇది క్రొత్త నిబంధనలో ఇతర పుస్తకములన్నిటిలోకెల్ల ఎక్కువ.[38] సహనంతో ఓర్చుకున్న తరువాత, అబ్రాహాము దేవుడు చేసిన **ఆ వాగ్దానమును పొందాడు**. ఆదికాండము 12:1–3లోని వాగ్దానం అబ్రాహాము 75యేళ్ల ప్రాయంలో ఉన్నప్పుడు చేయబడింది. ఇస్సాకు తన తల్లి గర్భమున ధరింపబడి పుట్టుట ద్వారా ఆ వాగ్దానము నెరవేరుటను ఆయన చూడక మునుపు యింకా 24 సంవత్సరాలు గడిచాయి. ఇస్సాకును బలి ఇవ్వడానికి అబ్రాహాము ప్రయత్నించిన తరువాత, దేవుడు అబ్రాహామునకు తన ప్రతిజ్ఞను పునఃరుద్ధరించి, తనతోడు అని ప్రమాణం చేసాడు (ఆదికాండము 22:16). అబ్రాహాము తన మనుమలైన యాకోబు మరియు ఏశావుల జన్మమును చూచియుండవచ్చు. ఏది ఏమైనా విశ్వాసంతో ఆయన క్రీస్తు దినమును చూసాడు మరియు ఆనందించాడు (యోహాను 8:54–56). అబ్రాహాము ప్రదర్శించిన గొప్ప విశ్వాసము **ఓర్పుతో సహించి** అని వర్ణింపబడింది. అతనికి పరీక్ష ఎదురైన ప్రతిసారి ఆయన తన విశ్వాసమును బలపర్చుకున్నాడు (రోమీయులకు 4:20); కాని ఆయనకు అనుగ్రహింపబడిన వాగ్దానములలో అనేకము నెరవేరడానికి ఆయన మరణమునకు ఆవల వేచియుండాల్సిన పరిస్థితి ఉండింది. నెరవేర్పు అనేది ఒకవేళ వెంటనే జరిగియుండినట్లయితే, ప్రమాణం అవసరమయ్యేది కాదు.

భావి తరాలను చూచుటకు అతడు బ్రతుకుననియు, ఆయన తన శత్రువులను ఎదుర్కొనునప్పుడు కలిగే హాని నుంచి సహితం దేవుడు ఆయనను కాపాడుననియు, గొప్ప జనసమూహమునకే – శారీరకంగా మాత్రమే కాదు, కాని విశ్వాస విషయంలో కూడ, ఆత్మసంబంధమైన సంతానమునకు (గలతీయులకు 3:7, 26–29) – అతడు తండ్రియగుననియు దేవుడు చేసిన ప్రమాణం అబ్రాహామునకు అభయమొసగినది.

**వచనము 16. పరిష్కారము చేయునది** అని అనువదింపబడిన పదము *bebaiōsis*, 700 సంవత్సరాల కంటె ఎక్కువ కాలం, మనుష్యులు చట్టపరంగా ఒక అమ్మకమునకు

**హోమీ** ఇచ్చిన సందర్భములో వర్తింపజేయబడిన అధికార పదమై యుండినది.[39] మనము దేనినైనను కొనుగోలు చేయదలచినట్లయితే, మిగిలిన మొత్తమును కొంత కాలము తరువాత భవిష్యత్తులో చెల్లిస్తామను మన మంచి నమ్మకమును తెలియజేయడానికి తొలి గుర్తుగా కొంత నగదు చెల్లించవలసిన అవసరం ఏర్పడవచ్చు. మనము పూర్తి మొత్తమును చెల్లిస్తాము లేదా తొలి గుర్తుగా చెల్లించిన మొత్తాన్ని కోల్పోతామని చెప్పడానికి ఈ మొత్తము ఒక ప్రమాణముగా నిలుస్తుంది. మిగిలిన పూర్తి మొత్తమును చెల్లించనప్పుడు, తన మాట నిలబెట్టుకొనని వాడు శిక్షింపబడును.

ఇట్టి ప్రమాణములు గంభీరమైనవై ఉన్నవనియు, లావాదేవీలలో పాల్గొనువారందరు వాటికి కట్టుబడి యుండాల్సిన విషయములన్నియు సమస్త దేశవాసులు ఎంచారు. ప్రజలు వారు చేసిన ప్రమాణములను గంభీరముగా పరిగణించనప్పుడు, సంబంధిత చిత్తశుద్ధిలేమి ఎల్లప్పుడు నైతిక పతనమునకు ఒక సూచకమై యుండింది. వాగ్దానము చేయబడిన స్వాస్థ్యము గూర్చిన విషయం ఒక్కసారే ఎప్పటికీ పరిష్కరింపబడవలెనని దేవుడాశించాడు. ఆయన యొక్క వాగ్దానం మరియు ప్రమాణమునుబట్టి, సమస్త సందేహములు తుడుపుపెట్టబడుచున్నవి.

క్రీస్తు ఈ లోకములో జీవించిన నాటికి, యూదులు – ప్రత్యేకించి శాస్త్రులు మరియు పరిసయ్యులు – "అల్పమైన ప్రమాణములు" కట్టుబడి యుండాల్సిన విషయాలు కావని తెలియజెప్పే ఒక పద్ధతిని అభివృద్ధి చేసుకున్నారు. బహుశా వారు వారి విధానాలను వారి మనస్సుల్లోనే ఉంచుకొని యుండవచ్చు, కాని యేసు వారి మనస్సులను ఎరిగియుండెను గనుక ఇటువంటి అధ్యాయములబట్టి వారి వేషధారణను బయటపెట్టాడు (మత్తయి 23:16–22). "నా గడ్డము తోడు" లేదా "దేవుని ఆలయము తోడు" అనే మాటలు వారు కట్టుబడి యుండాల్సినవిగా పరిగణింపబడలేదు. ఒట్టుపెట్టుకున్నవాడు అబద్ధమాడుచున్నాడని నిందింపబడినట్లయితే, వాడు దోషి యని నిర్ధరించడానికి ఇద్దరు లేక ముగ్గురు సాక్షులు అవసరమయ్యారు (హెబ్రీయులకు 10:27, 28; ద్వితీయోపదేశకాండము 17:6; 19:15; మత్తయి 18:16; యోహాను 8:17, 18; 2 కొరింథీయులకు 13:1 చూడుము). ఈ పద్ధతికి తారతమ్యముగా, వారు సత్యమే పలుకవలెనని యేసు తన శిష్యులకు ఉపదేశించాడు, తద్వారా ఒట్టుపెట్టుకొనడము అనావశ్యకమైందని రుజువుచేసాడు (మత్తయి 5:33–37; యాకోబు 5:12). ఒట్టుపెట్టుకొనడం గూర్చి యేసు చేసిన ఉపదేశము ఒకడు న్యాయస్థానములో సత్యము చెప్పునప్పుడు ఒట్టుపెట్టుకొనడమును నిషేధించ లేదు. ఆయన దేవుని కుమారుడైతే ఆ విషయాన్ని పేరిట ఒట్టుపెట్టుకొనుచు తెలియపర్చవలెనని చెప్పబడినంత వరకు ఆయన తానే ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేదు (మత్తయి 26:63, 64).

**వచనములు 17–18.** హెబ్రీయులు **వాగ్దానమునకు వారసులై యుండిరి**, కాని **దేవుని** వాగ్దానములు క్రీస్తునందు వారివై యున్నవని వారు తెలిసికొనునట్లు వారికి ప్రత్యేకించి అభయమియ్యబడవలసిన అవసరముండింది. సకల క్రైస్తవులు క్రీస్తుతో కూడ "తోటి వారసులు" అయియున్నారు, అనగా వారు ఆయనతో కూడ సమాన వారసులని అర్థం (రోమీయులకు 8:17). అబ్రాహాము యొక్క వారసత్వపు సంక్రమణ యూదులకు మాత్రమే కాదు, కాని క్రీస్తునందు విశ్వాసముంచిన అన్యజనులకు కూడ అన్వయించింది. దేవుడు తన

ప్రజల కోసం వేసిన అంతిమ ప్రణాళిక ఎన్నడును మారదు. కాబట్టి, ఆయన మనకిచ్చిన వాగ్దానములు **మారనివై**, లేక "స్థిరమైనవై" (KJV) యున్నవి.

దేవుని వాగ్దానములలో కొన్ని షరతులతో కూడినవై యున్నవి; గనుక మనము ఆ షరతుల ప్రకారం నడుచుకొనుటలో విఫలులమైనట్లయితే అవి నెరవేరకపోవచ్చు. అలాగైతే, నిబంధనకు గల హామీ ఏమి? హామీ ఇచ్చువాడు దేవుడే అని నమ్మవచ్చు. మానవ సంబంధమైన ఏ షరతులు లేనప్పుడు మనము దేవుని వాగ్దానముల నెరవేర్పుపై ఆధారపడవచ్చు. ఉదాహరణ మన చర్యలతో నిమిత్తమేమియు లేకుండానే, ఈ లోకం అంతం కాబోతుంది.

ఆయన చిత్తమునకు సంపూర్ణముగా సరిపడు సామరస్యముతో, ఆయన చేసిన వాగ్దానము చొప్పున ఆయన విశ్వసనీయమైనవాడుగా నిలిచియుండునని అబ్రాహామునకు అభయమియ్యడానికి దేవుడు **రెండు సాక్ష్యములను** సమకూర్చాడు. దేవుని యొక్క మారని వాగ్దానమునకు ఆయన యొక్క మారని "తోడు" చేర్చబడింది; ఈ విధంగా ఆయన వాగ్దానము మరియు ఆయన తోడు **మారని రెండు విషయాలై** యున్నవి.

**దేవుడు అబద్ధమాడుట అసాధ్యము** లేక ఆయన స్వభావమునకు పొంతనలేని దేనినైనను చేయడం అసాధ్యము; కాని అవసరమైతే, ఆయన స్వభావముతో పొంతనగల దేనినైనను ఆయన చేయగలడు మరియు చేస్తాడు. ఆయన విశాల విశ్వమును సృష్టించగలడు లేక మృతులను లేపగలడు, కాని ఆయన అబద్ధమాడడు లేదా తానే ఎరుగననలేడు (2 తిమోతి 2:13). ఆయన తన 'తోడు'ను ఉల్లంఘించినట్లయితే, ఆయన అస్తిత్వమునకే సంబంధించిన నియమములు ఉల్లంఘింపబడును. అప్పుడు ఆయన మనమెరిగియుండి ప్రేమించు దేవుడై యుండడు.

దేవుడు అబద్ధమాడజాలడని ప్రాచీన ప్రపంచం సార్వత్రికంగా నమ్మింది. R. C. H. Lenski ఇలా రచించాడు, "(ఎవరైనా గాని) క్రీస్తు నుంచి ఎడముగ వెళ్లి మళ్లీ యూదు మతమును అవలంబించినట్లయితే వాడు తద్వారా: ఆయన వాగ్దానము నిజముగా ఆయన చెప్పిన దానికి సరిపడుట లేదనియు, ఆయన 'తోడు' కూటసాక్ష్యమనియు దేవునిని రెట్టింపు అబద్ధికునిగా చేయుచున్నాడు."[40]

**ప్రాచీన కాలంలో హత్య చేసినవాడు ఆశ్రయపురమునకు** పారిపోయినట్లే (సంఖ్యాకాండము 35; యెహోషువ 20), లేక నావికుడు కాపుదలనిచ్చు ఓడరేవులోనికి వెళ్లి పెనుతుఫాను నుంచి తప్పించుకొను విధంగా మనము దేవునియందు శరణాగతులమయ్యాము.[41] ప్రాచీన కాలమందలి ప్రజలు, నానా విధములైన భయాందోళనల నుంచి పారిపోవుచుండినప్పుడు, తరచుగా వారి గూడులను ఆశ్రయముగా చేసుకొనుచుండిరి. నూతన నిబంధన ప్రకారం, క్రైస్తవులు దేవుని నూతన ఆలయము యొక్క తెర వెనుక వారి భద్రతను కనుగొనుచున్నారు. క్రీస్తునందు, అనగా అచ్చోటికి అదివరకే ప్రవేశించినవాని యందు, మనకు సంపూర్ణ భద్రత కలదు. మనము "తెరలోపల" ప్రవేశించినప్పుడు (వచనము 19), మనము యేసు యొక్క హస్తములందు సురక్షితముగా నుందుము.

ఈ భద్రత సమస్త దాసత్వము నుంచి లభించుచున్న స్వతంత్రమైయున్నది. మనలో ప్రతి ఒక్కరము దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యుండు ఒకానొక సమయము, సందర్భమును రుచి చూస్తాము. కీర్తనలు 46:1, 2 ద్వారా అనేకులు ఎంతగానో

ప్రోత్సహింపబడుతున్నారు:

> దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు.
> అపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు.
> కావున భూమి మార్పునొందినను, నడిసముద్రములలో పర్వతములు మునిగినను ...
> మనము భయపడము.

మనము ప్రస్తుత లోకములో నుంచి, త్వరలోనే అదృశ్యం కానున్న లోకంలో నుంచి, పారిపోవుచున్న శరణార్థులవలె ఉన్నాము. పరలోకంలో ఉన్నది మన అభయాలయమై యున్నది, అది ఐహిక గుడిలో లేదు. మన నిరీక్షణయే మనము ముందుకు సాగునట్లు చేయుచున్నది; "మన యెదుట ఉంచబడిన నిరీక్షణను" గూర్చిన విశ్వాసము, "ఉండబోవుచున్న పట్టణమును గూర్చిన నిరీక్షణ" (13:14) ద్వారా మనకు రుజువు కనబడుచున్నది.

మనకు **బలమైన ధైర్యము కలుగునట్లు ఏర్పాటు చేయవలెనని** దేవుడు ఆశించాడు. ఇచ్చట "ధైర్యము" అని ప్రయోగింపబడుతున్న పదము *paraklēsis*, అయియున్నది, ఇది "ఓదార్పు," "ఆదరణ," లేక "మందలింపు" అని కూడ అర్థమియ్యవచ్చు. సంబంధిత తలంపులన్నియును దేవుని వాగ్దానములో కలిసియున్నవి. మనకు ఈ వాగ్దానముల ద్వారా బలమైన ధైర్యము కలుగుచున్నది; మనము వాటియందు సురక్షితముగా నిలిచియుండగలము. ఏదైన ఒక శోధన నుంచి తప్పించుకొనగల మార్గమును వెదకడానికి, దాని కోసం వేచియుండటానికి, మరియు దానిని సానుకూలపర్చుకోడానికి మనము ఇష్టపడుచున్నట్లయితే, దేవుడు మనకు ఎల్లప్పుడు ఆ మార్గమును సమకూర్చును (1 కొరింథీయులకు 10:13).

**వచనము 19.** యోహాను 14:1, 2 వంటి వాగ్దానములపై కట్టుకొనబడిన **నిరీక్షణ, ఆత్మకు నిశ్చలమైన లంగరు** వేయబడిన ఓడ గురిలేకుండా కొట్టుకొనిపోజాలదు, అలాగే మనము కూడ. లంగరు బలమైనదైనట్లయితే, అది వంగదు లేదా విరుగదు; అది సురక్షితంగా కట్టబడినట్లయితే, జీవితమనే మన ఓడ పదిలంగా ఉంటుంది. మనము మహిమాన్వితమైన మన నిరీక్షణను కోల్పోయినట్లయితే, మనము సమస్తమును కోల్పోయినవారమవుదుము. ప్రాచీన ప్రపంచంలో ఈ లంగరు గూర్చిన సాదృశ్యము సర్వసామాన్యమైనదై యుండింది. సోక్రటీస్ యిలా సెలవిచ్చాడు, "ఒక ఓడ ఒక లంగరుపై ఆధారపడజాలదు, లేక ఒక జీవితం ఒక నిరీక్షణపై ఆధారపడజాలదు."[42] నావికుడు లంగరును సముద్రము అడుగుభాగమునకు దింపును, కాని క్రైస్తవుని లంగరు పరలోకమునందున్నది, అచ్చట **తెరలోపల** యేసు ప్రవేశించి యున్నాడు (6:19; 9:24 చూడుము). క్రీస్తే మన లంగరై యున్నాడు – "మీయందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడు" (కొలొస్సయులకు 1:27; 1 తిమోతి 1:1 చూడుము).

"మనము సురక్షితమైన ఓడరేవులోని స్థిరమైన భూగర్భములో లంగరువేయబడినవారమై యున్నాము" అని రచయిత చెప్పునని ఒకరు ఆశించియుండవచ్చు. దానికి బదులుగా, "అలంకారయుక్తమైన మంచి ఉపకరణముతో,"[43] ఆయన క్రీస్తు యొక్క ప్రధాన యాజకత్వమనెడు అంశమునకు మళ్ళుచున్నాడు.

**వచనము 20.** పాత నిబంధనలోని ఏ యాజకుడైనను, యేసు నడిపించగలిగినట్లుగా, ఆరాధించువారిని తెర వెనుక భాగమున గల స్థలంలోనికి నడిపించలేకపోయాడు, మరియు ఏ పాత నిబంధన యాజకుడైనను **యేసు** వలె **ముందుగా పంపబడినవాడై**

**యుండలేకపోయాడు**. *Prodromos*, అనే ఈ పదము, ఒక సైన్యానికి ముందు నడుచు ఒక స్కౌటు గూర్చి ప్రయోగింపబడింది. మనము “తెరవెనుక నున్న లోపలి గర్భగుడిలోనికి ప్రవేశించు ఒక నిరీక్షణ కలిగియున్నాము” (NRSV), ఆలయములోని అతి పరిశుద్ధ స్థలము పరలోకమందలి మహిమకు సంకేతమై యుండినదని ఇది సూచిస్తుంది (9:11, 12 చూడుము). యేసు మన నిమిత్తము తన రక్తముతో వెళ్లిన స్థలము అదే.

యేసు ఒకానొక దినాన మనలను ఆయనతో కూడ పరలోకము లోనికి తీసికొని వెళ్తాడు. ఇహలోక యాజకులు పరలోక సంబంధమైన దాని ఛాయ లోనికి మాత్రమే ప్రవేశింపగలరు. “తెర” అనేది భౌతికపరమైన మరియు అభౌతికపరమైన లోకములకు మధ్య గల చోటును సూచింపవచ్చు. లోకోత్తరమైన ప్రదేశము లోనికి ప్రవేశించిన క్రీస్తు, మనము కూడ ప్రవేశించునట్లు మన కొరకు “ఒక నూతన మరియు జీవముగల మార్గమును” తెరిచాడు (10:20–22). ఇట్టి వాగ్దానములు “నిశ్చలమును, స్థిరమునై” యున్నవి (వచనము 19) ఎందుకనగా దేవుడు సెలవిచ్చిన మాటలన్నియు ఎల్లప్పుడును “ఔను” అన్నట్టుగానే నిలిచియుంటున్నవని రుజువు చేయబడినవి. ఆయన కేవలము ఒకే ఒక్క విషయములో తప్పిపోయినట్లయితే, మనము ఆయనను అబద్ధికునిగా ఎంచుదుము మరియు ఆయనిచ్చు ఏ వాగ్దానము విషయములోనైనను ఆయనను నమ్మము.

బాప్తిస్మమిచ్చు యోహాను యేసునకు ముందుగా పంపబడిన వార్తాహరుడై యుండిన విధంగా, మనకు యేసులో, మన కొరకు మార్గము సిద్ధపరచి ఒక స్థలమును సిద్ధపర్చుచున్న వానిలో ఉన్నాడు (యోహాను 14:1–3, 6). “ముందుగా” పంపబడిన వార్తాహరుడు’ వసంత కాలములో మొలకెత్తు తొలి మొగ్గలను మరియు ద్రాక్షల గానుగలో పిండబడుచుండు తొలి పంటగా వచ్చిన ద్రాక్షాపండ్ల నుంచి రాలుచుండు తొలి చుక్కలను సూచింపవచ్చు.[44] ఈ పదము తరచుగా శత్రు శిబిరములను కనుగొనుటకును మరియు శత్రుసైన్యము చేపట్టు ఆకస్మిక దాడులను అరికట్టుటకును సైన్యానికి ముందుగా పంపబడిన అశ్విక దళమునకు చెందిన స్కౌటుల విషయంలో గ్రీకుల రచనల్లో వాడబడిందని Bruce చెప్తున్నాడు.[45] అతి పరిశుద్ధ స్థలము లోనికి తరచుగా అహరోను ప్రవేశించుచుండెడివాడు, కాని ఎన్నడును “ముందుగా పంపబడిన వార్తాహరుడుగా” కాదు. యేసే మన స్కౌటు; మార్గమును అత్యంత సరాళమైన దానిగా చేయడానికి ఆయన మన కంటె ముందుగా వెళ్లాడు.

యేసు మనకు “అడవుల గుండా ఒక నూతనమైన మరియు సురక్షితమైన మార్గమును సిద్ధపర్చువాడై” యున్నాడు గనుక బహు చక్కగా గుర్తింపబడి, అది కొన్ని పర్యాయములు కొండలు, బండ సందుల గుండా వెళ్లునదైనను, నిత్య గమ్యమునకు చేర్చు జాడ వెంబడి వెళ్లుచుండుట గూర్చిన అభయమును మనము కలిగియుండునట్లు ఆయన పరలోకములోనికి ముందుగా ప్రవేశించాడు. క్రీస్తు మరణించినప్పుడు, దేవాలయములోని తెర పైనుంచి క్రిందకు రెండుగా చిరిగినది, దీనిని దేవుడు మాత్రమే చేయగలడు (మత్తయి 27:51); గనుక మహిమలోనికి దారి ఇప్పుడు బహు చక్కగా మన కంటికి కనబడుతుంది.

**నిరంతరము మెల్కీసెదెకు క్రమము చొప్పున ప్రధాన యాజకుడైన యేసు** అను మాటలతో 20వ వచనం ముగియుచున్నది. (5:6, 10; 6:20; 7:1–15పై గల చర్చను చూడుము.)

## అదనపు అధ్యయనము కొరకు:

## బాప్తిస్మము (6:2)

వారి ప్రాథమిక బోధనలలో భాగముగా, యేసు ఆజ్ఞాపించిన బాప్తిస్మము పొందుట వెనుక గల ఉద్దేశమును క్రొత్త నిబంధనను సంఘ సభ్యులు అర్థం చేసుకున్నారు. రాజ్యములోనికి, లేక క్రీస్తు శరీరము లోనికి ప్రవేశించడానికి సహితం వారు ఈ విషయాన్ని తెలిసికొనవలసి యుండింది (1 కొరింథీయులకు 12:13). అది ఎన్నడు పునఃరావృతము చేయబడకూడని చర్యయై యుండిందనే విషయాన్ని వారెరిగియుండిరి. వారు దీనిని మర్చిపోకుండానే ఈ సత్యమును అధిగమించి ఎదుగవలసినవారై యుండిరి. మర్చిపోడానికి బాప్తిస్మము ప్రాణాధారమైనంతటి ప్రాముఖ్యతగల విషయమై యుండింది! ఆజ్ఞలలో అది చూపింపబడింది (అపొస్తలుల కార్యములు 10:48), "ప్రకటింపబడిన క్రీస్తు" (8:29–39) పట్ల విధేయత చూపించడమని సోదాహరణంగా వర్ణింపబడింది, క్రీస్తు శరీరములో సభ్యులై యున్నవారందరు బాప్తిస్మము పొందారని పత్రికలలో ప్రస్తావింపబడింది.[46] సిలువవేయబడిన క్రీస్తునే ప్రకటించుటలో భాగముగా అది బోధింపబడింది (అపొస్తలుల కార్యములు 8:35–39; 1 కొరింథీయులకు 2:2; అపొస్తలుల కార్యములు 18:8 చూడుము).

క్రైస్తవులు దీని ప్రాముఖ్యతను గ్రహించారు, గనుక వారు తిరిగి పాపపు పనులను పూనుకొనకుండునట్లు వారిని ప్రోత్సహించడానికి పౌలు చేయవలసి యుండినదెల్లా వారు "మరణము లోనికి బాప్తిస్మము" పొందినప్పుడు జరిగినదేమిటో వారికి గుర్తుచేయడమే (రోమీయులకు 6:3, 4). ఈ "మరణము" వారు క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందినప్పుడు చోటుచేసుకున్న వారి పాపముల మరణమై యుండింది. అది నోవహు రక్షణలో గమనింపదగు విశిష్ట సాదృశ్యము యొక్క నెరవేర్పై యుండింది (1 పేతురు 3:20, 21). నిశ్చయముగా, కొందరు బాప్తిస్మము గూర్చి ప్రస్తావించినట్టుగా, అది "బాహ్యంగా వ్యక్తము చేయబడు ఆంతర్యములోని అనుభవమును" మించినదని వారెరిగి యుండిరి. వారు క్రీస్తును ధరిస్తూ విశ్వాసము ద్వారా క్రీస్తులోనికి ప్రవేశించడానికి ఇదొక మాధ్యమమయ్యింది (గలతీయులకు 3:26, 27). బాప్తిస్మము గూర్చి ఆజ్ఞాపింపబడినంతగా అది క్రొత్త నిబంధనలో సుదీర్ఘముగా చర్చింపబడలేదు. బాప్తిస్మమిచ్చు యోహాను (మత్తయి 3:1–5), యేసు క్రీస్తు (యోహాను 4:1–3), మరియు అపొస్తలుల కార్యముల పుస్తకంలో వర్ణింపబడిన మతమార్పిడుల ప్రకారం బాప్తిస్మము విషయమై అనేకులు దానికి లోబడ్డారు. సంబంధిత ఆజ్ఞ, వారు "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందారని" (రోమీయులకు 6:3; గలతీయులకు 3:27) దానికి లోబడినవారందరు గ్రహించగలుగునంతగా సామాన్యమైనదై యుండింది, గనుక దాని పనితనము లేదా చర్య గూర్చి ఇంకా ఎక్కువగా చర్చించాల్సిన అవసరం ఏర్పడలేదు.

## అన్వయము

### సంపూర్ణులమగుటకు సాగిపోదము (6:1, 2)

ఆత్మలో అభివృద్ధి చెందడానికి పౌలు తిమోతికి ఒక సూత్రమును తెలియజెప్పాడు: "... నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరివలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని,

వాటియందు నిలుకడగా ఉండుము" (2 తిమోతి 3:14-15). మనము పూర్వస్థితికి దిగజారకుండునట్లు మనలను కాపాడుటకు అభివృద్ధియగుచుండు విశ్వాసము అవసరమై యున్నది. భక్తిభ్రష్టత నుంచి కాపాడబడుటకు, అట్టి అపాయమును గూర్చిన భయము చేత మనము ప్రోత్సహింపబడవలెను. దుష్టుల వంచనలకు తారతమ్యంగా, తిమోతి అదివరకే నేర్చుకొని రూఢిపర్చుకున్న విషయాల నుంచి అతడు ఎన్నడు తొలగిపోకూడదని పౌలు తిమోతిని పురికొల్పాడు. ఇంతకూ పౌలు మనస్సులో ఉండిన విషయాలేమిటి? పౌలు ఇంకా ఇలా చెప్పుతున్నాడు,

> క్రీస్తుయేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీవెరుగుదువు ... దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైనదై యున్నది (2 తిమోతి 3:14-17).

పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడిన లేఖనములు, లేక పవిత్ర రచనలలో, పాత మరియు క్రొత్త నిబంధనలు చేరియున్నవి. తిమోతి ఆత్మసంబంధముగా ఎదుగుచుండునట్లు అతడు ఈ రెండింటిని అధ్యయనము చేయుచుండవలసి యుండింది. కనీసం పౌలు వచ్చి అతనికి సువార్తను ఉపదేశించినంత వరకు, యౌవనుడైన తిమోతికి క్రొత్త నిబంధనలోని నియమములు బోధింపబడలేదని, స్పష్టమవుతుంది; కాని పౌలు "లేఖనములు" అని చెప్పుతున్న దానిలో క్రొత్త నిబంధన మాత్రమే ఉన్నది. ఆయన పాత నిబంధనలో నుంచి ఉల్లేఖించి చెప్పుచు దానికి తోడుగా, లూకా 10:7 లేక మత్తయి 10:10లో గల మాటలను "లేఖనము" అని 1 తిమోతి 5:18లో వ్రాయబడినట్టు ప్రస్తావిస్తూ మాటలాడుచుండెను. ఈ ప్రకారంగా 2 తిమోతి 3:14-17లోని "లేఖనములు" పాత మరియు క్రొత్త నిబంధనలని అర్థమిచ్చుచున్నవి.

ఆత్మసంబంధమైన ఎదుగుదల నెమ్మదిగా జరుగుచుండు ఒక ప్రక్రియయై యున్నది. రోజు రోజుకూ మనము ఎంతో కొంత ఎదుగుచున్న అనుభవము గోచరించనట్లయితే మనము నిరుత్సాహపడకూడదు, కాని మనము సంపూర్ణుల మగువరకు సాగిపోవుచున్న సందర్భములో లేఖనములను అధ్యయనము చేయుటను కొనసాగించుచుండవలెను.

**మన "మూలోపదేశము" (6:1, 2)**

యేసు క్రీస్తు దేవుని కుమారుడై యున్నాడనేది అత్యంత ప్రాథమికమైన మూలాధార సంబంధమైన సత్యమై యున్నది (మత్తయి 3:17; 16:13-17; 1 కొరింథీయులకు 3:11 చూడుము). విశ్వాస సంబంధమైన ఈ విషయమును సామాన్యముగా అంగీకరించుటపై మనము నమ్మే ఇతరమైన ప్రతి విషయం ఆధారపడి యున్నది. ఒకడు దీనిని అంగీకరించినట్లయితే, అతడు క్రొత్త నిబంధన బోధించు ప్రతి విషయము క్రీస్తు మరియు ఆయన అపొస్తలుల నుంచి కలిగినదని అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాడని చెప్పవచ్చు. అపొస్తలులు ఈ సత్యమును మనకు అందజేయునట్లు క్రీస్తు వారికి అధికారమిచ్చాడు (యోహాను 16:12, 13) మరియు ఆయన చూచునని ధ్వనించిన ప్రకారం పరిశుద్ధాత్మ బయలుపరచిన విషయాలను దైవికంగా కాపాడాడు (మత్తయి 24:35). ప్రేరేపింపబడిన

ప్రవక్తలు, అపొస్తలులు, మరియు ఇతరుల ద్వారా మనకు బయలుపరచబడిన విషయాల ఆధారంగా మనము యేసునందు విశ్వాసముంచుతున్నాము. వారు గ్రంథస్థం చేసిన ప్రతి విషయాన్ని అంగీకరించకుండా మనము యేసునందు విశ్వసించలేము. బుద్ధిమంతులు ఆయన "మాటలు" విందురని యేసు సెలవిచ్చాడు (మత్తయి 7:24, 25). అలాగైతే ఆయన మాటలు సర్వలోకములోని సమస్త జనులకు ఎలా అందించబడునో నిశ్చయంగా ఆయన ఎరిగియుండెను. ఈ విధంగా "మంచి ఒప్పుకోలు" (1 తిమోతి 6:12), దానిని అంతర్భావములన్నిటితో కూడ, సామాన్యంగా మన విశ్వాసమునకు పునాదియై యున్నది.

**హస్తనిక్షేపణము (6:2)**

అపొస్తలుల కార్యముల పుస్తకంలో ఒకనిపై చేతులుంచుట వానికి "ఆత్మసంబంధమైన వరములను" అందజేయుటతో ముడిపడినదై యుండింది, ఇది అనివార్యంగా లోకాతీతమైన శక్తి యని అర్థమిచ్చుచున్నది. అపొస్తలులు ఏడుగురిపై చేతులుంచిన వెంటనే (అపొస్తలుల కార్యములు 6), స్తెఫను మరియు ఫిలిప్పు అద్భుతకార్యములు చేయడం ఆరంభించారు (అపొస్తలుల కార్యములు 6:6, 8; 8:4-8, 12, 13). ఆధునిక కాలములో "ఆత్మసంబంధమైన వరములు" గూర్చిన అభిప్రాయము విస్తరింపబడింది మరియు అవి ప్రత్యేకమైన అద్భుతకార్యములు చేయు శక్తులుగా (1 కొరింథీయులకు 12:4-11) కాకుండా, డబ్బులు తయారు చేసి పేదల సహాయార్థమై వారికిచ్చుటతో సహా, అవి ఒకడు కలిగియున్న ఏ వరమైనా కావచ్చునని అర్థమిచ్చునట్లు పలుచన చేయబడినవి. రోమీయులకు 12:6-8లోని వాక్యములను అపార్థము చేసికొనుట వలన ఇలా జరుగుతుంది. ఈ విభాగంలోని మొదటి భాగము, ప్రవచనము పలుకుట, పరిచర్య చేయుట, బోధించుట, మరియు హెచ్చరించుట మొదలగు వరములను దాని జాబితాలో చేర్చి, ఎక్కువగా 1 కొరింథీయులకు 12:4-11లోని భాగము వంటిదై యున్నది. ఇది 1 కొరింథీయులకు 12 మరియు ఎఫెసీయులకు 4:11లోని వరములతో సామరస్యముగలదై యున్నది. అపొస్తలులు, ప్రవక్తలు (దేవుని చిత్తమును తెలిపినవారు), సువార్తికులు, కాపరులు (సంఘకాపరులు/పెద్దలు). మరియు ఉపదేశకులు పరిశుద్ధాత్మ చేత అనుగ్రహింపబడు నడిపింపు ప్రకారము పనులు చేయడానికి ప్రత్యేక వరములు పొందిరి.

రోమీయులకు 12లో గల జాబితాలో, "పరిచర్య" (*diakonia*) వరము, "ప్రవచన వరము" తరువాత వచ్చుచున్నది. అపొస్తలుల కార్యములు 6:2లో పేర్కొనబడిన పనికి ఈ పద సంబంధమైన ఒక రూపము వర్తింపజేయబడింది. ఈ ఏడుగురు కూడ అపొస్తలులు వారి మీద చేతులుంచిన మీదట ఇటువంటి శక్తులను పొందారు. రోమీయులకు 12కు సంబంధించినంత వరకు, "ఇచ్చువాడైతే, ధారాళముగా ఇచ్చుచు" (12:8) అను మాటలతో, గ్రీకు పదముల నిర్మాణములో ఒక మార్పు కలదనే తన గమనికను Moses Lard తెలియజేయుచున్నాడు:

> *Eite* అనే పదము ("అయిన కాకున్నా") ప్రమాదవశాత్తు కాదు, కాని రూపొందింపబడిన విధంగా ఈ ఉపవాక్యానికి ముందు ఉంచబడిందని నేను అర్థం చేసుకుంటున్నాను. అది ముందుండి, దానికి ముందున్న నాలుగు ఉపవాక్యములను కలిపికట్టుగా కట్టుచున్నది; మరియు వాటిలో ప్రతి ఒక్కటి ఏదో ఒక ప్రత్యేక వరమున్నదని సూచించినది. కాని ప్రత్యేక

> వరములు, ఈ నాలుగు ఉపవాక్యములను మించి పొడిగింపబడవు. ఐదవ ఉపవాక్యముతో, రచయిత ప్రత్యేక ప్రధానము అవసరములేని ఇతర కర్తవ్యములను పేర్కొనడానికి మొదలుపెట్టుచున్నాడు; కాబట్టి ఆయన *eite* అనే పదమును విడిచిపెట్టుచున్నాడు.[47]

లేఖనములు దండాన్వయము మాత్రమే చేయబడిన భాషాంతరీకరణములను అర్థం చేసుకొనుటలోగల అపాయమును ఇది సూచించుచున్నది, ఎందుకనగా గొప్ప ప్రాముఖ్యతగల మాటలను అవి విడిచిపెట్టుటకు అవకాశములుగలవై యున్నవి. రోమీయులకు 12:6లో "అయినా, కాకున్నా" అని అర్థమిచ్చు (*eite*) అనే అత్యావశ్యకమైన పదము కలుపబడి యున్నదో లేదో కనుగొనడానికి ఒకరు ఇదివరకటి పాత ASV అనువాదమును చదువవలెను. రోమా పత్రిక వాక్యభాగములోని రెండవ విభాగం ఎక్కువ స్వాభావికమైన సామర్థ్యములను, మనము *తలాంతులు* అని పిలుచు వాటిని పేర్కొనుచున్నది, ఇవి క్రైస్తవులు ఇతరులకు పరిచర్యలు చేయగలుగు సామర్థ్యమును వారికి కలుగజేయును, వాటిలో అద్భుతకార్యమేదియును ఉండదు. దేవుని చేత డబ్బులు అనుగ్రహింపబడినవారు ఎక్కువ డబ్బులు ఇవ్వవచ్చు ఎందుకనగా దేవుడు వారికి ఆ "వరమును" అనుగ్రహించాడు, కాని అది లేఖనానుసారమైన అవగాహన ప్రకారం (*pneumatikos charisma*, అక్షరార్థంగా "వరము ఆత్మసంబంధమైన") "ఆత్మసంబంధమైన వరము" కాదు.

ఇంకా, పౌలు యింకను రోమా పట్టణమునకు వెళ్లనప్పటికిని, అచ్చటి సహోదరులకు ఆత్మసంబంధమైన వరమును ప్రసాదించగలుగునట్లు వెళ్లాలని ఆయన ఆశించాడు (రోమీయులకు 1:11). ఈ వరము కేవలము ఆయన వారికి ఉపదేశించడం ద్వారా ఇవ్వబడగలిగినదై యుండినట్లయితే, ఆయన తన పత్రికను రోమా పట్టణమునకు పంపడం ద్వారా ఆ పని చేయగలవాడై యుండెను. "ఆత్మసంబంధమైన వరములు" అను మాటలకు గల లేఖనముల సంబంధమైన అర్థమును అనేకులు సరిగా అర్థం చేసుకొనడం లేదు మరియు, తత్ఫలితంగా, మేము "ఆత్మసంబంధమైన వరములు" కలిగియున్నామని స్వాధికారపూర్వకంగా చెప్పుకొనుచున్నారు. వారు నిజముగా కలిగియున్నదంతా అభివృద్ధినొందిన తలాంతులు మాత్రమే. ఇతరులు ఇదే విధమైన శిక్షణను పొందియుంటే, వారిలో కూడ అనేకులు ఇదే విధమైన తలాంతులను ప్రయోగించగలిగి యుందురు.

**నిత్యమైన తీర్పు (6:2)**

నిత్యమైన తీర్పును గూర్చిన అభిప్రాయమును ఆధునిక బోధలు తరచుగా అలక్ష్యము చేయుచున్నవి. తీర్పు దినాన, మత్తయి 25:31–46లో సోదాహరణంగా చిత్రీకరింపబడిన దినాన, "సమస్త జనములు" (అనగా "సమస్త జనులు" అని అర్థం) క్రీస్తు యొక్క న్యాయపీఠము యెదుట నిలువబడి యుందురు. "జీవ పునఃరుత్థానము" మరియు "తీర్పు పునఃరుత్థానము" గూర్చి యోహాను 5:28, 29 మనకు తెలియజెప్పుచున్నది. ఈ రెండింటిలో మనము ఏ విధమైన పునఃరుత్థానమును అనుభవించుదుమో అనే విషయాన్ని తీర్పు నిర్ధరిస్తుంది.

రాబోవుచున్న తీర్పు గూర్చి మనము బోధింపవలసిన అవసరమున్నది. రోమా సామ్రాజ్య ప్రతినిధియైన ఫేలిక్సు యెదుట పౌలు ఈ పని సార్థకంగా చేసాడు మరియు ఆయనలో భయాందోళనలు కలిగించాడు (అపొస్తలుల కార్యములు 24:25). "మన దేవుడు

దహించు అగ్నియైయున్నాడని" హెబ్రీయులకు 12:28-29 మనకు తెలియజెప్పుతుంది. 10:30బి, 31లో, "**ప్రభువు** తన ప్రజలకు తీర్పు తీర్చును ... జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము" అని వ్రాయబడిన విషయాన్ని మనము చదువుదుము. రాబోవుచున్న తీర్పు గూర్చిన హెచ్చరికలతో లేఖనములు నిండియున్నవి: మత్తయి 12:41, 42; యోహాను 12:48; అపొస్తలుల కార్యములు 17:30-31; రోమీయులకు 2:4, 5; 14:10-12; 2 కొరింథీయులకు 5:10; హెబ్రీయులకు 9:27; ప్రకటన 20:11-15 చదువండి.

### "దేవుడు సెలవిచ్చిన యెడల" (6:3)

దేవుని వాక్యమేగాక దేవుని పరిశుద్ధాత్మ కూడ మనలను ఆత్మసంబంధమైన సంపూర్ణతకు ఆకర్షించునని కొందరు స్వాధికారంతో చెప్పుచుందురు. ఇదే నిజమైనట్లయితే, అధ్యయనం చేయాల్సిన అవసరత అంతగా ఉండదు. ఒకడు ఏదైన ఒక ప్రశ్న విషయంలో తనను తాను రుజువుపర్చుకొనుటకు మాత్రమే అనుచితమైన ఆత్మను కలిగియుండి కూడ లేఖనములను అధ్యయనం చేయవచ్చు, కాని ఆసక్తిగల మనస్సుతో ఎడతెరిపిలేకుండా దేవుని వాక్యమును అధ్యయనం చేయువాడు, వాడేమైయుండవలెనని దేవుడు కోరుచుండునో ఇతోధికంగా అదే విధంగా రూపాంతరము చెందును (2 కొరింథీయులకు 3:18; యాకోబు 1:23-25 చూడుము). దేవుని వాక్యము మనలో ఉద్దేశింపబడిన కార్యమును సఫలీకృతంగా సాధించడానికి మనము ఎడతెరిపిలేకుండా దేవుని వాక్యమును అధ్యయనం చేయుచుండవలెను.

ఆత్మసంబంధమైన ఎదుగుదల ఒక అద్భుతకార్యము కాదు, కాని అదొక స్వాభావికమైన ప్రక్రియయై యున్నది. కొందరు నూతన జన్మతో సహా, ప్రతి విషయాన్ని ఒక అద్భుతకార్యముగా పరిగణించడానికి ప్రయత్నిస్తారు. అది ఒకడు "ఆశ్చర్యపడాల్సిన" విషయం కాదని యేసు సెలవిచ్చాడు (యోహాను 3:7). అద్భుతకార్యములు ఆశ్చర్యమును కలుగుజేయుటకు రూపొందింపబడి యుండినవి. నూతన జన్మము ఒక అద్భుతకరమైనట్లయితే. అది ఒక రోజు ఒక విధంగాను, మరుసటి రోజు మరొక విధంగాను సంభవింపవచ్చు. ఇందుకు పరస్పరం విరుద్ధంగా, అది ఎల్లప్పుడు సువార్త ద్వారా జరుగుతుంటుంది (1 కొరింథీయులకు 4:15; యాకోబు 1:18; 1 పేతురు 1:22, 23). స్వాభావికమైన జన్మమును ఆధునిక విజ్ఞానశాస్త్రము చేత అంతరాయము కలిగించబడనట్లయితే అది ఒకే విధమైన మాధ్యమము ద్వారా కలుగుతుంటుంది. బిడ్డ గర్భమున దాల్చబడుట మరియు పుట్టుట మనకు ఆశ్చర్యమును కలిగించవచ్చు, కాని దాని గూర్చి ముందుగానే చెప్పుకొనవచ్చు గనుక అది అద్భుతకరమైన కార్యము కాదు. అది దైవికమైన మూలాధారముగలదైయున్నది గనుక దైవికమైన నియమము చొప్పుననే జరుగును. అలాగే నూతన జన్మము కూడ (యోహాను 3:7, 8). పరిశుద్ధాత్మ ("గాలి" అని చెప్పుకొనుట కంటె ఇది ఎంపిక చేసుకోదగిన అనువాదము) దేవుని వాక్యము ద్వారా శక్తిగల తన ఊపిరిని ఊది హృదయములోను జీవితములోను మార్పును కలుగజేయును గనుక ఇది క్రీస్తునందలి నూతన జీవముగా పరిణమిస్తుంది.

"దేవుడు సెలవిచ్చినట్లయితే" అను మాటలు క్రొత్త నిబంధన రచయితలు భవిష్యత్తును ఎల్లప్పుడు ఎరిగియుండలేదనే ధ్వనింపునిచ్చుచున్నవి, సరికదా ఏదైన ఒక

నిర్దిష్టమైన సంఘటనలో దేవుడు ఎప్పుడు ఎలా తన కార్యమును చేయుచుండెనో కూడ ఎరిగియుండలేదు. "దేవుడు ఈ సంఘాన్ని ఈ సమయంలో దీవిస్తున్నాడని నేనెరుగుదును" అని స్వాధికారంతో చెప్పడం, సరైనవి లేదా సరైనవి కాని ప్రగల్భాలు పలుకడమే అవుతుంది. సంఘము యొక్క ఎదుగుదల ఎల్లప్పుడు మంచిదే అని మనము అనుకుంటుంటాము, కాని అనేకులు తప్పుడు విధంగా ఎదుగుచుండవచ్చు. కొన్ని విషయాలు సాతాను చిత్తవృత్తియై యుంటున్నవి (లూకా 13:16; 1 థెస్సలొనీకయులకు 2:18), అవి దేవుని చిత్తము కావు. సంభవింపవలెనని దేవుడు అనుమతించునవి అవశ్యముగా అవి ఆయన చేత అధికారపూర్వకంగా సెలవియ్యబడి యుండనవసరము లేదు.

ఒనేసిము ఫిలేమోను యొద్దకు తిరిగి వెళ్లడమునకు సంబంధించి, అది దేవుని చిత్తమై యుండినదని పౌలు నిశ్చయపరుడై యుండలేదు (ఫిలేమోను 15-16). "... నీ యొద్ద ఎల్లప్పుడు ఉండుటకే కాబోలు, అతడు కొద్దికాలము నిన్ను ఎడబాసి యుండెనని" పౌలు చెప్పుతున్నాడు. పౌలు, దైవికమైన ప్రత్యక్షతలు మరియు అంతఃస్ఫూచనలు కలిగియుండినప్పటికిని, ఏదైన ఒక సంఘటన దేవుని కటాక్షముతో కూడిన చర్యలో భాగమై యుండినదో లేదో ఎల్లప్పుడు ఎరిగియుండలేదు. అందుకే మనము, "ఇది దేవుని దీవెనయని నాకు తెలియునని" కాదు కాని "ప్రభువు చిత్తమైతే" అని చెప్పుకొనడం ఉచితమవుతుంది. రెండవది ఒక నమ్మకమును చూపిస్తుంది, అయితే మొదటిది గర్వమును మరియు తెలియని విషయాల గూర్చిన ఊహను తెలియజెప్పుతుంది.

ఈ విధమైన వ్యక్తీకరణమును ప్రయోగించడం కేవలము భక్తిపూర్వకమైన పునఃరుక్తి కాదు, కాని క్రొత్త నిబంధన క్రైస్తవులకు సంబంధించిన ఉచ్చరింపులలో కనుపర్చబడు విశ్వాస సంబంధమైన చిత్తశుద్ధిగల విషయమై యుంటున్నది. మనుష్యుల విషయాల్లో అధికారం చెలాయించువాడు దేవుడే అని వారు అంగీకరించుచుండిరి. ఈ ఒప్పింపు మరియు సమస్తమును నియంత్రించు దేవుని కటాక్షములో విశ్వాసము లేనట్లయితే, మనము వ్యక్తిగతమైన దేవునిలోనే బలహీనమైన వ్యక్తిగత విశ్వాసముగలవారమై యుందుము. మనము జీవితమును దాని తాత్కాలిక స్వభావమును దృష్టిలో ఉంచుకొని ఏ దృక్పథంతో దృష్టించాలో యాకోబు 4:13-16 మనకు చూపిస్తుంది.

> -నేడైనను రేపైనను ఒకానొక పట్టణమునకు వెళ్లి అక్కడ ఒక సంవత్సరముండి వ్యాపారముచేసి లాభము సంపాదింతము రండని చెప్పుకొనువారాలారా, రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీ జీవమేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారే. కనుక-ప్రభువు చిత్తమైతే మనము బ్రదికియుండి ఇది అది చేతమని చెప్పుకొనవలెను. ఇప్పుడైతే మీరు మీ డంబములయందు అతిశయపడుచున్నారు. ఇట్టి అతిశయమంతయు చెడ్డది.

### వెలిగింపబడుట మరియు బాప్తిస్మము (6:4)

ఒకడు బాప్తిస్మము పొందు సమయం, వాడు "వెలిగింపబడు సమయమని" రెండవ శతాబ్దము నాటి సంఘ పితరులు ఎందుకు సూచించారు? అది ఒకడు క్రీస్తునందు ప్రవేశించి వాడు "వెలుగులో నడుచుకొనుటకు" ఆరంభించిన సమయమై యుండిందని వారు గుర్తించారా (1 యోహాను 1:7)? నిశ్చయంగా, విషయం ఇదే. నేటి ఆధునిక

వేదాంత వేత్తలలో అధికులు చూడనట్టుగా, ఈ చర్య ఒకనిని "క్రీస్తులో" ఉంచుతుందనియు (రోమీయులకు 6:3; గలతీయులకు 3:26, 27) నూతన విశ్వాసి వెలుగులో నడచుకొనవలసి యున్నదనియు వారు గమనించారు. ఇప్పుడు, ఒకడు సత్యమునకు విధేయుడయ్యాడు గనుక వాడు యింకా ఎక్కువ జ్ఞానము సంపాదించుకొను దిశగా వాని పయనమును మొదలుపెట్టినవాడవుతాడు. ఇంకా ఇది వాడు "అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేయబడి, ఆయన కుమారుని రాజ్యనివాసుడుగా చేయబడు" సమయమై యున్నది (కొలొస్సయులకు 1:13).

"వెలుగు" జ్ఞానమునకు మరియు గ్రహింపునకు ఒక సంకేతమైయున్నది, అయితే "అంధకారములో" ఉండుట పాపము మరియు అజ్ఞానములో ఉండుటకు సంకేతమై యున్నది. క్రైస్తవులు "చీకటిలోగాక" "వెలుగు సంబంధులై" యున్నారు (1 థెస్సలొనీకయులకు 5:4, 5). పరిస్థితి ఇలా ఉంటున్నప్పుడు, క్రీస్తునందున్నవాడు అపాయముల విషయంలో అప్రమత్తంగా ఉండవలెను (వచనము 6).

### పరలోక సంబంధమైన వరము (6:4)

రోమీయులకు 6:23, "... అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము" అని సెలవిస్తుంది. క్రీస్తునందలి కార్యశీలకమైన విశ్వాసమునకు ఫలితంగా ప్రశస్తమైన ఈ వరము లభిస్తుంది. ఒకడు విశ్వసించునప్పటికి అదివరకే అది వాడు కలిగియున్నాడని కాదు, కాని విశ్వాసము ద్వారా ఒకనికి ఈ అధికారమియ్యబడుతుందని యోహాను ఘోషించాడు (యోహాను 1:11, 12), ఈ వరము విశ్వాసముంచువారి కొరకై యున్నది: "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు అధికారము అనుగ్రహించెను." ఒక ప్రయాణీకుడు విమాన ప్రయాణం కొరకు టిక్కెట్టు కొనుగోలు చేసినప్పుడు, వాడు విమానాశ్రయమునకు వెళ్లి, నిర్దిష్టమైన విమానంలో కూర్చొని, వాని గమ్యస్థానమునకు పయనించడానికి వానికి సర్వహక్కులుంటాయి. ఏది ఏమైనా, టిక్కెట్టు వాని చేతిలో ఉన్నంత మాత్రాన ఆ ప్రయాణీకుడు వాని గమ్యస్థానానికి అదివరకే చేరుకున్నాడని అర్థం కాదు. అలాగే విశ్వాసమనేది మహిమలో ప్రవేశించడానికైన టిక్కెట్టై యున్నది, కాని మనము పరలోకము చేరాలంటే విశ్వాసము పోషింపబడుచు నిర్వహించుకొనబడుచుండవలెను.

### మారుమనస్సు నొందుటకు ఎన్నడు వెనుదిరుగకపోవుట (6:5–6)

దేవుడు మనలను స్వేచ్ఛాపరులను మరియు నైతిక ప్రతినిధులనుగా చేసినప్పుడు, మనము యేసును వెంబడించుటకు లేదా ఆయన నుంచి దూరంగా మరొక దిశకు వెళ్లిపోడానికిగల స్వేచ్ఛ నిచ్చాడు. మన ఇష్టమే నెగ్గునట్లు దేవుడు అనుమతిస్తాడని హెబ్రీయులకు 6:5–6 సెలవిస్తుంది. ఒకడు వాని వ్యక్తిగత విశ్వాసమును క్రీస్తునందు సిలువవేయవచ్చు మరియు తద్వారా ఆయనయందుగల నిరీక్షణ అంతటిని కోల్పోవచ్చు. క్రీస్తునంగీకరించి, గొఱ్ఱెపిల్ల రక్తము వలన రక్షింపబడి, ఆ మీదట దాని నుంచి తప్పిపోవుటకు ఏదో ఒక విషయం కలిగియుండిన వాని గూర్చి ఈ గ్రంథ పాఠము చెప్పుతుంది.

ఒక నిర్దిష్టమైన వ్యాధికి సంబంధించిన నిరోధక సూదిమందును కొంచెము

వేయించుకొనిన ఒకడు ఆ వ్యాధి నిరోధక శక్తిని పొందవచ్చు. అదే విధంగా, ఒకడు క్రైస్తవ విశ్వాసమును కొంత మేరకు అనుభవించవచ్చు, అయితే మరలా లోకము వైపు తిరుగవచ్చు, మరియు తద్వారా క్రీస్తునందు ప్రాప్తించు ప్రయోజనములలో దేనినైనను లెక్కచేయకపోవచ్చు. ఒకడు మారుమనస్సునొంది ఆ మీదట తప్పిపోవచ్చు, కాని వాడు మరల దేవుని యొద్దకు రావచ్చు; వాడొకవేళ వాని విశ్వాసమును కోల్పోయి దానిని పునఃరుజ్జీవింపజేసుకోడానికి అసమర్థుడు కావచ్చు. ఒకప్పుడు వానికి ఆశ్చర్యకరముగా నుండిన దీవెనల విషయమైన రుచిని ఒకడు కోల్పోయినప్పుడు, అదే అనుభవమును వాడు మరెన్నడును సంపాదించుకొనలేడు. ఈ పరిస్థితి ఏర్పడినప్పుడు, ఆ తరువాత ఏంజరుగుతుందో బహుశా అది దేవునికే తెలియాలి; కాని వారు మారుమనస్సు నొందలేని పరిస్థితిని మించిన స్థితిలో ఉన్నారనే విషయం కొందరెరుగుదురని నేను నమ్ముతున్నాను. “ఇది పరిశుద్ధాత్మకు విరోధమైన పాపమని యుక్తముగా చెప్పబడింది ...”[48] ఒకడు ఇట్టి పాపము చేసాడని వాడు భయపడుచున్నట్లయితే, వాడు పాపం చేసాడన్న వాని చింతయే అందుకు ఒక రుజువై యున్నదని చెప్పబడుచుండుట మనము తరచుగా వింటుంటాము. ఇటువంటి భయమును భంగపరచుకొనుటకు ప్రయత్నించువాడు ఎన్నడును మారుమనస్సు నొందకపోవచ్చు మరియు ఇది రక్షణార్థమైన విధేయత మరియు అభయమును కలుగజేయవచ్చు.

**నాలుగు అసాధ్యతలు (6:5-6)**

హెబ్రీ పత్రికలో నాలుగు “అసాధ్యతలు” ఇవ్వబడి యున్నవి. మొదటిది 5-6 వచనాల్లో కలదు. ఒకడు “తప్పిపోయినప్పుడు,” వాడు మారుమనస్సు నొందునట్లు చేయుట అసాధ్యమని దేవుడు సెలవిస్తున్నాడు. దేవుడు అబద్ధమాడుట అసాధ్యమనేది మరొకటి (6:18). ఎడ్ల యొక్కయు మరియు మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యమనేది మూడవది (10:4). విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యమనేది చివరిది (11:6).

**మనము రక్షింపబడుటలో గల ఉద్దేశము (6:5-6)**

మనలను పరలోకమునకు తీసికొని వెళ్లుటకు మాత్రమే యేసు మనలను రక్షించాడా? అలాగైతే, మనము ఇదివరకే పరలోకంలో ఎందుకు లేము? లేదు, మనము ఆత్మసంబంధమైన సంపూర్ణతకు ఎదుగుచు ఇతరులు రక్షింపబడునట్లు వారికి సహాయం చేయవలెనని ఆయన మనలను రక్షించాడు. దేవుని భయముతో (2 కొరింథీయులకు 7:1). కొనసాగించాలని పౌలు మనలను విన్నవించుకుంటున్నాడు (ఫిలిప్పీయులకు 2:12). మనము క్రీస్తునందు పసిపాపములముగానే నిలిచియుండక, ఇతోధికంగా ఎదుగుచు సంపూర్ణులమగునట్లు దేవుడు మనలను పాపము నుంచి విమోచించాడు. మన తలవెంట్రుకలను లెక్కించగల దేవుడు (మత్తయి 10:30) నిశ్చయంగా ఈ దిశలో కొనసాగు మన పురోగతిని ఎరిగియుండును. లోతైన మన అవసరములను, మన సుఖదుఃఖాలను, మరియు మనము ఆయనను దేనినైనను అడుగక మునుపే మన కోరికలేమై యున్నాయో ఆయనకు తెలియును.

**ఫలించువారమై యుండుట (6:7, 8)**

విత్తువాని గూర్చిన ఉపమానములో, కొందరు కొంత మట్టుకే "నమ్ముదురు," అటుతరువాత "తొలగిపోవుదురు" అంటూ యేసు తన శ్రోతలను హెచ్చరించాడు (లూకా 8:5-15). ముగింపులో, "మీరేలాగు వినుచున్నాడో చూచుకొనుడని" ఆయన వారిని హెచ్చరించాడు (లూకా 8:18). దేవుని వాక్యమును వినుట, లేక "విత్తనమును అంగీకరించుట" విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యులై యున్నారు. దేవుని వాక్యములో బయలుపరచబడిన ప్రతి ఆలోచన గూర్చి మనము శ్రద్ధ పెట్టవలెను మరియు దానికి లోబడవలెను. గ్రహించుటకును, విధేయులమగుటకును సామర్థ్యం కలిగియుండుట వలన శ్రోతల బాధ్యత పెరుగుతుంది (మత్తయి 13:23). మనము "ఆత్మ ఫలమును" ఫలించవచ్చు లేదా "శరీర క్రియలను" నెరవేర్చవచ్చు (గలతీయులకు 5:19-23). దేవుని వాక్యమును అర్థం చేసుకొని దానిని అన్వయించుకొనుట వలన మనము శరీర క్రియలను చేయము కాని ఆత్మఫలమును ఫలిస్తాము. అప్పుడు మనము దేవుని అసలైన ఆశీర్వాదములను అనుభవిస్తాము. లూకా 8:15, "మంచి నేలనుండు విత్తనమును పోలిన వారెవరనగా, యోగ్యమైన మంచి మనస్సుతో వాక్యము విని దానిని అవలంబించి ఓపికతో ఫలించువారని" సెలవిస్తుంది. ప్రతి పరిశుద్ధుడు "తన పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడవలెను" (2 పేతురు 1:10; KJV).

**సహోదరులను అభినందించుట (6:9)**

తోటి క్రైస్తవులు, ప్రత్యేకించి బోధకులు, ఒకరినొకరు ప్రోత్సహించుకొనవలసిన అవసరం ఎంతైనా ఉన్న. మనము ఇతరులను దూషించకూడదు, ఏలయనగా మన సహోదరులు ప్రభువును సంతోషపర్చడానికి మనకు తెలిసినదాని కంటె ఎక్కువగా ప్రయత్నించుచుండవచ్చు. మనము ఒకరినొకరు ప్రోత్సహించుకొనుచు ఆదరించుకున్నట్లయితే, అది మనలనందరిని కూడ బర్నబాలుగా మారుస్తుంది (అపొస్తలుల కార్యములు 4:36). సంఘంలో మనకు ఇటువంటి వారే ఎక్కువగా అవసరమై యున్నారు! మన తోటి సహోదర సహోదరీలలో గల నిజమైన మంచితనాన్ని మనము నమ్మవలెను. మనము వారికి మర్యాద ఇచ్చుచున్నామనియు మనము వారిని ప్రశంసిస్తున్నామనియు వారు ఎరుగునట్లు మనము ప్రవర్తించవలెను. హెబ్రీ పత్రిక రచయిత తన పాఠకులను ప్రోత్సహిస్తున్నాడు ఎందుకనగా ఆయన మానవ మనస్సు యొక్క మానసిక శాస్త్రమును ఆయన ఎరిగియుండెను. మనకు చాలినన్ని భారములున్నవి. గద్దించడం అవసరమే, కాని మనము మన ఉపదేశములను సమతుల్యముగా నిర్వహించుకుందాము. మనము ఇతరుల యందున్న మంచితనమును గూర్చిన మన ఎరుకను కోల్పోవునంతగా వ్యతిరేకార్థకమైనట్లయితే, ఇతరులు మనయందున్న ఏదైన మంచితనమును గూర్చిన వారి ఎరుకను కోల్పోవుదురు. సమతుల్యము పాటింపబడుచున్న విషయం హెబ్రీ పత్రికలో మాత్రమే కాదు, గాని బైబిలులోని పుస్తకముల న్నిటిలోను గమనించనగును.

**"రక్షణకరమైన విషయాలు" (6:9, 10)**

మనకు రక్షణతోపాటు ఆశ్చర్యకరమైన అనేక ఆశీర్వాదములు ప్రాప్తిస్తాయి.

వాస్తవానికి వాటిలో కొన్ని ప్రాథమిక రక్షణలోని భాగం కావు, కాని అవి రక్షణతోపాటుగా కూడివచ్చు కాకతాళీయంగా కలిసొచ్చిన అదృష్టములై లేక అల్పమైన మేళ్లై యున్నవి. మన పేర్లు పరలోకమందు గ్రంథస్థం చేయబడినప్పుడు మనము అనుభవించు కొన్ని మేళ్ళు ఏమైయున్నవి (12:23)?

ఇతరులకు ఉపచారము చేయగలుగుటకు మరియు జీవితంలో మనకొక ఉద్దేశం ఉన్నదని తెలిసికోడానికి మనకు లభించు తరుణం దేవుని రాజ్యములో సేవచేయుట వలన కలుగు ఒక స్వాభావికమైన పరిణామమై యున్నది. మనము ఇతరులకు సహాయము చెసినప్పుడు, మనము మన సొంత అంతరంగిక ప్రాధాన్యత నుంచి మహిమగల యేసు స్ఫూర్తిలోనికి ప్రవేశిస్తాము. ఇది, దాని పర్యనసానముగా, మన సంతృప్తి ఔన్నత్యమైన నూతన స్థాయికి పైకెత్తబడుతుంది. మన రక్షణ మంచి పనులుగా విస్తరించాలి, ఏలయనగా మనము "క్రీస్తు యేసునందు సృష్టింపబడిన" కారణం అదే (ఎఫెసీయులకు 2:10). ఇహలోకస్థులకు వారి క్రియల్లోగాని చర్యల్లోగాని ఒక ఉద్దేశమంటూ ఉండదు, ఏలయనగా వారి నిరాశజనకమైన పరిస్థితిని మెరుగుపర్చడానికి ఏమియు చేయబడనేరదని వారాలోచించుదురు. ఇతరులకు సహాయం చేయుట వలన మనము వ్యక్తిగతముగా మేలు పొందుదుము.

ప్రభువు ఉచితంగా అనుగ్రహించు రక్షణను మనము విధేయతతో కూడిన విశ్వాసముతో అంగీకరించినప్పుడు (హెబ్రీయులకు 5:8, 9), దేవుడు మనలను ఎంతగా ప్రేమిస్తున్నాడో మరియు, తత్ఫలితంగా, మనము ఇతరులను ఎంతగా ప్రేమించాలో అనే విషయమై మనము జాగరూకులమవుదుము (1 యోహాను 4:19). మనము ఈ ప్రేమను ఎంత ఎక్కువగా పంచుకుంటుంటామో, అట్టి ప్రేమను మనము అంత ఎక్కువగా పొందుచుందుము. వాస్తవంగా "పుచ్చుకొనుట కంటె ఇచ్చుటయే ధన్యత" (అపొస్తలుల కార్యములు 20:35). మనము పొందుచుండు దాని కంటె మనము ఎక్కువగా ఇవ్వలేము, ఏలయనగా సమృద్ధిగా ఇచ్చువారు సమృద్ధిగా దీవింపబడుదురు (2 కొరింథీయులకు 9:6-11). ఇది నీతిమంతులు పదే పదే నేర్చుకొను ఒక పాఠమై యున్నది.

దేవుడు మనలను జ్ఞాపకము చేసికొనుచున్నాడనే ఆలోచన ప్రతి దినము ధ్యానించడానికి యోగ్యమైన విషయమై యున్నది (వచనము 10). అన్నిటిని మించి, ఆయన న్యాయవంతుడు మరియు మనము చూపించు దయ గూర్చి జాగ్రత్తగా యోచించువాడై యున్నాడు. మనము ఆయన సేవగా చేయు పనులను దేవుడు మర్చిపోజాలడు ఎందుకనగా అవి ఆయన యెడల చేసిన కార్యములై యుండును! న్యాయము తీర్చబడునప్పుడు ఇదొక మూలాధారమైన విషయమై యుంటుందని యేసు సెలవిచ్చాడు: మనము అవసరములో నున్న ఒక సహోదరునికి సహాయం అందించినప్పుడు వాస్తవానికి మనము ఆయనకు సహాయం చేయుచున్నవారమవుదుము (మత్తయి 25:40). క్రీస్తునందలి ఇబ్బందిపడుచుండు సహోదరుడు మనము అతనికి తోడ్పడినప్పుడు అతడు మనకు "క్రీస్తు" అవుతాడు. "బీదలకు సహాయం చేయడం వలన నేను క్రీస్తు వలె అయ్యానని మనము అనుకొనకూడదు"; దానికి బదులుగా, "అవసరములో నుండిన వ్యక్తి నేను నా ప్రభువును సేవించుటకు నాకొక తరుణమునిచ్చుట ద్వారా నాకు క్రీస్తు అయ్యాడని" మనము అర్థంచేసికొనవలెను.

మనము చేయుచున్న కార్యములు లెక్కచేయబడటం లేదని అనుకొనడం ద్వారా మనమెన్నడును నిరుత్సాహపడకూడదు. దేవుడు మర్చిపోడు! "నేను ఇన్ని కార్యములు

చేయుచున్నప్పటికిని నన్ను ఒక్కరైనా పట్టించుకొనడం లేదే. నా సేవలన్నీ ప్రతిఫలము లేనివన్నట్టేనా" అని మనము అనుకొనకూడదు. మనలను ప్రతి ఒక్కరు అలక్ష్యము చేస్తున్నారని మనము అనుకున్నట్లయితే, మనము దేవుని విషయం మర్చిపోయామని అర్థం!

**"తుదమట్టుకు కనుపర్చుము!" (6:11-12)**

ఇతరులకు ఉపచారము చేయడం ద్వారా (6:9, 10), మనము విశ్వాసములో ఎదుగుచుందుము మరియు "సంపూర్ణ నిరీక్షణను" సాధించుదుము (వచనములు 11-12). కృపలో ఎదుగుచు తద్వారా సమృద్ధియైన ప్రతిఫలముతో కూడిన రక్షణ నిశ్చయతను సంపాదించుదుమని, పేతురిచ్చిన మందలింపు (2 పేతురు 1:5-11) గూర్చి ఈ వచనములు మనకు జ్ఞాపకం చేయుచున్నవి. మనము విశ్వాసమను పునాదిపై నిర్మించుకొనుచుండగా ఈ నిశ్చయతను అభివృద్ధి చేసికొనుట విషయంలో పేతురు ఏడు మెట్లను పేర్కొన్నాడు: నైతిక శ్రేష్ఠత. జ్ఞానము, ఆశానిగ్రహము, సహనము, భక్తి, సహోదర ప్రేమ, మరియు దయ. మనము ఈ సద్గుణములయందు ఎదుగునప్పుడు, మనము ఫలప్రదులమై యుందుము. అప్పుడు మనము మన "పిలుపు" మరియు మనకు సమృద్ధిగా అనుగ్రహింపబడిన నిత్య రాజ్యములోనికి మన ప్రవేశము గూర్చి నిశ్చయపరులమై యుండగలము (2 పేతురు 1:8, 10, 11). మనము తొట్రిల్లి మారుమనస్సు అవసరమగువారమైనట్లయితే, మనము మన మొదటి ప్రేమ క్రియలకు వెనుదిరుగవలసి యుంటుంది (ప్రకటన 2:5).

11 మరియు 12 వచనములను William Barclay ఇలా దండాన్వయము చేయుచున్నాడు:

> మీ నిరీక్షణ నిజమగునట్లు మీలో ప్రతి ఒక్కరు అదే ఆసక్తిని ప్రదర్శించుదురనియు, మీరు సోమరితనముతో మందులుకారు, కాని విశ్వాసము మరియు సహనము ద్వారా వాగ్దానమును స్వాస్థ్యముగా పొందువారిని మీరు అనుకరించునట్లు, కడవరకు మీరు ఇలాగే కొనసాగుచుందురనియు మేము మా పూర్ణ హృదయములతో నిరీక్షిస్తున్నాము.[49]

అప్పుడప్పుడు ఆరాధన మందకొడిగా సాగుతుందనియు, ప్రసంగం ఆశించినంతగా ప్రేరేపించడం లేదనియు, బైబిలు తరగతి అంత కుతూహలంగా లేదని అనిపించినప్పుడు మనమేమి చేయగలము? మనలను క్రీస్తునొద్దకు నడిపించిన "అదే ఆసక్తిని కనుపర్చడానికి," మనము ఆరాధనలలో నిరంతరము పాల్గొనుచుండవలెను మరియు సంఘము కొరకైన పనులు చేయుచుండవలెను. మనము ప్రభువు సేవలో స్థిరులమై యున్నట్లయితే, అట్టి ఆనందం మనకు మరలా కలుగుతుంది. మన కంటె ముందుగా ఇతరులు ఈ దీవెనలు పొందారు.

"ఆసక్తి" అనగా రాజ్యములోని సేవ గూర్చి ఎన్నడును సోమరులముకాక "దాని గూర్చే పట్టుదలతో కొనసాగుట" యని అర్థం. మనము మన కంటె ముందుగా మహిమలో ప్రవేశించిన వారిని జ్ఞాపకముంచుకొనవలెను; వారు 'ఇంటికి' చేరడానికి మార్గము మధ్యలో ఉన్నప్పుడు సహితం వారు మానివేయక ముందుకు సాగారు. వారు పట్టుదలతో ముందుకు సాగిన విధంగానే, మనము కూడ సాగిపోవుచుండవలెను. హెబ్రీ 11వ అధ్యాయంలోని ఉదాహరణములు, గతంలో విశ్వసనీయమైనవారై యుండిన అనేకుల జీవితాలు కొట్టవచ్చినట్టుగా కనిపించేట్టు చేయుచున్న విషయాలు, మర్చిపోబడకూడదు. తన కన్నులను

తెరచియుంచుకొనువాడు ఆయనను ప్రేమించువారిపై కుమ్మరింపబడు దేవుని ఆశీర్వాదముల గూర్చిన అనుదిన స్మృతులను కనుగొనును. ఆయన ఎల్లప్పుడు మన మంచికే పనులు చేయుచుండును (రోమీయులకు 8:28). మార్గనిర్దేశనము మరియు సహాయము కొరకు ఎడతెరిపి లేకుండా ఆయన వైపు చూచువారిని ఆయన ఎన్నడు గమనించక మానడు. ద్వితీయోపదేశకాండము 31:6 ఆధారంగా ఉల్లేఖింపబడుచున్న హెబ్రీయులకు 13:5, "నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయనని" మనకు అభయము నొసగుచున్నది. కీర్తనలు 118:6 ఆధారంగా ఉల్లేఖింపబడుచున్న హెబ్రీయులకు 13:6, నకలు అభిప్రాయాన్ని వెలిబుచ్చుచున్నది, "**ప్రభువు** నాకు సహాయుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు?" దేవుని సన్నిధి గూర్చిన వాగ్దానము ఆయనకు సమీపముగా నిలిచియుండు వారి కొరకే.

**ఒక ఒట్టు: సకల వివాదముల ముగింపు (6:15, 16)**

మానవులు వారు చేసిన వాగ్దానములను మర్చిపోతుంటారు, గనుక మనకు సాక్షులు కూడ మర్చిపోవచ్చు, గనుక మనకు చట్టపరమైన దస్తావేజులున్నాయి. వాగ్దానము చేయబడినది పొందడానికి సంబంధించిన షరతుల గూర్చి ఎవ్విధమైన అనుమానం లేకుండునట్లు ఈ వాగ్దానములు బహు జాగ్రత్తగా లిఖింపబడవలెను. ఇట్టి వాగ్దానముల అర్థవివరణను చెప్పువారు నిజాయితీపరులై యుండవలెను, లేదంటే ఇబ్బందులు తలెత్తును. ఏది ఏమైనా, ఆదర్శవంతంగా, సమస్త వివాదములను ఒక ఒట్టు సరిచూచుకుంటుంది. ఒకానొకప్పుడు, ఒకని నోటి మాటయే వాని పూచీపత్రమై యుండింది, గనుక పరిస్థితులు ఎంతగా తలక్రిందులైనప్పటికిని అతడు తన మాటను నిలబెట్టుకొనుచుండెను! మనము క్రీస్తు రాజ్యములో ఉండవలసి యున్నట్టుగా, సకల మానవులు ఘనమైనవారు మరియు నిజాయితీపరులునై యున్నట్లయితే, ఒకని మాటను నిజముగా నమ్మవచ్చు. సకల మానవులు ఒకరితో నొకరు సంపూర్తిగా సత్యవంతులుగా నిలిచియున్నట్లయితే, నేడు – సంఘములోనైతేనేమి మరియు లౌకిక సమాజములోనైతేనేమి – మనమెదుర్కొనుచున్న అనేక జగడాలు మరియు సమస్యలు సునాయాసంగా పరిష్కరింపబడగలవు. ఇటువంటి కాలం రావాలని మనము ప్రార్థించుదాము.

**ఒట్టు పెట్టుకొనుట (6:16)**

యేసు మత్తయి 5:34లో ఒట్టుపెట్టుకొనడమును పూర్తిగా నిషేధించాడని అనేకులు అనుకుంటుంటారు, కాని ఈ దృష్టికోణం మరీ సంకుచితమైనదై యుండవచ్చు. ఆయన దేవుని కుమారత్వము గూర్చి యేసు తానే స్వయంగా ఒట్టుపెట్టుకుంటున్నట్లుగా సమాధానం ఇచ్చాడు (మత్తయి 26:63, 64). 2 కొరింథీయులకు 1:23 మరియు 11:30లో పౌలు ఒట్టుపెట్టుకుంటున్నాడు. యాకోబు 5:12లో ఇదే విధమైన భాషా ప్రయోగం చేయబడింది కాని అది "ఇతరమైన ఏ ఒట్టునైనను" సూచింపవచ్చు. ఈ పదము "వేరు రకమైన మరొకటి" అని అర్థమిచ్చు *heteros* అనే పదమునకు బదులుగా, "ఇదే విధమైన మరొకటి" అని అర్థమిచ్చు *allos* అనే పదము నుంచి ఉత్పన్నమయ్యింది. వారి సొంత సమూహమునకు చెందిన మరొక సభ్యుని విషయంలో ఒట్టు ఎప్పుడు న్యాయసమ్మతమవుతుందో మరియు

ఒట్టుపెట్టుకొనువాడు తన ఒట్టును నిలబెట్టుకొనవలసిన అవసరం రాకుండా ఉంటుందో అనే విషయం తెలిసికోడానికి పరిసయ్యులు వారిలో వారే ఒక పద్ధతిని సిద్ధం చేసుకున్నారు. నిజానికి యేసు, "ఎల్లప్పుడు సత్యమే పలుకండి, అప్పుడు మీరు ఒట్టుపెట్టుకొనవలసిన అవసరం ఉండదని" చెప్పాడు. క్రీస్తు శిష్యులు సత్యవంతులు గనుక క్రైస్తవులు ఎన్నడును ఒట్టుపెట్టుకొనకూడదు. అమెరికా దేశంలోని న్యాయస్థానాలు ఒకడు, "నేను శపథం చేస్తున్నాను" లేదా "నేను రూఢిపర్చుచున్నాను" అని చెప్పడానికి అనుమతించుచున్నవి ఎందుకనగా ఈ రెండు పదముల నడుమ చట్టపరమైన తేడా ఏమీ లేదు. "నేను రూఢిపర్చుచున్నానని" చెప్పిన తరువాత కూడ ఒకడు న్యాయస్థానంలో అబద్ధమాడినట్లయితే, వాడు "నేను భయభక్తిగా శపథం చేస్తున్నానని" అబద్ధ సాక్ష్యము పలికినవాని వలె దోషుడగును.

క్రైస్తవుడంటే తన మాట నిలబెట్టుకొనువాడని పేరుగాంచవలెను. ఏది ఏమైనా, చట్టపరంగా ప్రవర్తించునప్పుడు, కేవలము ఒకని నోటిమాట చాలకపోవచ్చు; గనుక వాడు ఒట్టుపెట్టుకొనవలసినదే. ఒకడు ఏదైన ఒక పనిని నిర్దిష్టమైన వేతనమునకు మరియు షరతుల ప్రకారం చేయునని వాగ్దానము చేసినప్పుడు, వాడు తన మాట నిలబెట్టుకొనవలెను. వారి వేతనములు పెంచబడాలనియు వారి పనుల్లో మంచి సౌకర్యములు కల్పించాలనియు అధికారయుతంగా కోరుచు, 1984లో అమెరికా దేశంలోని జాతీయ వాయు విమాన రాకపోకల నియంత్రకులు సమ్మె చేయాలని తీర్మానించుకున్నారు. అయితే వారు కుదుర్చుకున్న ఒప్పందములు మరియు జాతీయ చట్టములు దీనిని ఒక నేరంగా పరిగణించాయి. చట్టము మరియు ప్రజా భద్రత దృష్ట్యా, సమ్మె చేసేవారందరు ఉద్యోగాల్లో నుంచి తొలగించబడుదురని దేశాధ్యక్షుడు బెదిరించాడు. ఈయన నిజంగానే ఈ పని చేస్తాడని సమ్మె చేయుచుండినవారు నమ్మలేదు, కాని పనులు చేయుచునే యుందురని వారు ఒట్టుపెట్టుకున్నారు గనుక అట్టి ఒట్టును గౌరవించడానికి నిరాకరించువారందరిని ఉద్యోగాల్లో నుంచి తీసివేయాల్సిందే అని ఆయన ఘోషించాడు.

**దేవుని వాక్యం సత్యమైనది మరియు అది మార్చబడజాలనిది (6:17-18)**

దేవుని వాక్యం ఎల్లప్పుడు సత్యమైనదే; దీని ఆధారంగా మనము దేవుని నిత్య విశ్వాస్యత గూర్చిన అభయముగలవారమై నిర్భయంగా ఉండవచ్చు. దేవుడు అబద్ధమాడజాలడు లేక మనకిచ్చిన మాట తప్పడు. దేవుడు తన మన్నింపునిచ్చు షరతులకు మనము కొన్ని మినాయింపులు చేయడానికి ఇష్టపడవచ్చు, కాని అది మన ప్రత్యేక హక్కు కాదు. దేవుడు తన వాక్యంలో నిర్దేశించిన మన్నింపు షరతుల గూర్చి బోధించుచు ఆయన వాక్యము సత్యమై యున్నదని దాని మీద ఆధారపడుట మాత్రమే మన విధియై యున్నది.

ఇంకను భూమి మీదనే జీవించుచుండిన వాని సహోదరుల యెడల కనికరము మినహాయింపుగా చూపబడవలెనని పాతాళ లోకంలో *Dives* ("సంపన్నుడు" అని అర్థమిచ్చు ల్యాటిన్ పదము) మొరపెట్టుతున్నాడు (ఈ విధంగా అతడే తటస్థమైన స్థితిలో ఉన్నాడనే అంతర్భావమును తెలుపుతున్నాడు). నిజానికి, "మోషే మరియు ప్రవక్తల ద్వారా బయలుపరచబడిన దేవుని వాక్యము సరిపోతుంది. నీవు విఫలుడవయ్యావు గనుక, నీ సహోదరులు బీదల యెడల కనికరము కనుపర్చవలెనని వారు క్షుణ్ణంగా

హెచ్చరింపబడియున్నారు. వారి వలె కఠిన హృదయులైన పాపులు ఒకడు మృతులలో నుంచి లేపబడినాడని వారు తెలుసుకున్నప్పుడు కూడ వారు మార్పునొందరు. వారికిక నిరీక్షణ లేదు, కాబట్టి వారి యెడల ఏదో ఒక అద్భుత కార్యమును చేయడం కాలహరణమే అవుతుంది" అనేది సంబంధిత ప్రతిస్పందనయై యుండింది (లూకా 16:27-31).

**లంగరు మరియు ఇతర సూచక క్రియలు (6:19)**

రెండవ శతాబ్దము ముగిసే నాటికి, పరిశుద్ధాత్మకు గుర్తుగా నుండిన పావురముతోపాటు, లంగరును సూచించుచుండిన చిహ్నము క్రైస్తవ నిరీక్షణకు సంకేతమయ్యింది. "చేప" అని అర్థమిచ్చు గ్రీకు అక్షరములను (*ichthus*), అక్షరాలా "యేసు క్రీస్తు దేవుని కుమారుడు రక్షకుడు"[50] అనే అర్థమునకు ఒక ప్రనామముగా నిలిచియుండిన దానిని ఉపయోగిస్తూ, చేప విశ్వాసమునకు ఒక రూపమైయుంది. నిరీక్షణకు ప్రతినిధిగా ఉండిన లంగరు ఆది క్రైస్తవుల సమాధుల గుర్తింపుగా తరచుగా గమనింపబడింది. దేవుని వాక్యమునందు విశ్వాసముంచువారికి ఇటువంటివి అవసరం లేదు. క్రీస్తు మనకు రెండు చిహ్నములను ఇచ్చాడు - బాప్తిస్మము మరియు ప్రభురాత్రి భోజనము. ఒకడు "క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందినప్పుడు" వానికి పాపములో నుంచి రక్షణ వాస్తవముగా కలుగుతుందని చెప్పడానికి బాప్తిస్మము చిహ్నమై యున్నది. పౌలు ఈ సత్యమును రోమీయులకు 6:3లో రోమీయులకు గుర్తుచేస్తున్నాడు (గలతీయులకు 3:26, 27 చూడుము); 1 పేతురు 3:20, 21లో పేతురు ఇదే పాఠమును అంతర్భావంగా తెలిపాడు. ప్రభురాత్రి భోజన సమయములో అందించబడు రొట్టె మరియు ద్రాక్షారసము మనము ఆయన శరీరము మరియు ఆయన రక్తములు పాలుపంచుకొనుచున్నామని చెప్పడానికి చిహ్నములై యున్నవి (1 కొరింథీయులకు 10:16). ప్రభురాత్రి భోజనములో పాల్గొనుట ద్వారా, మనము క్రీస్తు మరణమును మరియు ఆయన రెండవ రాకడ విషయంలో మనకు గల ఎదురుచూపును ప్రచురము చేయుచుందుము (1 కొరింథీయులకు 11:26). ఇతరమైన, అధికారపూర్వకముకాని చిహ్నములను చేర్చుట మనకివ్వబడిన రొట్టె మరియు ద్రాక్షారసము యొక్క ప్రాముఖ్యతను తగ్గిస్తుంది. నిశ్చయంగా, దేవుని జ్ఞానము పెంపొందింపబడుటకు మానవుని ఆలోచన అవసరమే లేదు.

ఒక పిలుపును ధరించుటలో ఒక లంగరును ధరించిన దానిని మించిన విలువేమి లేదు. చిహ్నమనేది ఏదో ఒక విధంగా వాని జీవితమును "ముగ్ధం చేస్తుందని" ఆలోచించడానికి ఒకడు మొదలుపెట్టినట్లయితే వాస్తవానికి ఇట్టి వాడుక హానికరమైనదవుతుంది. ప్రభువునందలి మన బలమైన విశ్వాసమును గుర్తుచేయుటను మినహాయిస్తే, చిహ్నములు అర్థరహితమైనవే.

మనము క్రీస్తునందుంచుచున్న విశ్వాసమే మన లంగరు. సంబంధిత కథను ఒక పాత పాట తెలియజెప్పుతుంది:

> ఆత్మను కాపాడు లంగరు మనకున్నది
> అలలు పొర్లినను అది స్థిరమైనది నిశ్చయమైనది,
> కదలజాలని బండకు కట్టివేయబడి యున్నది,
> రక్షకుని ప్రేమలో గట్టిగాను, లోతుగాను మోపబడినది.[51]

తరచుగా అవిశ్వాసుల ద్వారా చెలరేగు పెనుతుఫానులలో మనము పెనుగులాడుచు

ఊగిసలాడిపోకుండా మన విశ్వాసము మరియు మన నిరీక్షణ మనలను కాపాడును. హెబ్రీ పత్రిక రచయిత లంగరు గూర్చిన రూపకాలంకారమును యింకా ఎక్కువగా వివరించలేదు; ఆయన కేవలము క్రైస్తవులు వారి జీవితాల్లో ఎదురయ్యే తుఫానుల్లో విశ్వాసమనే వారి లంగరు గట్టిగా కట్టివేయబడగల ఆశ్రయమును కలిగియున్నారనే విషయాన్ని సోదాహరణంగా చిత్రీకరించుచుండెను.

**మన నిరీక్షణ విశ్రాంతి లభించు చోటు (6:20)**

మన నిరీక్షణ యేసుపై, కష్టాల గుండా మనకు సరికొత్త మార్గమును వేయువానిపై, నిలిపియుంచబడవలెను. మనకు మార్గమును సిద్ధపర్చడానికి ఆయన మన కంటె ముందుగా వెళ్లాడు. అన్నిటిని మించి మన కనుచూపంతా ఆయన మీదే ఉండాలి (12:1, 2). "మొండిపట్టుగల మన చిత్తవృత్తులు, మన జీవితాలను ఆయనకు అర్పించడానికి మనము నిరాకరించుట తప్ప, మనకును దేవునికిని మధ్య మరేదియు నిలిచియుండనేరదు."[52] పరలోకము లోనికి వెళ్లడం ద్వారా, మనము ఆయన వెనువెంట వెళ్లడానికి ఆయన మనకు సాధ్యం చేసాడు. మన నిరీక్షణ ఐహిక విషయాల కంటె ఎక్కువగా పరలోక విషయాలపై కేంద్రీకరింపబడి యున్నదా? మనము మన మనస్సులను "పైనున్న వాటి మీదనే" నిలిపియుంచాలని కొలొస్సయులకు 3:1–4లో హెచ్చరింపబడుచున్నాము. అచ్చట క్రీస్తుతో కూడ మహిమలో నీతిమంతులైయుండి మృతిచెందినవారు అగుపిస్తారు. క్రీస్తు ఇదివరకే అచ్చట ఉన్నాడు గనుక, మన నిరీక్షణ నిలిపియుంచబడాల్సిన చోటు అదే.

---

సూచనలు

[1]Philip Edgcumbe Hughes, *A Commentary on the Epistle to the Hebrews* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 195, n. 33. [2]R. C. H. Lenski, *The Interpretation of the Epistle to the Hebrews and of the Epistle of James* (Columbus, Ohio: Wartburg Press, 1946), 176. [3]F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 112. [4]James T. Draper, Jr., *Hebrews, the Life That Pleases God* (Wheaton, Ill.: Tyndale House Publishers, 1976), 140. [5]Donald Guthrie, *The Letter to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983), 137. [6]Gareth L. Reese, *A Critical and Exegetical Commentary on the Epistle to the Hebrews* (Moberly, Mo.: Scripture Exposition Books, 1992), 84, n. 12. [7]9:14లోని సందర్భం ధర్మశాస్త్రం చొప్పున చేయబడిన పనులను సూచిస్తుంది. ఇటువంటి పనులు శరీరమును శుద్ధీకరించలేకపోయినవి లేక నిర్మలము చేయజాలకపోయినవి. ఈ పదము, "ధర్మశాస్త్రము నుంచి క్రీస్తు వైపు మళ్ళడి" అని సూచిస్తుంది. [8]Simon J. Kistemaker, *Exposition of the Epistle to the Hebrews*, New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1984), 250. [9]అన్యమతావలంబికులకు ఇయ్యబడినదని చెప్పుకొనబడుచుండిన బాప్తిస్మము ఇంత త్వరగా అభ్యసింపబడుచుండినదని చెప్పుకోడానికి నిజమైన రుజువేదియు లేదు. [10]Bruce, 114–16.

[11]Josephus *Antiquities* 18.5.2. [12]Kistemaker, 155. [13]Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 122. [14]James Burton Coffman క్రొత్త నిబంధనలోని. ఏడు బాప్తిస్మముల జాబితా తయారుచేసాడు: ఒకటి పరిశుద్ధాత్మ బాప్తిస్మము మరియు మరొకటి అగ్నిచేత పొందబడు బాప్తిస్మము (మత్తయి 3:11); యోహాను ఇచ్చిన బాప్తిస్మము (మత్తయి 3:16); మోషే ఇచ్చిన బాప్తిస్మము (1 కొరింథీయులకు 10:2); శ్రమ యనే బాప్తిస్మము (లూకా 12:50); మృతుల కొరకైన

బాప్తిస్మము (1 కొరింథీయులకు 15:29); మరియు మహా ఆదేశపు బాప్తిస్మము (మత్తయి 28:18–20). (James Burton Coffman, *Commentary on Hebrews* [Austin, Tex.: Firm Foundation Publishing House, 1971], 117.) [15]2:4పై గల చర్చను చూడుము. [16]Bruce, 118. [17]అపొ 18:21; 1 కొరింథీయులకు 16:7 యాకోబు 4:15 చూడుము. Josephus *Antiquities* 20.11.3; George Wesley Buchanan, *To the Hebrews: Translation, Comment, and Conclusions*, The Anchor Bible, vol. 36 (Garden City, N.Y.: Doubleday, 1972), 105. [18]Arthur W. Pink, *An Exposition of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 286. [19]Draper, 149. [20]Hughes, 206.

[21]Moses Stuart, *A Commentary on the Epistle to the Hebrews* (London: William Tegg & Co., 1856), 372. [22]Guthrie, 142. [23]Lightfoot, *Jesus Christ Today*, 124. [24]Neil R. Lightfoot, *Everyone's Guide to Hebrews* (Grand Rapids, Mich.: Baker Books, 2002), 8. [25]Albert Barnes, *Notes on the New Testament: Hebrews to Jude* (London: Blackie & Son, 1884–85; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1985), 134. [26]Lenski, 186. [27]Robert Milligan, *A Commentary on the Epistle to the Hebrews*, New Testament Commentaries (Cincinnati: Chase and Hall, 1876; reprint, Nashville: Gospel Advocate Co., 1975), 223. [28]Erasmus దీనిని 16వ శతాబ్దములో ఈ విధంగా అనువదించాడు. (Lightfoot, *Jesus Christ Today*, 125.) [29]"'తప్పిపోయిన' వారిని వర్ణించడానికి రచయిత చేత ఇచ్చట జాబితాగా ఇయ్యబడిన విషయాలు నిశ్చయంగా యథార్థమైన సకల క్రైస్తవులను వర్ణించునవై యున్నవి" (Gerald F. Hawthorne, "Hebrews," in *The New International Bible Commentary*, ed. F. F. Bruce, H. L. Ellison, and G. C. D. Howley [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1986], 1515). [30]విశాల ద్వారములోపల గల ఇరుకు ద్వారమును సూచించు "సూది బెజ్జము" గూర్చిన ఆలోచన మధ్య యుగాలు గడిచిన చాలా కాలము తరువాతి మనస్తత్వపు అభిప్రాయమై యున్నది.

[31]నరహత్య చేయుట, అబద్ధములాడుట మొదలగు వాటి వంటి నిర్దిష్టమైన ఏ పాపమైనను క్షమింపబడరానంతటిది కానందువలన, "దేవదూషణ" యనే దానిలో మారుమనస్సును నిరోధించు హృదయము యొక్క స్వభావము కలిసియుండవలెను. [32]మత్తయి 3:11, 12; 13:40–42, 50; 18:8; 25:41; మార్కు 9:43, 48; లూకా 3:16, 17; హెబ్రీయులకు 10:27; 12:29; 2 పేతురు 3:10–13; యూదా 7, 23; ప్రకటన 14:10; 20:10, 14, 15; 21:8; 2 థెస్సలొనీకయులకు 1:7 చూడుము. [33]Lightfoot, *Jesus Christ Today*, 128. [34]Lenski, 195. [35]Pink, 337. [36]Bruce, 129. [37]Lightfoot, *Jesus Christ Today*, 134; Philo *The Sacrifices of Abel and Cain* 29.94–96; *Allegorical Interpretation* 3.72–73. [38]Lightfoot, *Everyone's Guide to Hebrews*, 83. [39]Adolf Deissmann, *Bible Studies*, trans. Alexander Grieve (Edinburgh: T. & T. Clark, 1901), 104–9. [40]Lenski, 203.

[41]ఆశ్రయపురము యింకను ఒక చెరసాలవంటిదై యుంటుంది; ఏలయనగా నరహంతకుడు ఆ పురమును విడిచిపెట్టి వెళ్లిపోయినట్లయితే, వాడు "రక్తమునకు ప్రతీకారము" తీసికొని మరొకని చేత చంపబడవచ్చు. LXXలోని ద్వితీయోపదేశకాండము 4:42 మరియు యెహోషువ 20:6లో (ఆంగ్లములో 20:9లో) "ఆశ్రయము కొరకు పారిపోయాడని" (ASV) అర్థమీయడానికి "చెరసాల" అని అర్థమిచ్చు ఇదే విధమైన పదము యొక్క రూపము ప్రయోగింపబడింది. (Reese, 100, n. 78.) [42]Quoted in Lightfoot, *Jesus Christ Today*, 131, n. 27. [43]Hawthorne, 1517. [44]Draper, 174. ముందంజ వేయుచుండు ఒక సైన్య సమూహమునకు లేక నావలకు, లేదా పందెములో గెలుపుపొందవలెనని మిగిలిన వారి మధ్యలో నుంచి తప్పుకొని ముందుగా పరుగెత్తువానికి సహితం అది అన్వయింపబడవచ్చునని. (Craig R. Koester, *Hebrews: A New Translation with Introduction and Commentary*, The Anchor Bible, vol. 36 [New York: Doubleday, 2001], 330.) [45]Bruce, 132, n. 83. [46]రోమీయులకు 6:3–5; 1 కొరింథీయులకు 12:13; ఎఫెసీయులకు 5:26; కొలొస్సయులకు 2:11, 12; తీతు 3:5; హెబ్రీయులకు 10:22; 1 పేతురు 3:21 చూడుము. [47]Moses E. Lard, *Commentary on Paul's Letter to Romans* (Lexington, Ky.: N.p., 1875; reprint, Delight, Ark.: Gospel Light Publishing Co., n.d.), 386. [48]Pink, 293. [49]William Barclay, *The Letter to the Hebrews*, 2d ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1957), 60. [50]*Iēsous* ("యేసు"), *Christos* ("క్రీస్తు"), *Theos* ("దేవుడు"), *huios* ("కుమారుడు"), మరియు *sōtēr* ("రక్షకుడు") అనేవి ఈ ప్రనామము చేత సూచింపబడుతున్న మాటలై యున్నవి.

[51]Priscilla J. Owens, "We Have an Anchor," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [52]Draper, 174.